1
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ
మంగళవారం | ఫిబ్రవరి 06, 2024 | www.navatelangana.com

తాగునీటి ఇబ్బందుల్లేకుండా చూడాలి



నవతెలంగాణ-నకిరేకల్

నకిరేకల్ మున్సిపాలిటీ పరిధిలోని హైదరాబాద్ రోడ్డు పద్మశాలి కాలనీ వాసులకు తాగునీటి ఇబ్బందులు లేకుండా చూడాలని స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం కమిషనర్ బాలాజీని ఆదేశించారు. సోమవారం పద్మశాలి కాలనీ వాసులతో ఆయన మాట్లాడారు. తాగునీటి కోసం పడుతున్న ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. వెంటనే కమిషనర్ బాలాజీని తాగునీటి ఇబ్బందులు లేకుండా బోరు వేయించాలన్నారు. విద్యుత్ కు సంబంధించిన సమస్యను ఎమ్మెల్యే దృష్టికి తీసుకురావడంతో సంబంధిత అధికారితో మాట్లాడి ఆ సమస్యను పరిష్కరించాలని సూచించారు. ఆయన వెంట కౌన్సిలర్ కొండ శ్రీను,నాయకులు పాల్గొన్నారు.

పట్టబద్రుల ఎమ్మెల్సీకి గెజిటెడ్ సంతకం తప్పనిసరి కాదు

నవతెలంగాణ-చండూరు

ఉమ్మడి నల్లగొండ, ఖమ్మం, వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటు హక్కు కోసం డిగ్రీ నకలుపై గెజిటెడ్ సంతకం తప్పనిసరి కాదని తహసీల్దార్ రవీంద్ రెడ్డి సోమవారం తెలిపారు. ఈనెల 6 వరకు ఆన్‌లైన్‌లో సంబంధిత పత్రాలతో దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు. డిగ్రీ పట్టా జిరాక్సుపై సంతకం చేయించి ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకుంటే.. అధికారులు ఇంటి వద్దకు వచ్చి వెరిఫికేషన్ చేయబోరని తెలిపారు. గెజిటెడ్ సంతకం లేకుంటే మాత్రం అధికారులే ఇంటి వద్దకు వచ్చి ఒరిజినల్ డిగ్రీ మెమో చూసి వెరిఫికేషన్ చేస్తారని వెల్లడించారు. నవంబరు 1, 2020 నాటికి డిగ్రీ పట్టా ఉన్న వారు ఓటు హక్కుకు దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుందని పేర్కొన్నారు. కచ్చితంగా నియోజవర్గంలో ఓటు హక్కు కలిగిన వారు మాత్రమే అర్హులని పేర్కొన్నారు. స్థానికంగా నివాసం ఉండాలని తెలిపారు. అధికారులు ఇంటికి వచ్చినప్పుడు సదరు దరఖాస్తుదారులు అందుబాటులో లేకపోయినా సరే సంబంధిత పత్రాలను కుటుంబ సభ్యులు చూపించవచ్చని పేర్కొన్నారు.

బాలునాయక్‌కు మంత్రి పదవి..!

- రేవంత్ రెడ్డి క్యాబినెట్ లోకి..
- దేవరకొండ ఎమ్మెల్యే....?
- సామాజిక వర్గ కోటలో లంబాడీలను మచ్చిగా చేసుకోవడానికేనా..!!

నవతెలంగాణ -నల్లగొండ టౌన్

రాష్ట్ర మంత్రి మండలిని త్వరలోనే విస్తరించనున్న నేపథ్యంలో, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి క్యాబినెట్లో కి దేవరకొండ శాసనసభ్యుడు బాలు నాయక్ తీసుకునే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది. దేవరకొండ నుంచి రెండవసారి శాసనసభ్యునిగా ఎన్నికైన బాలు నాయక్ కు లంబాడి సామాజిక వర్గ కోటాలో మంత్రిగా అవకాశాన్ని కల్పించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భావిస్తున్నట్లు సమాచారం. రాష్ట్రంలో పదుల సంఖ్యలో అసెంబ్లీ స్థానాల గెలుపు ఓటములను లంబాడి కులస్తులు ప్రభావితం చేసే స్థాయిలో ఉన్నారు. త్వరలోనే పార్లమెంటు ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో, లంబాడీలను మచ్చిగా చేసుకోవడం ద్వారా, రాజకీయంగా లబ్ధిపొందవచ్చునని కాంగ్రెస్ పార్టీ నాయకత్వం భావిస్తోంది.



ఇప్పటికే మంత్రివర్గంలో గిరిజన సామాజిక వర్గానికి చెందిన సీతక్కుకు మంత్రి పదవి ఇచ్చినప్పటికీ, ఆమె ఆదివాసి తెగకు చెందిన వ్యక్తి కావడం... గిరిజనుల్లో మెజారిటీ తెగ అయిన లంబాడీలకు ప్రాతినిధ్యం లేకపోవడం వారిని ఒకింత అసంతృప్తికి గురిచేస్తుంది. గత ప్రభుత్వ హయాంలో మంత్రివర్గంలో లంబాడి సామాజిక వర్గానికే చెందిన సత్యవతి రాథోడ్ కు మంత్రిగా అవకాశాన్ని కల్పించడం, ప్రస్తుత ప్రభుత్వ హయాంలో తమ సామాజిక వర్గానికి చెందిన వారికి అవకాశాన్ని కల్పించకపోవడన్నది లంబాడీలలో అసంతృప్తికి ఒకింత కారణమని తెలుస్తోంది. అయితే మంత్రివర్గ విస్తరణలో కచ్చితంగా లంబాడి సామాజిక వర్గానికి చెందిన వ్యక్తికి మంత్రి పదవి దక్కుతుందన్న ఆశాభావంతో లంబాడి కుల సంఘాలను నాయకులు ఉన్నారు. 2000లో జెడ్పీటీసీగా రాజకీయ ప్రస్థానాన్ని ప్రారంభించిన బాలు నాయక్ అంచెలంచలుగా ఎదిగి రెండుసార్లు శాసనసభ్యునిగా ఎన్నికయ్యారు. 2003 లో మార్కెట్ చైర్మెన్ గా వ్యవహరించారు. అదే సమయంలో ఆయనకు దేవరకొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జిగా బాధ్యతలను పార్టీ నాయకత్వం కట్టబెట్టింది. అయితే తర్వాత జరిగిన ఎన్నికల్లో పొత్తులో భాగంగా కాంగ్రెస్ పార్టీ నాయకత్వం, దేవరకొండ స్థానాన్ని సీపీఐకి కేటాయించడంతో, పార్టీ అధిష్టాన నిర్ణయాన్ని గౌరవిస్తూ సీపీఐ అభ్యర్థి రమావత్ రవీంద్ర నాయక్ గెలుపులో బాలు నాయక్ కీలక పాత్ర పోషించారు. తర్వాత జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో చందంపేట జెడ్పీటీసీ విజయం సాధించిన బాలు నాయక్,నల్లగొండ జెడ్పి పీఠాన్ని అధిష్టించారు. రాజకీయ పరిణామాల నేపథ్యంలో రెండేళ్ల అనంతరం బాలు నాయక్, అప్పటి అధికార బీఆర్ఎస్‌లో చేరారు. సీపీఐ నుంచి ఎమ్మెల్యేగా విజయం సాధించిన రవీంద్ర కుమార్ నాయక్ కూడా అధికార బీఆర్ఎస్ లో చేరడంతో, గత పార్లమెంట్ ఎన్నికలకు ముందు తిరిగి బాలు నాయక్ సొంతగూటికి చేరుకున్నారు. నియోజకవర్గంలో తన పట్టును నిరూపించుకునే విధంగా నల్లగొండ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థిగా పోటీ చేసిన ఉత్తమ్ కుమార్ రెడ్డికి 9,000 మెజారిటీని స్థానికంగా కట్టబెట్టారు. కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జిగా కొనసాగుతూ... నియోజకవర్గంలోని పార్టీ క్యాడర్ ను కాపాడుకుంటూ ఇటీవల జరిగిన ఎన్నికల్లో బాలు నాయక్ రెండవసారి శాసనసభ్యునిగా విజయం సాధించారు. రెండవసారి ఎమ్మెల్యేగా విజయం సాధించిన బాలు నాయక్ కు ఈసారి మంత్రివర్గంలో అవకాశం కల్పించాలని నియోజకవర్గ ప్రజలతోపాటు, ఆయన సామాజిక వర్గ ప్రజా సంఘాల నేతలు కూడా కాంగ్రెస్ పార్టీ నాయకత్వాన్ని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కోరారు. అయితే, సామాజిక సమీకరణాల కూర్పులో భాగంగా మంత్రివర్గ విస్తరణలో లంబాద్ సామాజిక వర్గానికి చెందిన బాలు నాయక్ కు కచ్చితంగా అవకాశం లభిస్తుందని ఊహాగానాలు వినిపిస్తున్నాయి.

ప్రత్యేకాధికారులు బాధ్యతతో విధులు నిర్వర్తించాలి

- తాగునీటి సమస్యకు అత్యంత ప్రాధాన్యతనివ్వాలి
- మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి



నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

గ్రామపంచాయతీ ప్రత్యేకాధికారులు బాధ్యతతో తమ విధులు నిర్వర్తించాలని రాష్ట్ర రహదారులు, భవనాలు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఉదయాదిత్య భవన్‌లో గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారులకు నిర్వహించిన శిక్షణా కార్యక్రమంలో మంత్రి మాట్లాడారు. గ్రామాల్లో తాగు నీటి సమస్య పరిష్కరించాలన్నారు. ఫిబ్రవరి, మార్చి నెలల్లో గ్రామాల్లో తాగునీటి సమస్య ఏర్పడే అవకాశముందన్నారు. ట్యాంకులు,పైప్ లైన్ లీకేజీలు రిపేర్ చేయాలన్నారు. ఎమ్మెల్యే లకు కేటాయించిన నిధుల నుంచి తాగునీటి సమస్యకు పరిష్కారానికి నిధులు కేటాయించడం జరుగుతుందని, ఇంకా ఏమైనా సమస్య ఉంటే జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకురావాలనితెలిపారు .కలెక్టర్ హరిచందన దాసరి మాట్లాడుతూ ఈ నెల 7 నుంచి 14 వరకు గ్రామపంచాయతీలో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రత్యేకాధికారులు తమ విధుల పట్ల సంపూర్ణ అవగాహన కలిగి ఉండి గ్రామపంచాయతీలో ఎటు వంటి నిధులు ఉన్నాయి, నిధుల లభ్యత, ఎంత ఖర్చు పెట్టారు అని పరిశీలించాలని అన్నారు. ఇంటి పన్ను, లేఅవుట్ అనుమతులు, నాలా టాక్స్ సక్రమంగా వసూలు చేయాలని తెలిపారు. గ్రామ పంచాయతీ కి వచ్చే ఆదాయంతో గ్రామ పంచాయతీ నిర్వహణ చేయాలని సూచించారు. పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ కోటేశ్వరరావు మాట్లాడుతూ పీఎం విశ్వకర్మ పథకం గురించి వివరించారు. ఈ పథకం ద్వారా 18 రకాలచేతి వృత్తులకు లక్ష రుణం 5 శాతం వడ్డీతో అందజేయనున్నట్టు తెలిపారు. 18 నెల్లో తిరిగి చెల్లించాల్సి ఉంటుందన్నారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్, జెడ్పీ సీఈఓ ప్రేమ్ కరణ్ రెడ్డి, డీపీఓ విష్ణు వర్ధన్ రెడ్డి పాల్గొన్నారు.

అసలైన ద్రోహులు కాంగ్రెస్ నాయకులే

- కేంద్రంతో రేవంత్ లాలూచి
- మాజీ మంత్రి గుంటకండ్ల జగదీశ్ రెడ్డి



నవతెలంగాణ-నల్గొండటౌన్

తెలంగాణకు అసలైన ద్రోహులు కాంగ్రెస్ నాయకులే అని వారు రాష్ట్రానికి తీరని అన్యాయం చేశారని మాజీ మంత్రి సూర్యాపేట శాసనసభ్యులు గుంత కండ్ల జగదీశ్ రెడ్డి విమర్శించారు. సోమవారం పట్టణంలోని పద్మావతి నగర్ లో ఆ పార్టీ మునుగోడు నియోజకవర్గ నాయకులు ధనంజయ నేత మాతృమూర్తి పార్థివ దేహానికి నివాళులు అర్పించి అనంతరం మీడియాతో మాట్లాడారు. కృష్ణా ప్రాజెక్ట్ లను కేంద్రానికి అప్పగించి అన్యాయం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు చెప్పు దెబ్బలు కొడతారని పేర్కొన్నారు.తమ వైఫల్యాల నుంచి తప్పించుకునేందుకు సీఎం రేవంత్ కేసీఆర్ పై ఎదురు దాడి చేస్తున్నాడని మండిపడ్డారు.కేంద్ర ప్రభుత్వంతో సీఎం రేవంత్ లాలూచీ పడి ప్రాజెక్టలను అప్పగించారని పేర్కొన్నారు. కేసీఆర్ మాట్లాడక ముందే కాంగ్రెస్ నేతలు ఉలిక్కి పడుతున్నారని అన్నారు. కృష్ణా జలాలపై కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అసెంబ్లీలో నిలదీస్తామన్నారు. ఎవరు ద్రోహులు అప్పుడే తేల్చుకుంటామని తెలిపారు. కేంద్రానికి తెలంగాణ ప్రయోజనాలను తాకట్టు పెట్టారన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు దేవరకొండ మాజీ ఎమ్మెల్యే రవీందర్ కుమార్ నాయక్, నల్లగొండ మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మెన్ మందడి సైదిరెడ్డి, రాష్ట్ర నాయకులు చెరుకు సుధాకర్ పాల్గొన్నారు.

సమ్మెనోటీసు అందజేత

నవతెలంగాణ-మర్రిగూడ

మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సోమవారం మండల ఆశా వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 16న జరిగే దేశవ్యాప్త సమ్మె నోటీసును డాక్టర్ దీపక్ కు అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఏర్పుల యాదయ్య,ఆశా వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షురాలు జంపాల వసంత,ఏర్పుల పద్మ,కాలం సుజాత,ఎస్కే సైదాబీ,భీమనపల్లి అరుణ,వందుల పద్మ, అందుకుల యాదమ్మ,పల్లె కౌసల్య,మేరీ దుర్గమ్మ, తదితరులు,పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయికి జెడ్పీహెచ్ఎస్ విద్యార్థి ప్రతిభ

నవతెలంగాణ-కొండమల్లేపల్లి

ఈనెల 3న జిల్లాలో కేంద్రంలో సాంఘిక శాస్త్ర ప్రతిభ పాటవ పరీక్షలో కొండమల్లేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందినటువంటి పదవ తరగతి విద్యార్థిని డి. పవన్‌జిల్లా ప్రథమ బహుమతి పొంది రాష్ట్రస్థాయికి ఎంపికయ్యాడు. సోమవారం పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు సిహెచ్.శ్రీనివాసులు, సాంఘిక శాస్త్రం ఉపాధ్యాయులు విద్యార్థికి షీల్డ్ ఇచ్చి అభినందించారు. ఈ కార్యక్రమంలో సాంఘిక శాస్త్రం ఉపాధ్యాయులు వి లింగారెడ్డి, అశోక రెడ్డి, వెంకటయ్య సుధాకర్, సంపత్ కుమార్ గోవర్ధన్ రెడ్డి సముద్రాల శ్రీనయ్య కొర్ర లోక్య నాయక్ ,దేవకుమర్, జగదీష్, సూర్య, శ్రీపతిరావు ,జనార్దన్ రెడ్డి, కలమ్మ, సౌజన్య, తదితరులు పాల్గొన్నారు.

నీటి విడుదల చేసి పంటలు కాపాడాలి



నవతెలంగాణ-వేములపల్లి

ఎత్తిపోతల పథకలకు నీటి విడుదల చేసి పంటలు కాపాడాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి పాదురు శశిధర్ రెడ్డి కోరారు. సోమవారం మండలంలోని ముల్కపట్నం సమీపంలో ఎండిన వరిచేలను వ రి శీ లిం చా ర ు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. భూగర్భ జలాలు అడుగంటి బోర్లు ఎండి పోవడంతో చేతికందే దశలో ఉన్న వరి పంట ఎండిపోవడంతో పశువులు మేపుతున్నారన్నారు. వేల రూపాయలు పెట్టుబడి పెట్టి ఈత దశలో ఉన్న పంటలు ఎండిపోవడంతో రైతులు అప్పుల పాలైతున్నారన్నారు. వెంటనే పది రోజులపాటు ఎత్తిపోతల పథకాలకు నీటి విడుదల చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంపత్ రెడ్డి, నాగమ్మ లక్ష్మమ్మ తదితరులు ఉన్నారు.

ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రచార కార్యదర్శిగా వెంకటరమణ



నవతెలంగాణ-చింతపల్లి

ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రచార కార్యదర్శిగా కురుమేటి వెంకటరమణను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. తన ఎన్నికకు సహకరించిన జిల్లా అధ్యక్షులు శ్రీశైలంమాదిగ , బోడ సునీల్ మాదిగా , వింజమూరు కృష్ణ మాదిగ, సందే యేసు మాదిగ, ఆరకంటి యాదయ్య మాదిగకు ధన్యవాదాలు తెలిపారు. అనంతరం ప్రచార కార్యదర్శి కురుమేటి వెంకటరమణ మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఎలాంటి సమస్యకైనా ముందుండి నడిపిస్తానని, దళితులపై జరుగుతున్నటువంటి దాడులను అరికట్టే విధంగా జన చైతన్యం చేస్తానని అన్నారు. వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ కులమత అతీతంగా 33 ఏండ్ల పోరాటమే ఎస్సీ వర్గీకరణ ఫలితమని ఆయన అన్నారు .

సాహిత్యంలో పరిశోధనలు విస్తృతం కావాలి

నవతెలంగాణ -నల్గొండ టౌన్

సాహిత్యంలో పరిశోధనలు విస్తృతంగా జరిగినప్పుడే మరింత లోతైన అంశాలను ముందు తరాలకు అందించడానికి వీలవుతుందని ప్రముఖ సాహితీవేత్త జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత మేరెడ్డి యాదగిరిరెడ్డి అన్నారు . ఆదివారం రాత్రి నల్లగొండలోని టీఎన్జీవో భవన్లో దోరవేటి సమగ్ర సాహిత్యం ఒక అధ్యయనం అనే అంశం పై పరిశోధన చేసి కా క తీ య ు విశ్వవిద్యాలయం నుంచి పి హెచ్ డి పట్టా పొందిన సృజన సాహితీ ప్రధాన కార్యదర్శి సాగర్ల సత్తయ్య అభినందన సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. సృజన సాహితీ, ఉనికి సామాజిక సాంస్కృతిక వేదిక, పరిమళ సాహితి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి పెరుమాళ్ళ ఆనంద్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా జరిగిన సదస్సులో దోరవేటి సమగ్ర సాహిత్యం పై డాక్టర్ చింతోజు మల్లికార్జున్, సాగర్ల సత్తయ్య పద్య సాహిత్యం కథలు సాహిత్య వ్యాసాలు అనే అంశంపై డాక్టర్ మండల స్వామి ప్రసంగించారు. పాల్గొన్న వక్తలు సాగర్ల సత్తయ్య సాహిత్య కృషిని అభినందించారు. ఈ కార్యక్రమంలో సాహితీవేత్తలు మునాసు వెంకట్, డాక్టర్ తండు కృష్ణ కౌండిన్య, ఏభూషి నరసింహ, మాదగాని శంకరయ్య, కుకుడాల గోవర్ధన్, బండారు శంకర్, బోధనం నర్సిరెడ్డి తుల శ్రీనివాస్, గడ్డం శ్రీను, వల్లాల అచ్చయ్య వరంధాం డాక్టర్ మెంతబోయిన సైదులు, వేముల సైదులు, కొన్నె శంకర్, బాలకృష్ణ, కన్నెబోయిన విష్ణు,శీలం భద్రయ్య తదితరులు పాల్గొన్నారు.



చేనేతకు బడ్జెట్‌లో 1రూ.200 కోట్లు కేటాయించాలి

- చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధానకార్యదర్శి గంజి మురళీధర్



నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

చేనేత వృత్తి రక్షణ వృత్తిదారుల సంక్షేమం కోసం రాష్ట్ర బడ్జెట్లో చేనేత రంగానికి 1200 కోట్లు కేటాయించాలని తెలంగాణ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గంజి మురళీధర్ కోరారు.సోమవారం కలెక్టరేట్ నిర్వహించిన ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ ద్వారా ముఖ్యమంత్రి కి వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా మురళీధర్ మాట్లాడుతూ రాష్ట్రంలో వ్యవసాయం తర్వాత ప్రధాన వృత్తి అయిన చేనేత రంగం సుదీర్ఘకాలంగా సంక్షోభంతో పోరాడుతూ అవస్థలు పడుతుందని ఆవేదన చెందారు. చేనేత సహకార సంఘాలకు ఎన్నికలు నిర్వహించాలని, ప్రభుత్వం ప్రవేశపెట్టిన చేనేత మిత్ర పెంచి నగదు బదిలీ ఇవ్వాలని, త్రిఫ్ట్ పండు పథకం, నూతన బీమా పథకాలు కేరళ రాష్ట్రంలో మాదిరిగా సమగ్ర చేనేత పాలసీని రూపొందించాలని కోరారు. రాష్ట్రంలోని అన్ని మగ్గాలకు అనుబంధ వృత్తులకు జియో టాక్ వేసి సంక్షేమ పథకాలు అందించాలని, నేతన్న బీమా స్కీం లో ఉన్న వయోపరిమితిని తొలగించి అందరికీ వర్తింపజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ చేనేత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు కందగట్ల గణేష్, ఉపాధ్యక్షులు కర్నాటి శ్రీరంగం, రాపోలు వెంకన్న, వాలుగొండ మధు, గడ్డం దశరథ ,గంజి నాగరాజు, రాపోలు వెంకటేశం, రుద్ర మారుకొండయ్యా,సూరపల్లి భద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

- రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి కందాల ప్రమీల



నవతెలంగాణ-నకిరేకల్

వర్షాభావంతో ఎండుతున్న పొలాల రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి కందాల ప్రమీల డిమాండ్ చేశారు. సోమవారం మండలంలోని మంగళపల్లి, తాటికల్ గ్రామాలలో రైతు సంఘం ఆధ్వర్యంలో ఎండిన వరి పొలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భూగర్భ జలాలు అడుగంటడంతో పొలాలు ఎండిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. మంగళపల్లి గ్రామంలో సుమారు 100 నుండి 150 ఎకరాల వరి పొలం ఎండిపోయిందన్నారు. ఎస్ ఎల్ బి సి కెనాల్ ద్వారా చెరువులను నింపినట్లైతే భూగర్భ జలాలు పెరుగుతాయన్నారు. ప్రభుత్వ అధికారులు స్పందించి ఎస్ఎల్బీసీ ద్వారా నీటిని విడుదల చేయాలని డిమాండ్ చేశారు. పరిశీలించిన వారిలో సిపిఎం మండల కార్యదర్శి రాచకొండ వెంకట్ గౌడ్, రైతు సంఘం మండల కార్యదర్శి, మాజీ ఎంపీపీ మర్రి వెంకటయ్య, సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యుడు కొప్పుల అంజయ్య, సిపిఎం పార్టీ గ్రామ శాఖ కార్యదర్శి మరి బక్కయ్య, రైతు సంఘం మండల కమిటీ సభ్యులు బచ్చుపల్లి లక్ష్మణరావు, సీనియర్ నాయకులు పైల లింగయ్య, దోరేపల్లి వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు

- బాధితులకు సత్వర న్యాయం జరిగే విధంగా పనిచేయాలి
- గ్రీవెన్స్‌డేలో ఎస్పీ చందనా దీప్తి



నవతెలంగాణ-నల్గొండటౌన్

జిల్లాలో ఎవరైనా చట్ట వ్యతిరేకమైన చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ చందనా దీప్తి హెచ్చరించారు. ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్‌డేలో భాగంగా సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన దాదాపు 35 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి తమ సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి పూర్తి వివరాలు సమర్పించాలని ఆదేశించారు. వచ్చిన పిర్యాదులు భూ సమస్యలు, భార్య భర్తల మధ్య విభేదాలు, ఫైనాన్స్ సమస్యల పైన వచ్చినట్టు తెలిపారు. ప్రజలకు పోలీస్‌శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగాప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామన్నారు. పోలీస్‌స్టేషన్‌కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వినతులు స్వీకరించి సంబంధిత ఫిర్యాదులపై క్షేత్ర స్థాయిలో పరిశీలించి వేగంగా స్పందించి బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలని, ఫిర్యాదుదారునికి భరోసా,నమ్మకం కలిగించాలని అన్నారు. ఎవరైనా చట్టవ్యతిరకమైన చర్యలు చేస్తూ శాంతి భద్రతలకు భంగం కలిగించే వారి పట్ల కఠినంగా వ్యవహరించాలన్నారు. బాధితుల యొక్క ప్రతి ఫిర్యాదును ఆన్‌లైన్‌లో పొందుపరుస్తూ నిత్యం పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు.

పార్లమెంట్ ఎన్నికల్లో .. యూవజన కాంగ్రెస్ సత్తా చూపాలి

నవతెలంగాణ-మిర్యాలగూడ



పార్లమెంట్ ఎన్నికల్లో యూవజన కాంగ్రెస్ సత్తా చూపాలని యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నల్గొండ పార్లమెంటు ఇంచార్జి కొర్ర రాంసింగ్ నాయక్ అన్నారు. సోమవారం పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ ఉపాధ్యక్షుడు ఇమ్రాన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న పథకాలపై ఇంటింటా ప్రచారం చేయాలని కోరారు. అదేవిధంగా యువ సమ్మేళనం కూడా ఏర్పాటు చేయాలని కోరారు.అనంతరం స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మ రెడ్డిని తన క్యాంప్ కార్యాలయంలో కలిసి పార్లమెంట్ ఎన్నికలో యూవజన కాంగ్రెస్ చేపట్టే కార్యకమలను వివరించారు ఈసమావేశంలో మిర్యాలగూడ నియోజకవర్గ నాయకులు శివకుమార్ నాయక్, అజయ్ కుమార్, కుక్కల సురేష్, కిరణ్, శివ చరణ్, శివ, మున్న, దావీదు, రవి,ముని తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తాం

నవతెలంగాణ-చిట్యాలటౌన్

చిట్యాల మున్సిపాలిటీ పరిధిలోని11 వ వార్డ్ లో సోమవారం జరుగుతున్న డ్రైనేజీ పనులను పరిశీలించిన మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ డ్రైనేజీ పనులను త్వరగా పూర్తి చేయాలని పనులలో నాణ్యత పాటించాలని , కాంట్రాక్టర్ కు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి పోకల దేవదాసు, మాజీ జెడ్పిటిసి చేపూరి యాదయ్య జిట్ట చంద్రకాంత్ , రేముడాల మధు, బొబ్బలి రామ్ రెడ్డి, దేశపాక రాజేష్, ముప్పా ముత్తిరెడ్డి, పోకల యేసు, చోల్లేటి శ్రీకాంత్, గంటా శ్రీనివాస్ రెడ్డి, చిరబోయిన సత్తయ్య ఈసం రాజు తదితరులు పాల్గొన్నారు.

వెంకటరమణకు అప్రిషియేషన్ అవార్డు

నవతెలంగాణ-నకిరేకల్

లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ లోని మిషన్ 1.5 ఛాలెంజ్ యాక్సెప్ట్ డిస్టిక్ లో నకిరేకల్ లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ ఉప్పల వెంకటరమణకు అప్రిసియేషన్ అవార్డు, పిన్ ను ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ డాక్టర్ పట్టీ హిల్లీ అందజేశారు. చాలెంజ్ యాక్సెప్ట్ కార్యక్రమంలో భాగంగా ఈ అవార్డును అందుకున్నట్టు ఆయన తెలిపారు.

బొల్లం రమేష్‌కు పరామర్శ

నవతెలంగాణ -పెద్దవూర

నల్గొండ జిల్లా, నాగార్జునసాగర్ నియోజకవర్గం,గుర్రంపోడు మండలం, పిట్టల గూడెం గ్రామానికి చెందిన ఉప సర్పంచ్ ప్రశాంత్ రెడ్డి ద్వారా విషయం తెలుసుకుని కాలేయ సమస్యతో బాధపడుతున్న బొల్లం రమేష్ బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మెన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి సోమవారం పరామర్శించారు. ఐదువేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో తిరుమలగిరి సాగర్ మండలం వైస్ ఎంపీపీ యడవల్లి దిలీప్ రెడ్డి, సర్పంచ్ రామచంద్రం,నెల్లికల్లు సర్పంచ్ జనార్ధన్ రెడ్డి, ముస్తాఫ, కున్ రెడ్డి సంతోష్ రెడ్డి, అనుముల కోటేష్,వంగాల భాస్కర్ రెడ్డి, ఇస్రం లింగస్వామి, నితిన్, పాతనబోయిన కోటయ్య, మల్లిఖార్జున చారి, రమేష్ చారి, గజ్జల శివానంద రెడ్డి,కట్టా వెంకటేష్ ,శివ, ఆవుల నరేష్, సింగం నాగరాజు, సైదులు తదితరులు పాల్గొన్నారు

అంబరాన్ని అంటేలా చెర్వుగట్టు బ్రహ్మోత్సవాల ఏర్పాట్లు

- అధికారులు సమన్వయము తో పనిచేయాలి
- భక్తులకు సకల సౌకర్యాల ఏర్పాట్లపై దృష్టి సారించాలి
- నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం



నవతెలంగాణ-నార్కట్‌పల్లి

భక్తులకు కొంగు బంగారంగా నిలుచే శ్రీ పార్వతి జడల రామలింగేశ్వర స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలకు విచ్చేసే భక్తులకు సకల సౌకర్యాలు కల్పించి సంబరాలు అంబరాని అంటేలా అధికారులు సమన్వయతో పని చేయాలని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం పేర్కొన్నారు. మండల పరిధిలో ని చెర్వుగట్టు లో గల శ్రీ పార్వతి జడల రామలింగేశ్వర స్వామి దేవస్థానం ప్రాంగణంలో సోమవారం శ్రీ పార్వతి జడల రామలింగేశ్వర స్వామి వార్షిక బ్రాహ్మోతవాలను ఈ నెల 14 నుండి 21 వరకు అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన అంతర్ రాష్ట్రాల నుండి లక్షలాదిగా తరలి వచ్చే భక్తులకు సౌకర్యాలు కల్పించడం పై అన్ని శాఖలా అధికారులతో శాఖల వారీగా రివ్యూ నిర్వహించారు. డీఎస్పీ శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ బ్రహ్మోత్సవాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా 926 మంది పోలీస్ సిబ్బంది ఏర్పాటు చేసి విజయవంతం చేస్తామన్నారు. సీసీ కెమెరాల ద్వారా కంట్రోల్ రూమ్ నుండి నిఘా ఉంటుందని చెప్పారు. ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా వాహనాలకు ప్రత్యేక పార్కింగ్, గట్టు పైకి వాహనాలకు అనుమతి ఇవ్వకుండా ప్రత్యకంగా 5 వాహనాలను ఏర్పాటు చేస్తున్నట్లు, ఆ వాహనాలలోనే వీఐపీ లను అనుమతిస్తామని చెర్వుగట్టు ఎల్లారెడ్డి గూడెం గ్రామస్తులు సహకరించాలనికోరారు. గట్టు కింద ట్రాఫిక్ కు అంతరాయం కల్గించే దుకాణాలను నోటీసు లు ఇచ్చి తొలగిస్తామన్నారు. ఆర్డీఓ ఎస్. రవి మాట్లాడుతూ బ్రహ్మోత్సవాలను విజయవంతం చేసేందుకు అన్ని శాఖల అధికారులతో సమన్వయము చేయనున్నట్లు చెప్పారు. ఎమ్మెల్యే వేముల వీరేశం. మాట్లాడుతూ స్వామి వారి దర్శనానికి విచ్చేసిన భక్తులకు ఎలాంటి అసౌకర్యం కల్గకుండా మంచి నీటి సౌకర్యాలు, శాంతి భద్రతలు, విద్యుత్ శాఖ, ప్రయాణికులను తరలించేందుకు ఆర్టీసీ వారు, ఆర్‌డబ్ల్యూఎస్ శాఖ, పంచాయతీ రాజ్ శాఖ అధికారులు సమన్వయము తో పనిచేయాలన్నారు. భక్తులు దేవస్థానం చేరుకునే విధంగా ఏపి లింగోటం నుండి, ఉన్న రహదారిని ఎల్లారెడ్డి గూడెం నుండి వచ్చే రహదారులను మంత్రి కోమటిరెడ్డి రెడ్డి వెంకట్ రెడ్డి సహకారం తో విస్తరణ పనులు చేపడుతమన్నారు.

కల్యాణ మండపం పరిశీలన

స్వామి వారి వార్షిక బ్రహోత్సవాలలో ప్రధాన ఘట్టమైన కల్యాణ మహోత్సవం జరిపే కల్యాణ మండపం స్థలాన్ని, పరిసరాలను డీఎస్పీ శ్రీధర్ రెడ్డి, ఆర్డీఓ రవికుమార్, ఎండోమెంట్ ఏసీ మహేంద్ర కుమార్‌తో కలిసి ఎమ్మెల్యే పరిశీలించారు. కల్యాణ మహోత్సవంలో పాల్గొనే దంపతులకు, వీఐపీలతో సహా ప్రతి ఒక్కరికి కల్యాణ టికెట్ ఉంటేనే అనుమతించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ఎంపీడీవో యాదగిరి గౌడ్ తహసీల్దార్ పద్మ సిఐ మహేష్ కుమార్ ఎస్సై అంతిరెడ్డి రామకృష్ణ, ఆలయ కార్య నిర్వహణ అధికారి సిరికొండ నవీన్ కుమార్,ఆలయ ప్రధాన అర్చకులు పోతులపాటి రామలింగేశ్వర శర్మ లతో పాటు అధికారులు డీఈ నరసింహ, పిఆర్ఏఐ మోహన్ ఎంపీ ఓ సత్యనారాయణ , ఆర్టీసీ డిపో మేనేజర్ వెంకటమ్మ, సిహెచ్.ఓ శ్రీరాములు, ఆర్ఐ తరుణ్ కుమార్, నార్కట్ పల్లి ఎంపీటీసీ సభ్యులు శ్రీనివాస్ రెడ్డి, మాజీ డైరెక్టర్ రేగట్టే నరసింహారెడ్డి, కాంగ్రెస్ నాయకులు అలుగుబెల్లి వివేకానంద రెడ్డి, అచ్చాలు, సట్టు సత్తయ్య, గడ్డం పశుపతి, తదితరులు పాల్గొన్నారు.

హాస్టల్ విద్యార్థుల ఆత్మహత్యలపై సమగ్ర విచారణ జరపాలి

- కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కోటగోపి

నవతెలంగాణ-సూర్యాపేట

భువనగిరిలోని ఎస్సీ బాలికల హాస్టల్ విద్యార్థినులు కోడి భవ్యవైష్ణవిల ఆత్మహత్యలపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కోట గోపి డిమాండ్ చేశారు.సోమవారం స్థానిక సంఘ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. హాస్టల్ విద్యార్థులు ఆత్మహత్యకు పాల్పడడానికి గల కారణాలను వెలికితీయాలన్నారు.కౌన్సెలింగ్ పేరుతో అమ్మాయిలను వేధింపులకు గురిచేసిన పీఈటీ,వార్డెన్, హాస్టల్ సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.విద్యార్థుల తల్లిదండ్రులు,కుటుంబ సభ్యులు ఆరోపణలు చేస్తున్న ఆటోడ్రైవర్,హాస్టల్ సిబ్బందిపై సమగ్ర విచారణ జరపాలన్నారు.ఆత్మహత్యకు పాల్పడిన విద్యార్థుల కుటుంబాలను కలెక్టర్ పరామర్శించకపోవడం సరికాదన్నారు. విద్యార్థుల కుటుంబాలను ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. ప్రతి కుటుంబానికి రూ.20 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించి కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు.

బ్యూటీషియన్ శిక్షణాకేంద్రం ప్రారంభం

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్



స్థానిక సూర్యాపేట పట్టణంలో మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి జ్యోతిపద్మ ఆధ్వర్యంలో మహిళా సాధికారత కేంద్రం వారు ఏర్పాటు చేసిన బ్యూటిషియన్ శిక్షణా శిబిరన్ని అడిషనల్ కలెక్టర్ లోకల్ బాడీ సీహెచ్ ప్రియాంక ఐఏఎస్ సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లోనూ రాణించాలన్నారు.అదేవిధంగా ప్రతి ఒక్క మహిళా సాధికారత సాధించే దిశగా ముందుకు వెళ్లాలని, ఇక్కడ ఏర్పాటు చేసిన శిక్షణాశిబిరన్ని ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో మహిళా సాధికారత కేంద్రం డిస్ట్రిక్ట్ మిషన్ కో ఆర్డినేటర్ చైతన్య,బ్యూటీషియన్ శిక్షకురాలు కవిత, జెండర్ స్పెషలిస్ట్ రేవతి, వినోద్, ఫైనాన్సియల్ లీటరసీ తేజస్విని,ఎంటీఎస్ భవ్య పాల్గొన్నారు..

మొద్దులచెర్వు వద్ద రూ.1.15 లక్షల గంజాయి పట్టివేత

- వివరాలను వెల్లడించిన ఎస్పీ

నవతెలంగాణ-మునగాల



మండలపరిధిలోని 65జాతీయ రహదారిపై మొద్దులచెర్వు స్టేజీ వద్ద మునగాల పోలీసులు గంజాయిని పట్టుకున్నారు.కేసుకు సంబంధించి వివరాలను సోమవారంఎస్పీ రాహుల్ హెగ్డే పోలీసుస్టేషన్‌లో వెల్లడించారు. సూర్యాపేట మండలంలోని కేసారం గ్రామానికి చెందిన మెంత బోయిన గణేష్,చివ్వెంల గ్రామానికి చెందిన జా కటి కార్తీక్,(ప్రస్తుతం మోతె మండలం రావిపహాడ్,) రావిపహాడ్ గ్రామానికి చెందిన ఎలుగు మహేష్ ముగ్గురు స్నేహితులు.గంజాయి తాగాడాని అలవాటు పడి, అక్రమంగా డబ్బులు సంపాదించాలనే ఉద్దేశంతో గతేడాది కాలంగా గంజాయి వ్యాపారం చేస్తున్నారు.ఏపీ రాష్ట్రం డొంకరాయి దగ్గరలోని అంబాద గ్రామానికి వెళ్ళి, గంజాయిని తక్కువ రేటుకు కొనుగోలు చేసి సూర్యాపేట చుట్టూ పక్కల గంజాయి తాగేవారికి ఎక్కువ ధరకు విక్రయిస్తూ లాభం పొందుతున్నారు.నమ్మదగిన సమాచారం మేరకు తనిఖీలు నిర్వహించి మునగాల పీఎస్ పరిధిలో పోలీసులు మొద్దులచెరువు స్టేజీ వద్ద నిందితులను పట్టుకున్నారు.వారి నుండి రూ.1.15 లక్షల విలువైన గంజాయిని పట్టుకున్నారు. రెండు ద్విచక్రవానాలు,మూడు సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. విచారణలో నేరం అంగీకరించారు.ఈ సమావేశంలో కోదాడ డీఎస్పీ ప్రకాష్, సీఐ వీరారఘవులు, ఎస్ఐ లోకేష్, ఏఎస్సైలు మల్సూర్, నాగేశ్వరరావు,సుధీర్‌కుమార్, రవికుమార్, వెంకటేశ్వర్లు, రాంబాబు, పుల్లారావు, బాలు, ఈశ్వర్ పాల్గొన్నారు.

సర్వీసు రోడ్డును పరిశీలించిన ఎస్పీ

నవతెలంగాణ-మునగాల

మండల కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ వైద్యశాల ఎదురుగా 65 జాతీయ రహదారి జంక్షన్ వద్ద అసంపూర్తిగా ఉన్న సర్వీసు రోడ్డును సోమవారం జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే పరిశీలించారు. సర్వీస్ రోడ్డు లేని కారణం అనేక ప్రమాదాలు జరుగుతున్నాయని స్థానికులు ఎస్పీ దృష్టికి తెచ్చారు.15 ఏండ్లుగా సర్వీస్ రోడ్డును గాలికి వదిలేశారని గ్రామ ప్రజలు ఆరోపించారు. ని త్యం ప్రమాదాలు చోటుచేసుకొని అనేక మంది మృత్యువాత పడుతున్నారని వివరించారు.వెంటనే సర్వీస్ రోడ్డు ప నులను చేపట్టే విధంగా చర్యలు తీసు కోవాలని కోరారు గతంలో కలెక్టర్‌తో పాటు సంబంధిత అధికార్ల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ సమస్య పరిష్కారం కావడం లేదని సామాజిక కార్యకర్త గంధం సైదులు తెలిపారు.రోడ్డు భద్రతా వారోత్సవాలు నిర్వహిస్తున్న క్రమంలో సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు.సంబంధిత అధికారలతో మాట్లాడి సమస్యను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామని ఎస్పీ హామీ ఇచ్చారు.ఎస్పీ వెంట మునగాల సీఐ వీరరాఘవులు, ఎస్ఐ లోకేష్,గ్రామపెద్దలు అర్వపల్లి రాజా,ఉప్పుల యుగంధర్‌రెడ్డి పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు నిధుల మంజూరు పట్ల హర్షం

నవతెలంగాణ-హుజూర్‌నగర్



పట్టణంలోని రామస్వామి గట్టు వద్ద అసంపూర్తిగా ఉన్న సుమారు రెండువేలకు పైగా ఇండ్ల నిర్మాణ పూర్తికి రూ.74.80 కోట్లు అదేవిధంగా నియోజకవర్గం పరిధిలోని రెండు లిఫ్ట్ ఇరిగేషన్ పథకాలకు రూ. 71.53 కోట్లు మంజూరు చేసినందుకు రాష్ట్ర భారీ నీటిపారుదల శాఖ నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి టీపీసీసీ జాయింట్ సెక్రెటరీ ఎండి అజీజ్ పాషా అభినందనలు తెలియజేశారు.అదేవిధంగా నియోజకవర్గపరిధిలో చేపట్టాల్సిన అభివృద్ధి కార్యక్రమాల గురించి మంత్రి దృష్టికి తీసుకొచ్చారు.చిత్తశుద్ధితో మంత్రి చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను గురించి వివరించారు.

అర్హులందరికీ లైసెన్సులు ఇప్పించేందుకు కృషి

- కౌండిన్య గౌడ సంఘం వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు కేఎల్ఎన్ ప్రసాద్

నవతెలంగాణ-కోదాడరూరల్

నియోజకవర్గంలో కాకుండా జిల్లా వ్యాప్తంగా అర్హులైన గీత కార్మికులందరికీ లైసెన్సులు ఇప్పించేందుకు కృషి చేస్తానని కౌండిన్య గౌడ సంఘం వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు,టీపీసీసీ ప్రచార కమిటీ రాష్ట్ర కోఆర్డినేటర్,ప్రముఖ న్యాయవాది కేఎల్ఎన్ ప్రసాద్ అన్నారు.మండల పరిధిలోని కొత్త



అడ్లూరు గ్రామంలో 30 మంది గీత కార్మికులకు కొత్త లైసెన్స్ కోసం సోమవారం టాపింగ్ టెస్ట్ నిర్వహించారు.ఈ కార్యక్రమానికి కేఎల్ఎన్ హాజరై మాట్లాడుతూ అర్హులైన గీత కార్మికులందరికీ లైసెన్సులు ఇప్పిస్తామని రాష్ట్ర భారీ నీటిపారుదల సివిల్ సప్లై శాఖ మాత్యులు ఎన్.ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, శాసనసభ్యురాలు ఎన్ పద్మావతిరెడ్డి సహాయ సహకారాలతో అందరికీ లైసెన్సులు ఇప్పిస్తామని తెలిపారు.గీత కార్మికులకు ఎక్స్‌గ్రేషియా రూ.10 లక్షలకు రాష్ట్ర ప్రభుత్వం త్వరలో పెంచబోతున్నట్టు తెలిపారు.అతి త్వరలో సేఫ్టీ మోకులను కూడా అందజేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ ఎస్సై సత్యనారాయణ, కానిస్టేబుల్స్ వీఎస్.రావు,గౌడ సభ్యులు ఎరగాని వెంకటేష్ గౌడ్,ఉసిరికాయల వెంకటేశ్వర్లు, పెదపోలు కొండలు,ఎరగాని నాగేషు తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు అవగాహన కల్పించాలి

నవతెలంగాణ-మునగాల



ప్రమాదాల నివారణ కోసం గ్రామాల్లో ప్రజలకు అవగాహన కల్పించాలని ఎస్పీ రాహుల హెగ్డే సూచించారు. రోడ్డుభద్రతా మాసోత్సవాల సందర్భంగా సోమవారం జాతీయ రహదారిపై వున్న జంక్షన్‌లను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రహదారిపై వున్న ఇంజనీరింగ్ లోపాలను సవరించాలన్నారు. మునగాల పోలీస్‌స్టేషన్ పరిధిలో గల బ్లాక్ స్పాట్స్‌ను పరిశీలించి పలు సూచనలు చేశారు.మునగాల. మాధవరం స్టేజీ, మొద్దుల చెర్వుస్టేజీ, కలకోవ స్టేజి, ముకుందాపురం స్టేజి, ఆకుపాములస్టేజి ల వద్ద రోడ్డు యొక్క స్థితిగతులు పరిశీలించారు.తరచుగా జరుగుతున్న ప్రమాదాల కు గల కారణాలపై చర్చించి నివారణా చర్యలు తీసుకోవాలని ప్రమాదాలని నిరోధించాలన్నారు.రోడ్డు ప్రమాదాల వల్ల ప్రాణాలు పోకుండా చూడాలని పోలీసు అధికారులను ఎన్ ,హెచ్ఎఐజీఎమ్మార్ అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో కోదాడ డీఎస్పీ ప్రకాష్, మునగాల సీఐ వీరరాఘవులు, ఎస్ఐ లోకేష్,జీఎమ్మార్ అధికారులు రాజేంద్రకుమార్, నాగకృష్ణ, సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులు భయాన్ని వీడి పరీక్షలకు సిద్ధం కావాలి

నవతెలంగాణ-హుజూర్‌నగర్

విద్యార్థులు భయాన్ని విడనాడి పరీక్షలకు సిద్ధం కావాలని భయాన్ని విడనాడినప్పుడే విజయాలు సొంతమవుతాయని ఇంపాక్ట్ ట్రేట్కనం, మోటివేషనల్ స్పీకర్ ఆశికుమార్ అన్నారు.సోమవారం స్థానిక



గ్రీన్‌వుడ్ పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు మోటివేషనల్ ప్రోగ్రాంలో భాగంగా ఆయన మాట్లాడుతూ భయాలు మన ఊహించుకుంటే వచ్చేవని, వాటినుండి బయటపడాలన్నారు. పదవ తరగతి విద్యార్థులు పరీక్షలకు వచ్చే భయాల నుండి ఏ విధంగా బయటపడాలో రీడింగ్, రైటింగ్ స్కిల్స్ మెరుగుపరుచుకునే విధానాన్ని తెలియజేశారు విద్యార్థులు పరీక్షలకు ఏవిధంగా సిద్ధం కావాలో తెలియజేశారు. సమయం విలువ తెలుసుకొని సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.క్రమపద్ధతిలో విభజన చేసుకొని నిత్యం ఒక విధానం ద్వారా అభ్యాసం చేసినట్టయితే విద్యార్థులు తమ పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవచ్చన్నారు.పదవ తరగతి విద్యార్థులు క్రమ పద్ధతిలో పరీక్షలకు ఏ విధంగా సిద్ధం కావాలో తెలియజేశారు ఈ కార్యక్రమంలో గ్రీన్ వుడ్ పాఠశాల కరస్పాండెంట్ తుమ్మ సరిత,మారెడ్డి ప్రిన్సిపాల్ రాజిరెడ్డి,పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నిధుల దుర్వినియోగంపై ఎంపీడీవో సస్పెన్షన్

నవతెలంగాణ-కోదాడరూరల్

కోదాడ ఎంపీడీవోగా పనిచేసిన విజయశ్రీని పంచాయతీరాజ్ కమిషనర్ నిధుల దుర్వినియోగంపై సోమవారం సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులను వెలువరించారు.ఈ సందర్భంగా ఇటీవల మండలంలో మండల పరిషత్ కార్యాలయంలో నిధుల దుర్వినియోగంపై ఎంపీడీవో ఎంపీపీ లను విచారణ అధికారులు చేశారు. ప్రాథమిక విచారణలో రూ.28 లక్షల పైగా దుర్వినియోగమైనట్లు అధికారులు గుర్తించినట్టు సమాచారం. కోదాడ ఎంపీడీవోగా పని చేస్తూ ఇటీవల కోదాడ నుండి జాజిరెడ్డి గూడానికి బదిలీపై వెళ్లారు. గతంలో చేసిన విచారణ నిమిత్తం సోమవారం సస్పెండ్ చేశారు.

ఆరోగ్యమే మహాభాగ్యం

- నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయం
- ఎమ్మెల్యే మందుల సామేలు

నవతెలంగాణ-తుంగతుర్తి



ఆరోగ్యమే మహాభాగ్యం, ప్రతి వ్యక్తికి ఆరోగ్యం సరిగా ఉంటే అంతకన్నా మహాభాగ్యం ఏది లేదని అందుకే పేద ప్రజానీకానికి అవసరమైన వైద్య సదుపాయం అందుబాటులో ఉండడానికి తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రాల్లో 100 పడకల ఆసుపత్రి నిర్మాణానికి భూమి పూజ నిర్వహించామని ఎమ్మెల్యే మందుల సామేలు అన్నారు.సోమవారం మండలకేంద్రంలోని ప్రభుత్వ వైద్యశాల ఆవరణలో రూ.44 కోట్ల వ్యయంతో నిర్మాణం కానున్న 100 పడకల ఆస్పరతి భవన నిర్మాణానికి భూమి పూజ నిర్వహించి మాట్లాడారు. రాష్ట్రంలో సీఎం రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో అనేక అభివృద్ధి సంక్షేమ పథకాలు అమలవుతున్నాయన్నారు.ప్రభుత్వం వచ్చి నెల రోజుల్లోనే తుంగతుర్తి ఆస్పత్రి నిర్మాణానికి సంబంధిత శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహాతో మాట్లాడి కావాల్సినని నిధులు మంజూరు చేయాలని కోరామన్నారు.అందులో భాగంగానే ఆస్పత్రి నిర్మాణపనులకు పూజ నిర్వహించామన్నారు..తుంగతుర్తి నియోజక వర్గంలో పెద్ద ఆసుపత్రి లేక మెరుగైన వైద్యం కోసం 40 కిలోమీటర్ల దూరంలోని సూర్యాపేటకు పేద ప్రజల వైద్యానికి వెళ్లవలసివచ్చేదని ప్రస్తుతం నిర్మాణం జరగనున్న వంద పడకల ఆస్పత్రితో పేదలు వైద్యం కోసం దూరప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేదన్నారు.ఆస్పత్రి నిర్మాణం సైతం నాణ్యంగా జరిపించాలని అధికారులు అనుక్షణం అప్రమత్తతతో మెలిగి నిర్మాణాన్ని పరిశీలించి ఎప్పటికప్పుడు నివేదికలు రూపొందించాలన్నారు.మండలంలోని పలు రోడ్ల నిర్మాణాలకు త్వరలోనే నిధులు మంజూరు అవుతాయన్నారు. తుంగతుర్తి అంబేద్కర్ సెంటర్ నుండి వెంపటి రోడ్డు అలాగే నేషనల్ హైవే 365 వరకు వెలుగుపల్లి రోడ్డు అదేవిధంగా త్వరలోనే మరమ్మతులు చేపట్టి ప్రజల సౌకర్యాన్ని తొలగించినట్లు తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం రాష్ట్ర మంత్రులు ఉత్తంకుమార్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిల సలహాలు,సూచనలు తీసుకుని నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకెళ్తామన్నారు. అనంతరం ఎమ్మెల్యేను వైద్యాధికారులు ఘనంగా సన్మానించారు. ఈ సమావేశంలో జెడ్పీ చైర్‌పర్సన్ గుజ్జ దీపిక యుగంధర్‌రావు,డీఎంహెచ్ఓ కోటాచలం, వైద్యాధికారులు వెంకటేశ్వర్లు, ఆస్పత్రి మెడికల్ ఆఫీసర్ నిర్మల్‌కుమార్, తహసీల్దార్ యాదగిరిరెడ్డి, ఎంపీడీవో భీమ్‌సింగ్‌నాయక్,ఎంపీపీ కవిత రాములుగౌడ్, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు చెవిటి వెంకన్నయాదవ్,జిల్లా నాయకులు తిరుమలప్రగడ కిషన్‌రావు, మండలాల అధ్యక్షులు దొంగరి గోవర్ధన్, ముక్కాల అవిలమల్లు, జిల్లా నాయకులు శ్రీనివాసరావు, మాజీ జెడ్పీటీసీ మాన్‌సింగ్, మాజీ మండల అధ్యక్షులు కృష్ణమూర్తి, పెద్దబోయిన అజయ్, రాంబాబు,కొండరాజు, నాయకులు ఓరుగంటి సత్యనారాయణ, ముత్యాల వెంకన్న,దీప్లానాయక్, రాజేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

16న సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

ఈనెల 16వ తేదీన దేశవ్యాప్తంగా జరిగే కార్మిక సమ్మె, గ్రామీణ భారత్‌బంద్‌లో జిల్లాలోని భవన నిర్మాణ కార్మికులందరూ పాల్గొనాలని ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి యల్క సోమయ్య గౌడ్ పిలుపునిచ్చారు.సోమవారం కలెక్టర్ కార్యాలయం సూర్యాపేటలో అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ లేబర్ అధికారి ఎం.మంజులకు సమ్మె నోటీసు ఆసంఘం సభ్యులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా, కార్మిక, రైతు, వ్యవసాయ కూలీల వ్యతిరేక విధానాలకు నిరసనగా జాయింట్ ప్లాట్ ఫాం ఆఫ్ ట్రేడ్ యూనియన్స్ ఆధ్వర్యంలో ఈనెల 16న అఖిల భారత స్థాయిలో కార్మికుల సమ్మెతో పాటు గ్రామీణ భారత్ బంద్ పాటించాలని నిర్ణయించాయని తెలిపారు.కార్మికులంతా సమ్మెలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.



ఈ కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా జిల్లా ఉపాధ్యక్షులు కరిమల శేఖర్, జిల్లా సహాయకార్యదర్శి జెడ్.సుజాత, లకావత్ బాలాజీనాయక్, జడ్డు బలశౌరెడ్డి పాల్గొన్నారు.

ఈనెల 16న జరిగే పారిశ్రామిక గ్రామీణబంద్‌లో అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సీఐటీయూ) ఆధ్వర్యంలో డీడబ్ల్యూఓ జ్యోతిపద్మకు సమ్మె నోటీస్ అందజేశారు.ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మిక చట్టాలను కుదించి కార్పొరేట్ కంపెనీలకు అనుకూలమైన లేబర్ కోడులు తెచ్చిందన్నారు.దీంతో



దేశంలో కోట్లాది మంది స్కీమ్ వర్కర్లు, అవుట్‌సోర్సింగ్, కాంట్రాక్ట్ కార్మికులు కనీస వేతనాలకు నోచుకోక పని భారంతో, చాలి చాలని వేతనాలతో కుటుంబాలు గడవక మానసిక ఒత్తిడిని ఎదుర్కుంటున్నారని అవేదన వ్యక్తం చేశారు.అంగన్‌వాడీ కేంద్రాలకు సొంతభవనాలు లేకు అద్దెభవనాలకు అద్దె చెల్లించలేక టీచర్లు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో శ్రామిక మహిళా కన్వీనర్ చెరుకు యాకలక్ష్మీ, అంగని వాడి టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా కన్వీనర్ బొలిశెటిట భాస్కరమ్మ, వాస జయమ్మ, మంగమ్మ, వసంత, ఉమ, నాగలక్ష్మీ, సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులూ రణపంగ కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

మునగాల :కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక కర్షక ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా ఈ నెల16 న దేశవ్యాప్తంగా నిర్వహించే గ్రామీణ భారత్ బంద్ ను జయ ప్రదం చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్య దర్శి వర్గ సభ్యులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు కోరారు. కొక్కిరేణిలో బంద్ పోస్టర్‌ను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా ఉపా ధ్యక్షులు నందిగామ సైదులు, మాజీ ఉపసర్పంచ్ రావులపెంట బ్రహ్మం, రైతు సంఘం కార్యదర్శి రావులపెంట వెంకన్న, మండల కమిటీ సభ్యులు రేఖ లింగయ్య, సింగిల్‌విండో డైరెక్టర్ నిడిగొండ శంబయ్య, ఇంటూరి హుస్సేన్, హమాలీ మేస్త్రీలు, రైతులు పాల్గొన్నారు.

బ్రిలియంట్ ఒలంపియాడ్, దశరథ మెమోరియల్ పరీక్షల్లో..

హైదరాబాద్ కాకతీయ హైస్కూల్ విద్యార్థుల ప్రతిభ

నవతెలంగాణ-సూర్యాపేట

ఇండియన్ బ్రిలియంట్ ఒలంపియాడ్ ఆధ్వర్యంలో జరిగినఒలంపియాడ్ పోటీ పరీక్షలలో సూర్యాపేటలోని హైదరాబాద్ కాకతీయ హైస్కూల్ విద్యార్థిని గంగాధరి నిధిశ్రీలు మ్యాథ్స్ నందు స్టేట్ ర్యాంకు సాధించిందని హైదరాబాద్ కాకతీయ హైస్కూల్ కరస్పాండెంట్ కొండా సంతోష్ తెలిపారు. సోమవారం స్థానిక పాఠశాల ఆవరణలో విద్యార్థిని ఆయన అభినందించి మాట్లాడారు. తెలంగాణవ్యాప్తంగా 300 స్కూళ్ల నుండి 500 మంది విద్యార్థులు పాల్గొనగా



తమ పాఠశాల విద్యార్థిని స్టేట్ ర్యాంకు సాధించడం అభినందనీయమన్నారు. ఈనెల ఫిబ్రవరి 17న ఖమ్మం లోని భక్త రామదాసు కళాక్షేతం నందు రాష్ట్ర స్థాయి అవార్డుల ప్రదానోత్సవం సందర్భంగా విద్యార్థిని అవార్డు తీసుకోనుట్లు తెలిపారు. బ్రిలియంట్ ఒలంపియాడ్ సంస్థ డైరెక్టర్ రామకృష్ణ పాఠశాల యజమాన్యం, విద్యార్థినిని అభినందించారు.దశరథ మెమోరియల్ ఫౌండేషన్ జిల్లా స్థాయి పోటీల్లో పదవ తరగతి చదువుతున్న దేదీప్య, ఎనిమిదో తరగతి చదువుతున్న సాత్విక గౌడ్ టాపర్స్ నిలిచారని తెలిపారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థుల తల్లిదండ్రులను అభినందించారు.

కార్డెన్‌సెర్చ్‌తో ప్రజల్లో భద్రతాభావం పెరుగుతుంది

నవతెలంగాణ-నేరేడుచర్ల

కార్డెన్‌సెర్చ్‌తో ప్రజల్లో భద్రతా భావం పెరుగుతుందని హుజూర్‌నగర్ సీఐ రామలింగారెడ్డి అన్నారు.నేరెడుచర్ల పోలీస్ వారి ఆధ్వర్యంలో సోమవారం ఉదయం రెండు గంటల పాటు పెంచికల్‌దిన్నె గ్రామంలో కార్డెన్‌సెర్చ్ ముఖ్యఉద్దేశమన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంఘ విద్రోహక శక్తులు, అసాంఘీక కార్యకలాపాలకు పాల్పడుతూ ప్రజా జీవనాన్ని ఇబ్బందులకు గురి చేసే వారిని గుర్తించి ప్రజలకు రక్షణ కల్పించడమే ప్రధాన ఉద్దేశమన్నారు.సరైన పత్రాలు లేని 73 ద్విచక్ర వాహనాలు, రెండు ఆటోలు, ఒక టాటా ఏస్ వాహనాన్ని సీజ్ చేశామన్నారు. సరైన పత్రాలు లేకుండా వాహనాలు నడిపితే చట్ట పరమైన చర్యలు తీసుకుంటామన్నారు.సరైన పత్రాలు వాహన యజమాని ఇచ్చిన తర్వాత ఎంక్వయిరీ చేసి, పెండింగ్‌చలాన్లు కట్టించి వాహనాన్ని అప్పగిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో నేరేడుచర్ల ఎస్సై పరమేశ్, నలుగురు ఎస్సైలు, ఇద్దరు ఏఎస్సైలు, హెడ్ కానిస్టేబుల్స్, 20.మంది కానిస్టేబుల్స్, హోంగార్డులు పాల్గొన్నారు.



ఎఫ్ఎల్‌సీని పకడ్బందీగా నిర్వహించాలి

- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎస్.వెంకట్రావ్

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్



జిల్లాలో పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఓటింగ్ యంత్రాల ఫస్ట్ లెవెల్ ఎఫ్ఎల్‌సీని పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎస్. వెంకట్రావ్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం నూతన కలెక్టరేట్ ఆవరణల ఈవీఎం గోదాంలో నిర్వహిస్తున్న ఎఫ్ఎల్‌సీని ఆదనవు కలెక్టర్లు సీహెచ్. ప్రియాంక, ఏ.వెంకట్‌రెడ్డితో కలిసి పరిశీలించారు.సిబ్బందికి పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో 13 మంది ఈసీఎల్ ఇంజనీర్ల బృందం ఆధ్వర్యంలో ఈ నెల 14 వరకు ఓటింగ్‌యంత్రాలైన 1867 వివిప్యాట్స్ ,2811 బ్యాలెట్ యూనిట్లు,1747 కంట్రోల్ యూనిట్లు ఎఫ్ఎల్‌సీ చేపడుతున్నామని తెలిపారు.రెవెన్యూ శాఖ నుండి 150 మంది సిబ్బంది విధులు నిర్వహిస్తున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్డీఓలు సూర్యాపేట కృష్ణయ్య, కోదాడ సూర్యనారాయణ, హుజూర్‌నగర్ జగదీశ్వర్‌రెడ్డి , ఆయా నియోజక వర్గాల తహసీల్దార్లు, రాజకీయ పార్టీల ప్రతినిధులు బీజేపీ నుండి అబిడ్, బీఆర్ఎస్ నుండి సత్యనారాయణ, సీపీఐ(ఎం) నుండి కోటగోపి, వైఎస్ఆర్‌సీపీ నుండి డి.రమేష్, ఎన్నికల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రైతులకు ఆపద్బాంధవుడు మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి



నవతెలంగాణ-కోదాడరూరల్

రైతుల కష్టాలు తెలిసిన వ్యక్తి కాబట్టి ఎన్నికలలో ఇచ్చిన హామీని నిలబెట్టుకొని నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అనంతగిరి మండల రైతులకు ఆపద్బాంధవుడు అయ్యాడని టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి, నాగార్జునసాగర్ లెఫ్ట్ కెనాల్ మాజీ చైర్మెన్ చింతకుంట్ల లక్ష్మీనారాయణరెడ్డి అన్నారు. అనంతగిరి మండలం శాంతినగర్ శివారులో గల ఉత్తంపద్మావతి ఎత్తిపోతల పథకానికి మరమ్మతుల నిమిత్తం రూ.5.30 కోట్ల నిధులు మంజూరు చేయించడంతో సోమవారం కాంగ్రెస్ మండల అధ్యక్షులు ముస్కు శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆ పార్టీ నాయకులు మంత్రి ఉత్తంకుమార్‌రెడ్డి పద్మావతిరెడ్డి దంపతుల ఇరువురికి పాలాభిషేకం కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా లక్ష్మీనారాయణరెడ్డి మాట్లాడుతూ ఆయకట్టు రైతాంగానికి చివరి భూముల వరకు నీళ్లు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమన్నారు.ప్రభుత్వం ఏర్పడి 50 రోజులు కూడా పూర్తికాకముందే కోట్ల రూపాయల నిధులతో రైతులకు అండగా నిలవడం గర్వించదగ్గ విషయమన్నారు.కోట్ల రూపాయల నిధులతో ఎత్తిపోతల పథకాన్ని పునర్నిర్మాణం చేసి దానిని పూర్తిస్థాయిలో కాపాడుకోవాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు.ఒక కమిటీని ఏర్పాటు చేసుకొని ఎత్తిపోతల పథకానికి సంబంధించిన గ్రామాలలో ఒకరిని డైరెక్టర్గా తీసుకుని ప్రాజెక్టును నిరంతరం కాపాడుకుందామన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ చుండూరు వెంకటేశ్వరరావు, కోదాడ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గునుకుల గోపాల్‌రెడ్డి,కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్ బుర్రా సుధారాణి పుల్లారెడ్డి,వైస్‌ఎంపీపీ ధరావత్ రామ, ఎంపీటీసీ కరిశ అనూష,గౌరవ అధ్యక్షులు కొండపల్లివాసు,కిసాన్ సెల్ మండల అధ్యక్షులు రవినాయక్,వర్కింగ్ ప్రెసిడెంట్ బాబునాయక్,యూత్ అధ్యక్షులు నాగుల్‌మీరా,కోదాడ కౌన్సిలర్ ప్రమీల,సోషల్ మీడియా కోఆర్డినేటర్ నెల్లూరు వినయ్,బుర్రా నర్సింహారెడ్డి, దేగకొండయ్య,వంగవీటి రామారావు,కృష్ణ నాయక్,స్వరూపవెంకట్‌రెడ్డి, ఈదుల కృష్ణయ్య వెంకటరెడ్డి,ధరావత్ సైదులు,మొక్కకాశీగౌడ్, బెల్లంకొండ పరుశరాములు, ఖాజాబీ పాల్గొన్నారు.

పార్లమెంట్ ఎన్నికల్లో ఎంపీ అభ్యర్థులను గెలిపించాలి

- తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు

నవతెలంగాణ-అర్వపల్లి



పార్లమెంట్ ఎన్నికల్లో ఎంపీ అభ్యర్థులను గెలిపించాలని తుంగతురిత ఎమ్మెల్యే మందుల సామేలు అన్నారు.మండల కేంద్రంలోని శ్రీరామఫంక్షన్‌హాల్‌లో కాంగ్రెస్ ముఖ్య నాయకులు ,కార్యకర్తల సమీక్షా సమావేశం కాంగ్రెస్ మండలఅధ్యక్షులు మోరపాక సత్యం ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించారు. అంతకు ముందు కాంగ్రెస్ పార్టీ నాయకులు భారీ ర్యాలీ నిర్వహించి ఎమ్మెల్యేకు ఘనస్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు.వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి గెలుపు కోసం నాయకులు, కార్యకర్తలు కష్టపడి పని చేయాలని పిలుపునిచ్చారు. ఆరుగ్యారెంటీ పథకాలను ప్రభుత్వం ఏర్పడిన రెండురోజులకే అమలు చేసిన ఘనత తమ పార్టీకే దక్కుతుందన్నారు. జాజిరెడ్డిగూడెం గ్రామానికి చెందిన గ్రామపంచాయతీ ఉద్యోగాలను పర్మినెంట్ చేయాలని, మల్టీపర్పస్ విధానాన్ని రద్దుచేయాలని సీనియార్టీ ప్రకారం క్రమబద్ధీకరించాలని , తమ కనీస వేతనని 21 వేలకు ఇవ్వాలని కారుణ్య నియామకాలను చేపట్టి బీమా పథకాన్ని వర్తింపజేయాలని కోరుతూ ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేశారు. చాచారెడ్డి కూడాను చెందిన యాదవ సంఘం నాయకులు ఈజీఎస్‌లో యాదవ కులదైవమైన శ్రీ లింగమంతుల స్వామి చౌడమ్మ దేవతల కంచ గట్టు గుట్ట వరకు మంజూరై నిలుపుదల జరిగిన ఆలయసీసీ రోడ్డును వెంటనే సీసీరోడ్డును తిరిగి మంజూరు చేయించాలని వినతిపత్రం అందజేశారు. స్పందించిన ఎమ్మెల్యే సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం యాదవసంఘం నాయకులు ఆయన్ను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా అధ్యక్ష, ఉపాధ్యక్షులు చెవిటి వెంకన్నయాదవ్, దరూరి యోగానందాచార్యులు, అనిరెడ్డి రాజేందర్‌రెడ్డి, నర్సింగ శ్రీనివాస్‌గౌడ్,ఇందుర్తి వెంకటరెడ్డి, గుడిపల్లి మధుకర్‌రెడ్డి, వేల్పుల రమేష్,శిగ నజీర్, అభిషేక్‌రెడ్డి,దేశగాని పాపయ్య, నాగం సుధాకర్‌రెడ్డి, కొరపెడత అవిలయ్య, దాసరి సోమయ్య, రత్నం లక్ష్మాజీ, మల్లేష్,జేరిపోతుల సోమయ్య, బొల్లం సైదులు యాదవ్ నిమ్మల నిరంజన్ నర్సింగ్ కృష్ణమూర్తి,ఉప్పలయ్య,నరేష్, సైదులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను సన్మానించిన సీనియర్ జర్నలిస్టులు

నవతెలంగాణ-తిరుమలగిరి



తుంగతుర్తి శాసనసభ్యుడిగా అత్యధిక మెజార్టీతో గెలుపొంది, తుంగతుర్తి నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజలను నాటి తెలంగాణ ఉద్యమంలో భాగస్వామ్యం చేసిన ఎమ్మెల్యే మందులసామేలును జర్నలిస్టులు సోమవారం మున్సిపల కేంద్రంలోని క్యాంపు కార్యాలయంలో శాలువాతో ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా సీనియర్ జర్నలిస్ట్ బైరబోయిన వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ సోషల్ మీడియా నియోజకవర్గ ఇన్‌చార్జి కందుకూరు లక్ష్మయ్య మాట్లాడారు.తెలంగాణ ఉద్యమం కోసం జరిగిన ఉద్యమంలో ఆనాడు జర్నలిస్టులుగా తమతో కలిసి ఉద్యమ నిర్వహించిన మందుల సామేలు ఎమ్మెల్యేగా గెలవడం హర్షించదగ్గ విషయమన్నారు..తన పాలనలో తుంగతుర్తి నియోజకవర్గం అన్ని రంగాలలో ముందుకు సాగాలనికోరారు.ఇందుకోసం తాము సంఘం ద్వారా పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు.

బంద్‌ను జయప్రదం చేయాలని కరపత్రం విడుదల



నవతెలంగాణ-ఆలేరుటౌను

కేంద్ర బీజేపీ కార్పొరేట్ మతతత్వ విధానాలను ప్రతిఘటిస్తూ, కేంద్ర ప్రభుత్వ వైఫల్యాలను చార్జిషీట్ ప్రకటిస్తూ, ఫిబ్రవరి 16న జరిగే దేశవ్యాప్త కార్మికుల సమ్మె గ్రామీణ భారత్ బంద్ ను జయప్రదం చేయాలని భారత కార్మిక సంఘాల సమైక్య (ఐఎఫ్‌టియు) జిల్లా అధ్యక్షులు గడ్డం నాగరాజ్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆలేరు మండల కేంద్రంలో సమ్మె కరపత్రం విడుదల చేశారు. కొలనుపాక శ్రామిక హమాలి వర్కర్ ఆధ్వర్యంలో సమ్మె కరపత్రాన్ని విడుదల చేసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ధారా బాస్కర్, నాయకులు వడ్డేపల్లి బాలరాజ్, ఎలగందుల సిద్దులు, ఎం సిద్దేశ్వర్, నమిల భాస్కర్, సోమరాజు, తేరాల జయంత్, భుజంగం పాల్గొన్నారు.

గ్రామ సమస్యలపై ఎమ్మెల్యేకు వినతి



నవతెలంగాణ-భువనగిరి రూరల్

మండల పరిధిలోని బస్వాపూర్ గ్రామంలో నెలకొన్న స్థానిక సమస్యలను పరిష్కరించాలంటూ భువనగిరి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు చిక్కుల వెంకటేశం ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వెంకటేశం మాట్లాడుతూ గ్రామంలో సిసి రోడ్ల నిర్మాణం, డ్రైనేజీ నిర్మాణం కోసం నిధులు కేటాయించాలని కోరినట్లు తెలిపారు. హన్మాపురం గ్రామం వద్ద విద్యుత్తు జంక్షన్ సమీపము నుండి బస్వాపూర్ వరకు బీటీ రోడ్డు, బస్వాపూర్ నుండి గంగసానిపల్లి వరకు బీటీ రోడ్డుగా ఏర్పాటు చేయాలని కోరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో భువనగిరి మండల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఎడ్ల శ్రీనివాస్, బస్వాపూర్ గ్రామ శాఖ అధ్యక్షులు మచ్చ పాండు, చీమల కొండూరు గ్రామ శాఖ అధ్యక్షులు చిన్నం శ్రీనివాస్, మైసయ్య, పోచమ్మ, గిరీష్ వెంకటేశంలు పాల్గొన్నారు.

సేవ చేయాలనే.. ఎంపీ స్థానానికి దరఖాస్తు

- నాన్నే నాకు ప్రేరణ
- యువ పారిశ్రామికవేత్త కుంభం కీర్తి రెడ్డి

నవతెలంగాణ-భువనగిరి రూరల్

దేశానికి సేవ చేయాలనే ఆలోచనతోనే గాంధీభవన్లో భువనగిరి పార్లమెంటు స్థానం కోసం దరఖాస్తు చేసుకున్నట్లు యువ పారిశ్రామికవేత్త కుంభం కీర్తి రెడ్డి తెలిపారు. తన తాతగారి నుంచి తన కుటుంబం ఏదోరకంగా ప్రజలను సేవ చేస్తూ ఉండేదని, తాతగారి బాటలో తన నాన్న గత 20 ఏండ్లుగా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించారని తెలిపారు. 15 ఏండ్లుగా రాజకీయాల కోసం ఎంతో కష్టపడ్డారని అన్నారు. తన నాన్న ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి



స్ఫూర్తితోనే ఆలోచనతో ఉన్నట్లు తెలిపారు. రాహుల్ గాంధీ ఆలోచన



మేరకు యువత రాజకీయాల్లోకి రావాలని అన్నారని అన్నారు. ఇటీవల కాలంలో సీఎం రేవంత్ రెడ్డి దావోస్ పర్యటనలో విజయం సాధించారని అన్నారు. దేశానికి యువత కొత్త ఆలోచన కొత్త వరవడిని సృష్టించేందుకు సీనియర్ల సలహాలు తీసుకొని, ముందుకు నడవనున్నట్లు తెలిపారు.

విద్యా, వైద్యం అందరికీ అందించాలనేదే నా లక్ష్యం..

ప్రతి పేదవారికి విద్య వైద్యం అందించాలని లక్ష్యంగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి రేషన్ కార్డుతో సంబంధం లేకుండా ఆరోగ్య బీమా 10 లక్షలకు పెట్టడం సంతోషకరమైన విషయం అన్నారు. బీబీనగర్లో ఎయిమ్స్‌లో పూర్తిస్థాయి వైద్య సేవలు అందించేందుకు అందించేందుకు కృషి చేస్తానని తెలిపారు.

పదవ తరగతి బాలికలకు అవగాహన అవసరం..

పదవ తరగతి నుంచి డిగ్రీ చేస్తున్న విద్యార్థులకు ప్రతి క్లాసులో ఒక మెంటర్‌ను ఏర్పాటు చేయాలని కోరారు. అమ్మాయిలు తమ తల్లిదండ్రులకు, గురువులకు చెప్పుకోలేని కొన్ని సమస్యలు ఉంటాయని, వాటిపై అవగాహన కల్పించాలన్నారు. పాఠశాలలలో మరుగుదొడ్లు, మూత్రశాలల సౌకర్యం కల్పించేందుకు ప్రత్యేక దృష్టి పెట్టనున్నట్లు తెలిపారు. సామాన్యులకు విద్య, వైద్యం పూర్తిస్థాయిలో అందుబాటులో రావడానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేయాలని, తద్వారా ప్రజలు ఆర్థిక అభివృద్ధి సాధిస్తారని, ఉన్నత విద్యను అభ్యసిస్తారని ఆమె అన్నారు. ఏరియా ఆసుపత్రిని అన్ని రకాల వైద్య సేవలు అందుబాటులో ఉండేలా కృషి చేస్తానని అన్నారు. మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు



అన్ని రంగాలలో అమలు చేయాలని, దేశ అభివృద్ధిలో యువత భాగస్వాములు అయ్యేందుకు, ప్రజల అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తామన్నారు.

ప్రముఖ సాహితీవేత్త కూరెళ్లకు ఘన సత్కారం



నవతెలంగాణ-రామన్నపేట

హైదరాబాదులోని శిల్పకళా వేదికలో మండలంలోని వెల్లంకి గ్రామానికి చెందిన ప్రముఖ కవి, సాహితివేత్త, రాష్ట్ర ప్రభుత్వ దాశరధి పురస్కార గ్రహీత, పద్మ శ్రీ గ్రహీత డాక్టర్ కూరెళ్ళ విఠలాచార్యను రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా డాక్టర్ కూరెళ్ళ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పద్మశ్రీ అవార్డు గ్రహీతలకు 25 లక్షల రూపాయల నగదు పారితోషకం ప్రకటించారని, ఆ నగదును కూడా పల్లెలో గ్రంథాలయ అభివృద్ధికి వినియోగిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి భట్టివిక్రమార్క, మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, జూపల్లి కృష్ణారావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డిలు పాల్గొని పద్మ విభూషణ్ అవార్డు గ్రహీతలు వెంకయ్య నాయుడు, సినీ నటుడు చిరంజీవితో పాటు పద్మశ్రీ అవార్డు గ్రహీతలు వేలు ఆనందాచారి, దాసరి కొండప్ప, ఉమా మహేశ్వరి, గడ్డం సమ్మయ్య, కేతావత్ సోమ్ లాల్ సన్మానించారు. డాక్టర్ కూరెల్ల విఠలాచార్య వెంట డాక్టర్ కూరెళ్ళ గ్రంథాలయం ట్రస్ట్ చైర్మన్ కూరెళ్ళ నరసింహ చారి, బోగోజు గోవర్ధనా చారి, నర్మదా గ్రంథాలయ నిర్వాకులు స్వామి తదితరులున్నారు.



మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

- సీఐటీయూ జిల్లా కోశాధికారి దోనూరు నర్సిరెడ్డి

నవతెలంగాణ-సంస్థాన్‌నారాయణపురం

మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలను పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా కోశాధికారి నర్సిరెడ్డి కోరారు. ఈ నెల 16న జరగనున్న దేశవ్యాప్త సమ్మెకు సహకరించాలని కోరుతూ సిఐటియు ఆధ్వర్యంలో మధ్యాహ్న భోజన కార్మికులు సోమవారం ఎంఈఓ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు భువనగిరి జిల్లా కోశాధికారి దోనూరు నర్సిరెడ్డి మాట్లాడుతూ మధ్యాహ్న భోజన కార్మికుల చేత కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వెట్టి చేయిస్తున్నాయన్నారు. కనీస వేతనం నెలకు రూ.26 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. మోడీ ప్రభుత్వం కారు చౌకగా అంబానీ ఆదానీలకు ప్రభుత్వ రంగ సంస్థలను అమ్మేస్తూ ప్రజలు కార్మిక వర్గం తిరగబడకుండా మత రాజకీయాలను నడుపుతూ దేశ సంపదను కొల్లగొడుతూ కార్పొరేషన్ కట్ట పెడుతున్నాయన్నారు. నరేంద్ర మోడీ మరొకసారి గెలిస్తే దేశంలో కార్మిక హక్కులు,పౌర హక్కులు ఏవి ఉండవన్నారు.16న జరగనున్న సమ్మెలో కార్మిక వర్గం పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎండి ఉస్మాన్ ,చింతకింది చంద్రమ్మ, భద్ర బోయిన చంద్రకళ, వలిగొండ ముత్తమ్మ పిన్నింటి అరుణ, మారయ్య పాల్గొన్నారు.

బీజేపీ ప్రజావ్యతిరేక విధానాలను ఎండగట్టండి

నవతెలంగాణ-ఆలేరు టౌన్



కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఆలంబిస్తున్న కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టాలని సీఐటీయూ జిల్లా నాయకులు మోరిగాడి రమేష్ అన్నారు. సోమవారం పట్టణంలో ఆయన మాట్లాడుతూ.. ఈనెల 16న గ్రామీణ భారత్ బంద్‌ను జయప్రదం చేయాలని, ఈ నెల 7న బుధవారం ఆలేర్ రైల్వే గేట్ దగ్గర ఉన్న టీఎన్జీవో భవనంలో అన్ని రంగాల కార్మిక సంఘాలచే జనరల్ బాడీ సమావేశం ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో శ్రీ సాయిరామ ఆటో యూనియన్ కార్యవర్గ సభ్యులు గడ్డమీది వెంకటేశు, భీమ గాని సాగర్, పంజాల మహేందర్, వెంకటేశు, నంద ఐలయ్య, జూకంటి ఉప్పలయ్య ,సుధాకర్ ,సత్యనారాయణ పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని వినతి

నవతెలంగాణ-చౌటుప్పల్

ఈ నెల 16న నిర్వహించనున్న సమ్మెను పురస్కరించుకొని మున్సిపల్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సోమవారం చౌటుప్పల్ మున్సిపల్ కార్యాలయ ఆవరణలో సీఐటీయు జిల్లా ఉపాధ్యక్షులు ఎమ్‌డి.పాషా ఆధ్వర్యంలో మున్సిపల్ కార్మికులు, సీఐటీయు నాయకులు మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజుకు వినతిపత్రం అందజేశారు. నూతన ప్రభుత్వమైనా కార్మికులకు కనీస వేతనం అమలుచేయాలని, ఈఎస్ఐ, పీఎఫ్, భీమా సౌకర్యం కల్పించాలని డిమాండ్‌చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు దండ అరుణ్‌కుమార్, బత్తుల దాసు, కొంతం శ్రీనివాస్‌రెడ్డి, కార్మికులు నర్సింహా, అన్నపూర్ణ, శ్రీలత, జ్యోతి, చంద్రయ్య యాదయ్య చంద్రమ్మ యాదమ్మ, లక్ష్మమ్మ పాల్గొన్నారు.

వ్యక్తి ఆత్మహత్య ?



నవతెలంగాణ-భువనగిరి రూరల్

ఒక వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడిన ఘటన మండల పరిధిలోని అనంతారం పరిధిలో సోమవారం తెల్లవారు జామున చోటుచేసుకుంది. కుటుంబీకులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. తెల్లవారుజామున భువనగిరి మండలం అనంతారం ఫ్లై ఓవర్ సమీపంలో ఒక వ్యక్తి పెట్రోల్‌తో ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ ఘటనలో అట్టి వ్యక్తి పూర్తిగా కాలిపోగా, అతని బండికి కూడా మంటలు అంటుకున్నాయి. స్థానికుల ద్వారా సమాచారం అందుకున్న భువనగిరి రూరల్ పోలీసులు వెంటనే సంఘటన స్థలానికి చేసుకొని మృతుని బైక్, చరవాణి ద్వారా అతడు కొమరంభీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్ నగర్‌కి చెందిన సూర నాగరాజు(39)గా గుర్తించారు. మృతుని సంభంధీకులకు పోలీసులు సమాచారం అందించారు. నాగరాజు తల్లిదండ్రులు ఇద్దరు మరణించారని, అనంతరం ఇతను డ్రైవర్‌గా హైదరాబాద్‌లో పనిచేసుకుంటూ జీవిస్తున్నాడని, గత 15 సంవత్సరాల నుండి నాగరాజు మధుమేహ వ్యాధితో భాదపడుతున్నట్లు మృతుడి సోదరుడు ములుకల సుభాష్ తెలిపాడు. నాగరాజు అనారోగ్య సమస్యలతో మనోవేధనకు గురై ఆత్మహత్యకు పాల్పడి ఉండొచ్చునని మృతుడి సోదరుడు ఇచ్చిన పిర్యాధు మేరకు భువనగిరి రూరల్ పోలీసులు కేసు నమోదు చేసుకొని పూర్తి సమగ్ర వివరాలకు కోసం దర్యాప్తు ముమ్మరం చేసినట్లు భువనగిరి గ్రామీణ ఎస్ఐ వి సంతోష్ కుమార్ తెలిపారు

రేపటి నుంచి గ్రామాల్లో స్పెషల్ శానిటేషన్ డ్రైవ్

- జిల్లా కలెక్టర్ హనుమంతు కె. జెండాగె



నవతెలంగాణ-భువనగిరిరూరల్

ఈ నెల 7 నుండి 15 వరకు గ్రామాలలో చేపట్టే ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలలో (స్పెషల్ శానిటేషన్ డ్రైవ్) ప్రజల అవసరాలు, గామాభివృద్ధి పనులను గుర్తించాలని, పెద్ద ఎత్తున పారిశుద్య పనులు నిర్వహించాలని జిల్లా కలెక్టరు హనుమంతు కే.జెండగే ప్రత్యేక అధికారులకు సూచించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయం సమావేశ మందిరంలో జరిగిన గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారుల శిక్షణా కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. గ్రామ పంచాయితీ ప్రత్యేక అధికారులకు పంచాయితీ రాజ్ చట్టం 2018, విధులు, బాధ్యత్యలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా శిక్షణ నిర్వహించారు. గ్రామ ప్రత్యేక అధికారులు ఈనెల 7 నుండి 15 తేదీ వరకు చేపట్టే స్పెషల్ శానిటేషన్ డ్రైవ్ కార్యక్రమంలో భాగంగా ప్రజల అవసరాలను, గ్రామాల అభివృద్ధి పనులను గుర్తించాలని, గ్రామాలు పరిశుభ్రంగా ఉండేలా పారిశుద్య కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. వేసవి ప్రారంభమవుతున్నందున ప్రతి ఇంటికి త్రాగునీరు అందేలా క్షేత్ర స్థాయిలో పర్యవేక్షించాలని, నీటి సరఫరాకు అంతరాయం కలుగకుండా పైప్ లైన్ లీకేజీలను అరికట్టాలని, అంతర్గత పనుల పట్ల శ్రద్ధ కనబరచాలని, ముఖ్యంగా ఓవర్ హెడ్ ట్యాంకులను నెలలో 1, 11, 21 తేదీలలో మూడు సార్లు శుభ్రం చేయించాలని, కొత్తగా నిర్మించుకున్న ఇండ్లకు త్రాగునీటి వసతి కల్పించాలని తెలిపారు. గ్రామాలలో ప్రోటోకాల్ నిబంధనలు పాటించేలా చూసుకోవాలని తెలిపారు. గ్రామ సభలలో తప్పనిసరిగా తీర్మాణాలు చేసిన అనంతరమే పనులు చేపట్టాలని, సంబంధిత శాఖల అధికారులందరూ గ్రామ సభలలో పాల్గొనేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. మౌళిక సదుపాయాల కల్పనతో పాటు గ్రామాలలోని యువతను అభివృద్ధి పనులలో భాగస్వామ్యం చేయాలని సూచించారు. పంచాయితీ రాజ్ చట్టంలో సూచించిన విధంగా క్షేత్రస్థాయిలో బాధ్యతాయుతంగా పనులు నిర్వహించాలని, గ్రామ పంచాయితీ సెక్రటరీ, సిబ్బంది సమన్వయంతో ప్రజల అవసరాలను తీర్చాలని, గ్రామాభివృద్ధికి కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జి.వీరారెడ్డి జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి నాగిరెడ్డి, జిల్లా పరిషత్ సిఇఓ కృష్ణారెడ్డి, డివిజనల్ పంచాయితీ అధికారులు, మండల అభివృద్ధి అధికారులు, మండల పంచాయితీ అధికారులు, గ్రామ పంచాయితీల ప్రత్యేక అధికారులు పాల్గొన్నారు.

జీవితంలో ఎదుర్కొన్న కష్టాలే సేవా గుణాన్ని అలవర్చాయి

- ప్రముఖ వ్యాపారవేత్త, ట్రస్ట్ చైర్మెన్ కూనూరు సాయికుమార్ గౌడ్

నవతెలంగాణ-రామన్నపేట

చిన్నప్పటినుండి తాను ఎన్నో కష్టాలు, బాధలు ఎదుర్కొన్నానని ఆ కష్టాలు, బాధలే తనని సేవా కార్యక్రమాలపై దృష్టి మళ్లించేలా చేశాయని, మండలంలోని బోగారం గ్రామానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త, శ్రీ సాయి గోపాల సామాజిక సేవ ట్రస్ట్ చైర్మన్ కూనూరు సాయికుమార్ గౌడ్ తెలిపారు. సోమవారం మండల కేంద్రంలో ఆయన ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. గత పది సంవత్సరాలుగా ఆపదలో, కష్టాల్లో ఉన్న అనేక మందికి అనేక రకాలుగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నానని ఆయన తెలిపారు. సేవా కార్యక్రమాలను ముమ్మరం చేయడానికి కొంతమంది సన్నిహిత మిత్రుల సలహా మేరకు శ్రీ సాయి గోపాల సేవా ట్రస్టును ఏర్పాటు చేస్తున్నానని, దాని ఆధ్వర్యంలోని సేవా కార్యక్రమాలను ముమ్మరంగా కొనసాగించినట్లు ఆయన తెలిపారు. తన చిన్నతనమంతా పేదరికంలోనే గడిచిందని, కష్టాల్లో ఉన్న సమయంలో కొందరి ద్వారా సహాయం పొందానని ఆయన తెలిపారు. అప్పుడే మనసులో తాను కూడా కష్టాల్లో ఉన్నవారికి సహాయం చేయాలని నిర్ణయించుకున్నానని ఆయన తెలిపారు. ఆ మొత్తాన్ని హుండీలో వేయడము చేయడం కన్నా నేరుగా సహాయం చేయడం ద్వారా కలిగే సంతృప్తి అంతా ఇంతా కాదని ఆయన అన్నారు. పెళ్లిళ్ల ఇతర శుభకార్యాలకు వెళ్ళినప్పుడు పెట్టే కట్నాలకన్న హాస్పిటల్లో



స్ట్రెక్చర్ పై, బెడ్ పై చికిత్స పొందుతున్న వారికి డబ్బుల కవర్ చేతులు పెట్టి పరామర్శించడం ద్వారా మనోధైర్యం పెరిగి త్వరగా కోలుకుంటారని, ఆపదలో ఉన్న వారిని ఆదుకున్నామని సంతృప్తి కలుగుతుందని ఆయన తెలిపారు. రానున్న రోజుల్లో ప్రజలు ఎలా కోరుకుంటే అలా సేవ చేయడానికి సిద్ధంగా ఉంటానన్నారు.

సాయి కుమార్ గౌడ్‌కు సన్మానం

మండలంలోని బోగారం గ్రామానికి చెందిన పలువురు యువకులు మండల కేంద్రంలోని విశ్రాంతి భవనంలో సోమవారం సాయికుమార్ గౌడ్‌ను శాలువాతో సత్కరించి, ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా శీను, ఎస్కే మోహిన్, రాపోలు శ్రీకాంత్, కడారి అభి, నేరటి స్వామి, రాపోల్ నాగరాజు, బిఎస్ యాదవ్, బైకానీ మల్లేష్, మేడి స్వామి, కొక్కుల శంకర్, మేడి నరేష్, జిల్లా శీను, మేడి స్వామి, కే.రవి, కడారి లక్ష్మణ్, రాజు ఉన్నారు.

ప్రజాస్వామ్యంలో ప్రజల తీర్పే అంతిమం

- మాజీ ఉప ముఖ్యమంత్రి, ఎమ్మెల్యే కడియం శ్రీహరి



నవతెలంగాణ-యాదగిరిగుట్ట

ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రజల తీర్పు శిరసా వహిస్తామని, తెలంగాణకు బీఆర్ఎస్ పార్టీ మాత్రమే శ్రీ రామ రక్ష అని మాజీ ఉప ముఖ్యమంత్రి, ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. సోమవారం పట్టణంలోని శ్రీలక్ష్మిగార్డెన్‌లో ఆలేరు నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశం మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కాంగ్రెస్, బీజేపీలు ఎంపి సీట్లు గెలిస్తే పార్లమెంట్ లో వాళ్ల పార్టీల గురించి పని చేస్తారని, బీఆర్ఎస్ పార్టీ ఎంపి సీట్లు గెలిస్తే గొంతెత్తి తెలంగాణ గురించి మాట్లాడతరన్నారు. ఇప్పటికే 17 పార్లమెంట్ నియోజకవర్గంల సమావేశంలు తెలంగాణ భవన్ లో నిర్వహించుకున్నామని గతంలో కెసిఆర్ నాయకత్వంలో తెలంగాణ ప్రజలకు కావలసిన అనేక అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలు చేపట్టాము అన్నారు. మాజీ ఎమ్మెల్యే మాజీ ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి మాట్లాడుతూ అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వానికి అహంకార పూరితంగా వ్యవహరిస్తుందని అన్నారు. కాంగ్రెస్ నాయకులు నోరు తెరిస్తే అబద్ధం మాట్లాడుతున్నారన్నారు. కాంగ్రెస్ మంత్రులు ఎక్కడ కూడా ప్రోటోకాల్ పాటించడం లేదని, బీఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులను అవమానిస్తున్నారని తెలిపారు. టిఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులకు ఎక్కడ అవమానం జరిగిన వెంటనే మెరుపు వేగంతో కార్యకర్తలు ఒక్కదాటిపైకి వచ్చి ఖండించాలని సూచించారు. ఈ సమావేశం లో డిసిసిబి చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి, మాజీ బూడిద భిక్షమయ్య గౌడ్, జెడ్పీ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి, జెడ్ పి వైస్ చైర్మన్ బీకు నాయక్, విద్యార్థి రాష్ట్ర నాయకులు తుంగ బాలు, సుధగాని ఫౌండేషన్ చైర్మన్ సుధగాని హరిశంకర్ గౌడ్, జిల్లా అధ్యక్షులు కంచర్ల రామకృష్ణారెడ్డి రెడ్డి, మాజీ ఎంపీపీ పల్లేపాటి సత్యనారాయణ, మండల పార్టీ అధ్యక్షులు కర్రే వెంకటయ్య, యాదగిరి గుట్ట పట్టణ సెక్రెటరీ జనరల్ పాపట్ల నరహరి, కళ్లెం జ్యోతి సంపత్, మాజీ ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ గడ్డమీధీ రవీందర్ గౌడ్, ఆలేరు మున్సిపల్ చైర్మన్ శంకర్, డిసిసిబి డైరెక్టర్ మొగిలిపాక రామచందర్, కొండం అశోక్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కడియం శ్రీహరికి ఘన సన్మానం

నవతెలంగాణ-ఆలేరుటౌను

మాజీ ఉప ముఖ్యమంత్రి స్టేషన్ ఘన్పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరిని యాదగిరిగుట్టలో జరిగిన నియోజకవర్గస్థాయి సన్నాహక సమావేశంలో సోమవారం సుధాగాని ఫౌండేషన్ చైర్మన్, టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సుదగాని హరి శంకర్ గౌడ్, మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీతతో కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు. రానున్న పార్లమెంట్ ఎన్నికలలో తీసుకోవాల్సిన అంశాలపై చర్చించారు.

దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి

- సీఐటీయూ జిల్లా అధ్యక్షులు దాసరి పాండు



నవతెలంగాణ-భువనగిరి

ఈనెల 16వ తేదీన జరుగు దేశ వ్యాప్త సమ్మెలో అంగన్వాడీ టీచర్లు ఆయాలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు దాసరి పాండు అన్నారు. సోమవారం భువనగిరిలోని సుందరయ్య భవనంలో అంగనవాడి టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా కమిటీ సమావేశం అంగన్వాడీ టీచర్స్, హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు బూరుగు స్వప్న అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా దాసరి పాండు మాట్లాడుతూ పదేండ్లయినా అంగన్వాడీ ఉద్యోగుల సమస్యలు పరిష్కారం చేయలేదన్నారు. అంగన్వాడీ ఉద్యోగుల పర్మినెంట్ చేయాలని కనీస వేతనాలు పీఎఫ్ ఈఎస్ఐ ఉద్యోగ భద్రత సుప్రీంకోర్టు తీర్పు ప్రకారంగా గ్రాడ్యుటీ చెల్లింపు తదితర సమస్యలు పరిష్కారం చేయకుండా నిర్లక్ష్యంగా ఉన్నదన్నారు. ఈ విధానాలకు వ్యతిరేకంగా జరుగుతున్న దేశవ్యాప్త సమ్మెలో టీచర్లు ఆయాలు ప్రజలు కార్మిక వర్గం అధిక సంఖ్యలో పాల్గొని పాల్గొనాలని వారు అన్నారు ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లాసహాయ కార్యదర్శి మాయ కృష్ణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి సి హెచ్ రమా కుమారి నాయకులు రుక్మిణి, భాగ్య, పద్మ, అంజమ్మ, ప్రమీల, సోమేశ్వరి, మంజుల, ప్రమిళ, జంగమ్మ సరిత, మహేశ్వరి, కల్యాణి, లక్ష్మి పాల్గొన్నారు

రామన్నపేట:



కేంద్ర బీజేపీ ప్రభుత్వం విధానాలను వ్యతిరేకిస్తూ దేశ వ్యాప్త కార్మిక సమ్మె, గ్రామీణ బంద్ ను జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మేక అశోక్ రెడ్డి కోరారు. స్థానిక చెర్క కే.జే భవన్ లో సోమవారం కార్మిక సమ్మె గ్రామీణ బంద్ వాల్ పోస్టర్ ను ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ కేంద్రప్రభుత్వం అధికారంలోకి వచ్చి 10 సంవత్సరాలు గడుస్తున్నా రైతాంగ, కార్మిక, ప్రజా సమస్యలు పరిష్కరించడంలో పూర్తిగా విఫలమయ్యారని వారి ఆరోపించారు. భారత్ వెలిగి పోతుంది, అచ్చేదిన్ ఆయేగా, విశ్వ గూరూ, మేకిన్ ఇండియా అంటూ మోసపూరిత నినాదాలిచ్చినా ఏమీ ఒరగలేదన్నారు. ప్రతీ సం. రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చి నేడు ఉద్యోగ కల్పనలో పూర్తి వైఫల్యం చెందారని విమర్శించారు. నిరుద్యోగం గత 50 సంవత్సరాల గరిష్ట స్థాయికి చేరిందన్నారు. శ్రామికుల నిజవేతనాలు 20 శాతం తగ్గి పోయాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ పరిస్థితుల్లో బిజెపి ప్రభుత్వం అవలంబించే కార్మిక, రైతాంగ, ప్రజా వ్యతిరేక విధానాలు మతతత్వ ధోరణులకు నిరసనగా ఈనెల 16న నిర్వహిస్తున్న దేశ వ్యాప్త కార్మికుల సమ్మె-గ్రామీణ భారత్ బంద్లో రైతులు, కార్మికులు, కూలీలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిబిటియు మండల కన్వీనర్ గొరిగె సోములు, జిల్లా కమిటి సభ్యులు బొడ్డుపల్లి వెంకటేశం, గ్రామ పంచాయతీ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు బందెల భిక్షం, నకిరేకంటి రాము, వంగాల మారయ్య, భూడిద భిక్షం, దండిగ అంజయ్య తదితరులు ఉన్నారు.

రవాణా శాఖ ఉద్యోగుల సంఘం యాదాద్రి జోన్ అధ్యక్షునిగా సుదర్శన్



నవతెలంగాణ-భువనగిరి రూరల్

తెలంగాణ రాష్ట్ర రవాణా శాఖ ఉద్యోగుల సంఘం యాదాద్రి జోన్ అధ్యక్షులుగా కే సుదర్శన్ ఎన్నికయ్యారు. సోమవారం హైదరాబాదులో తెలంగాణ రాష్ట్ర రవాణా శాఖ జనరల్ బాడీ సమావేశం నిర్వహించగా తెలంగాణ రాష్ట్ర రవాణా శాఖ డిపార్ట్మెంట్ ఎంప్లాయిస్ అసోసియేషన్ హైదరాబాద్ అధ్వర్యములోని 33 జిల్లాలు, ఎస్‌టిఏలతో కూడిన రవాణా శాఖలోని అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్లు, సీనియర్ అసిస్టెంట్లు, జూనియర్ అసిస్టెంట్లలతో అసోసియేషన్‌ను ఏర్పాటు చేయాలని జనరల్ బాడీ ఏకగ్రీవంగా తీర్మాణించినట్లు తెలిపారు.

గ్రామాభివృద్ధిలో సర్పంచ్ పాత్ర కీలకం

నవతెలంగాణ-బొమ్మలరామారం



గ్రామ అభివృద్ధిలో సర్పంచ్ పాత్ర కీలకమని సోలిపేట గ్రామస్తులు అన్నారు. మండలంలోని సోలిపేట గ్రామంలో సర్పంచ్, ఉప సర్పంచ్ వార్డు సభ్యుల పదవివిరమణ కార్యక్రమం నిర్వహించి గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సర్పంచ్ నవీన్ గౌడ్ మాట్లాడుతూ.. గతంలో కంటే ఎక్కువ అభివృధి పనులు చేయడం జరిగిందని భవిష్యత్తులో గ్రామం మరింత అభివృద్ధి చెందాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు వార్డు సభ్యులు గ్రామ సిబ్బంది యువకులు పాల్గొన్నారు.

ఉరేసుకుని యువకుడు ఆత్మహత్య



నవతెలంగాణ-వలిగొండరూరల్

ఉరేసుకుని యువకుడు బలవన్మరణం చెందిన ఘటన మండలంలోని వెల్వర్తి గ్రామంలో సోమవారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం పసల సతీష్ కుమార్ (24)అను యువకుడు ఆదివారం రాత్రి తన వ్యవసాయ బావి వద్దకు వెళ్లి ఉదయం వరకు తిరిగి రాకపోవడంతో మృతుని తండ్రి బాలస్వామి ఉదయం బావివద్దకు వెళ్లి చూడగా చెట్టుకు ఉరివేసుకొని వేలాడుతూ మృతిచెంది ఉన్నాడు. వెంటనే గ్రామస్థులకు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో వారు ఘటనా స్థలానికి వెళ్లి శవ పంచనామా నిర్వహించి పోస్టుమార్టరం నిమిత్తం మృతదేహాన్ని రామన్నపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతుని భార్య భాగ్యరేఖ ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై మహేందర్ లాల్ తెలిపారు.

సీఎం రేవంత్‌రెడ్డి బహిరంగ క్షమాపణ చెప్పాలి

- సీఎం దిష్టిబొమ్మను దహనం చేసిన బీఆర్‌ఎస్ నాయకులు

నవతెలంగాణ-సూర్యాపేట

మాజీ సీఎం కేసీఆర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వెంటనే బహిరంగ క్షమాపణ చెప్పాలని బీఆర్‌ఎస్ రాష్ట్ర కార్యదర్శి వై .వెంకటేశ్వర్లు, జిల్లా నాయకులు నిమ్మల శ్రీనివాస్‌గౌడ్, మున్సిపల్ వైస్‌చైర్మెన్ పుట్ట కిషోర్ డిమాండ్ చేశారు. కేసీఆర్ పై చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా సోమవారం స్థానిక తెలంగాణ తల్లి విగ్రహం దగ్గర సీఎం దిష్టి బొమ్మను దహనం చేసి మాట్లాడారు.ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పొగరుబోతు తనంతో వీధిరౌడీల కేసీఆర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేయడం పట్ల యావత్ తెలంగాణ సిగ్గుపడుతుందన్నారు.నేడు కోట్ల టన్నుల ధాన్యం కేసీఆర్ కృషితో సాధ్యమైందన్నారు.కాళేశ్వరం రూపుదిద్దుకొని లక్షలాది ఎకరాలు సాగు అయిందనే విషయాన్ని మరువొద్దన్నారు.ఇప్పటివరకు రైతుబంధు రైతులకు ఇవ్వలేదన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు సవరాల సత్యనారాయణ, బూర బాలసైదులు, లవకుశ, కక్కిరేణి నాగయ్యగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ చైర్మెన్‌కు సమ్మె నోటీసు అందజేత

నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్



చౌటుప్పల్ మున్సిపల్ కార్మికులు ఈనెల 16న జరిగే సమ్మెను జయప్రదం చేయాలని మున్సిపల్ చైర్మెన్ వెన్ రెడ్డి రాజుకు సోమవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కార్మికులు తమకు ఉన్నటువంటి సమస్యలను చైర్మెన్‌తో విన్నవించారు. ఈ సందర్భంగా సీఐటీయు జిల్లా ఉపాధ్యక్షులు ఎండి పాషా మాట్లాడారు. ఇకనైనా నూతన ప్రభుత్వం కనీస వేతనం అమలు చేసి ఈఎస్ఐ,పిఎఫ్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మెన్ బత్తుల శ్రీశైలం గౌడ్ కౌన్సిలర్ గోపగోని లక్ష్మణ్ గౌడ్ సిపీఎం పట్టణ మాజీ కార్యదర్శి దండ అరుణ్ కుమార్ సీఐటియు జిల్లా కమిటీ సభ్యులు బత్తుల దాసు, కొంతం శ్రీనివాస్ రెడ్డి, నరసింహ, అన్నపూర్ణ, శ్రీలత, జ్యోతి పాల్గొన్నారు.

నల్లగొండ మున్సిపల్ చైర్మెన్‌గా బుర్రి శ్రీనివాస్ రెడ్డి

- మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి సమక్షంలో ఏకగ్రీవ ఎన్నిక

నవతెలంగాణ-నల్గొండటౌన్



తెలంగాణ రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సమక్షంలో సోమవారం జిల్లా కేంద్రంలోని మున్సిపల్ సమావేశం మందిరంలో మున్సిపల్ చైర్మన్ ఎన్నిక జరిగింది.నల్గొండ మున్సిపల్ చైర్మన్ గా కాంగ్రెస్ సీనియర్ నేత ఫ్లోర్ లీడర్ 38 వ వార్డు కౌన్సెలర్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.జనవరి 8 న బీఆర్ఎస్ మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి పై కాంగ్రెస్ అవిశ్వాసం నెగ్గడంతో చైర్మన్ పీఠాన్ని బి ఆర్ఎస్ కోల్పోయింది. బుర్రి శ్రీనివాస్ రెడ్డిని చైర్మన్ గా కాంగ్రెస్ మెజారిటీ కౌన్సిలర్లు ఎన్నుకున్నారు. ఉమ్మడి నల్గొండ జిల్లాలో మొట్ట మొదటగా అవిశ్వాస తీర్మానంతో నల్గొండ మున్సిపల్ చైర్మన్ పీఠాన్ని కాంగ్రెస్ కైవసం చేసుకుంది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్బ గోని రమేష్ గౌడ్, నల్గొండ ఆర్డీవో, ఇంచార్జ్ కమిషనర్ రవి, కాంగ్రెస్ బిజెపి కౌన్సిలర్లు, పాల్గొన్నారు. చైర్మన్గా ఎన్నికైన బుర్రి శ్రీనివాస్ రెడ్డిని కౌన్సిలర్లు, వివిధ శాఖల అధికారులు పూలమాలలు, శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

సహకరించినందుకు కృతజ్ఞతలు : బుర్రి శ్రీనివాస్ రెడ్డి

నల్లగొండ మున్సిపల్ చైర్మన్ ఎన్నికల్లో సహకరించి ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు కౌన్సిలర్లకు ధన్యవాదాలు తెలియ చేశారు. నాకు చైర్మన్ పదవి అవకాశం ఇచ్చి సీట్లో కూర్చోబెట్టిన మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డికి, పదవికి సహకరించిన పట్టణ అధ్యక్షులు గుమ్మల మోహన్ రెడ్డి, జెడ్పిటిసి వంగూరి లక్ష్మయ్య, తిప్పర్తి జడ్పిటిసి పాశం రామ్ రెడ్డి లకు ప్రత్యేక ధన్యవాదాలుతెలుపుతున్నానని అన్నారు. పట్టణ ప్రజలకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా మెరుగైన పాలన అందిస్తానని తెలిపారు.

ఏబీసీడీ వర్గీకరణకు కాంగ్రెస్ పూర్తి మద్దతు

నవతెలంగాణ-తిరుమలగిరి



ఎస్సీ ఏబీసీడీ వర్గీకరణకు కాంగ్రెస్ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పూర్తి సహకారాన్ని అందిస్తున్నారని తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు అన్నారు. సోమవారం తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. 30ఏండ్లుగా ఉమ్మడి రాష్ట్రంలో ఏబీసీడీ వర్గీకరణ కోసం ఎన్నో ఉద్యమాలు జరిగిన నాటి పాలకులు రకరకాలుగా హామీలు ఇచ్చి మాదిగలను మోసం చేశారని ఆరోపించారు..కొన్ని రాజకీయ పార్టీల వారు వర్గీకరణలో జాప్యం చేస్తూ మాల మాదిగల వద్ద వైరుధ్యాన్ని పెంపొందించారని తెలిపారు.నేడు కాంగ్రెస్ ప్రభుత్వంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని మాదిగల ఏబీసీడీ వర్గీకరణకు మద్దతు ఇవ్వాలని తాము కోరగా అందుకు ముఖ్యమంత్రి స్పందించారని తెలిపారు.రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ నాయకత్వంలో తాము , నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం, మానకొండూరు ఎమ్మెల్యే సత్యనారాయణ, ధర్మపురి ఎమ్మెల్యే లక్ష్మణ్‌కుమార్‌లతో పాటు సుప్రీంకోర్టు అడ్వకేట్ జనరల్‌తో వర్గీకరణ విషయమై చర్చించామని తెలిపారు.ఈ విషయమై సుప్రీంకోర్టులో విచారణ జరుగుతున్నందున రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి దామోదర నరసింహ నేతృత్వంలో ఢిల్లీకి వెళ్లి సుప్రీంకోర్టు అడ్వకేట్ జనరల్ కలిసి వర్గీకరణకు పూర్తి మద్దతు ప్రకటించాలని సీఎం ఆదేశించారని చెప్పారు.ముఖ్యమంత్రి ఆదేశానుసారం తనతోపాటు నకిరేకల్ ఎమ్మెల్యే మానకొండూరు ఎమ్మెల్యే దామోదర రాజనర్సింహ కలిసి అడ్వకేట్ జనరల్‌తో చర్చించామని తెలిపారు.వర్గీకరణ చేస్తే మాదిగలతో పాటు మాలలకు వారి ఉపకులాలకు న్యాయం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు చెవిటి వెంకన్నయాదవ్, మండల అధ్యక్షులు ఎల్సోజు నరేష్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు పేరాల వీరేష్, నియోజకవర్గ ప్రెస్ ఇన్‌చార్జి కందుకూరి లక్ష్మయ్య, నాయకులు సుంకరిజనార్ధన్, మూల అశోక్‌రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ జుమ్మిలాల్, కౌన్సిలర్లు బత్తుల శ్రీను, గిలకత్తుల ప్రియలత రాముగౌడ్ పాల్గొన్నారు.

16న సమ్మె జయప్రదం చేయండి

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్



కేంద్ర ప్రభుత్వ కార్మిక ప్రజా రైతు వ్యతిరేక విధానాలకు నిరసనగా ఫిబ్రవరి 16న జరుగుతున్న కార్మికుల సమ్మె గ్రామీణ భారత్ బంద్ ను జయప్రదం చేయాలని తెలంగాణ ఆల్ హమాలీ వర్కర్స్ ఫెడరేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య పిలుపునిచ్చారు. సోమవారం నల్లగొండ పట్టణ ట్రాన్స్పోర్ట్ హమాలి వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఎన్ టి సి ట్రాన్స్పోర్ట్ ప్రోప్రైటర్ నల్లగొండ అశోక్ కు సమ్మె నోటీసు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సత్తయ్య మాట్లాడుతూ కార్మికులు పోరాడి సాధించుకున్న చట్టాలను మార్పు చేసి కార్పొరేట్లకు అనుకూలంగా చేస్తున్న బిజెపి కేంద్ర ప్రభుత్వ విధానాలపై ఫిబ్రవరి 16న జరుగుతున్న సమ్మె అని అన్నారు. ఈ సమ్మెలో కార్మికులు రైతులు వ్యవసాయ కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో హమాలీలు పజ్జూరి అంజయ్య, వెంకటేశం, మల్లేశం, యాదయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఐకేపీ వీవోఏలకు ఇచ్చిన హామీల అమలు చేయాలి

- 16న దేశవ్యాప్త సమ్మెకు వివో ఏలు సిద్ధం కావాలి

నవతెలంగాణ-నల్లగొండటౌన్



కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సందర్భంగా ఐకేపీ వీవోఏ ఉద్యోగులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలనిఐకేపీ వీవోఏ ఉద్యోగుల సంఘం జిల్లా గౌరవాధ్యక్షులు సిహెచ్ .లక్ష్మీనారాయణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం సమావేశం స్థానిక దొడ్డి కొమరయ్య భవన్లో కే శరత్ అధ్యక్షతన నిర్వహించిన ఆసంఘం సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వ హయంలో తమ హక్కుల కోసం ఐకెపిఓఏలు పోరాడుతుంటే ఇప్పుడు అధికారంలో ఉన్న ముఖ్యమంత్రి నుండి మంత్రుల వరకు వారి ఉద్యమానికి మద్దతి ఇచ్చి న్యాయమైందని అన్నారు. అధికారంలోకి వస్తే కనీస వేతనాలు ఇస్తామని సెర్ప్ ఉద్యోగులుగా గుర్తింపు ఇతర సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్న హామీని కాంగ్రెస్ పార్టీ నిలబెట్టుకోవాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్పొరేట్ మతోన్మాద నయా ఉదారవద విధానాలపై 11 కేంద్ర కార్మిక సంఘాలు రైతు వ్యవసాయ కార్మిక సంఘాలు దేశవ్యాప్తంగా చేస్తున్న కార్మికుల సమ్మె గ్రామీణ భారత్ బంద్ లో ఐకెపి వి ఓఏలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి చిలుముల దుర్గయ్య,జిల్లా నాయకులు వై.పాపయ్య, మంత్రాల మంగమ్మ,రేణుక వై కోటిరెడ్డి, బి నాగమణి, సిహెచ్ రేణుక, కే చంద్రకళ, పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజన పథకం కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

పెండింగ్ బిల్లులు, వేతనాలు వెంటనే చెల్లించాలి

నవతెలంగాణ-నల్లగొండటౌన్



మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలని పెండింగ్లో ఉన్న బిల్లులు వెంటనే విడుదల చేసి కార్మికుల నాదుకోవాలని మధ్యాహ్న భోజన పథకం కార్మికుల యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి పోలే సత్యనారాయణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం జిల్లా విద్యాధికారి కార్యాలయం ముందు తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం కార్మికులు ధర్నా నిర్వహించారు. అసిస్టెంట్ విద్యాధికారి కి వినతి పత్రంఅందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మధ్యాహ్న భోజన కార్మికులకు సుమారుగా ఐదు ఆరు నెలల నుంచి బిల్లులు మరియు వేతనాలు, సుమారు 9 నెలల గుడ్ల బిల్లులు పెండింగ్లో ఉన్నాయని వాటిని వెంటనే విడుదల చేసి కార్మికులను ఆదుకోవాలని అన్నారు. బిల్లులు రాక అప్పులు తెచ్చిన దగ్గర వడ్డీలు కట్టలేక కార్మికులు అర్థాలతో అలమటిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మధ్యాహ్న భోజన కార్మికులు 23 సంవత్సరాల నుండి శ్రమదోపిడికి గురవుతున్నారని వారిని కార్మికులుగా గుర్తించి కనీస వేతనం 26 వేల రూపాయలు అమలు చేయాలని, ప్రభుత్వం గుర్తింపు కార్డులను, ప్రొసీడింగ్ ఆర్డర్స్‌ఇవ్వాలని పేర్కొన్నారు. 16వ తేదీన మధ్యాహ్న భోజన కార్మికులందరూ గ్రామీణ భారత్ బంద్ లో పాల్గొంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా అధ్యక్షులు ఎస్.కె కరీమున్నీసా, ఉపాధ్యక్షులు పోలగాని యాదమ్మ, నీరుడు రాజ్యలక్ష్మి, మేడి హంస సహాయ కార్యదర్శి అల్లి అనురాధ, కోలేటి ముత్తమ్మ జిల్లా నాయకులు మారపాక లక్ష్మమ్మ, చామకూర రాములమ్మ, సంగీత, విజయ, ప్రమీల, నరసమ్మ, నీలమ్మ, రేణుక, యాదమ్మ, సైదమ్మ ,సూరమ్మ సంతోష, వెంకటమ్మ, స్వరాజ్యం, అలివేలు, శంకరమ్మ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

- ఎడమ చంద్రారెడ్డి స్మారక ఫౌండేషన్ చైర్మెన్ మట్టిపల్లి సైదులు

నవతెలంగాణ-మోతె



విద్యార్థిని, విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఎడమ చంద్రారెడ్డి స్మారక ఫౌండేషన్ చైర్మెన్ మట్టిపల్లి సైదులు అన్నారు. సోమవారం ఆన్ రూట్ యాప్ నిర్వాహకులు ఎన్నారై సురకంటి ఉదయ్ సహకారంతో ఎడమ చంద్రారెడ్డి వర్ధంతి సందర్భంగా రూ.16 వేల విలువ గల ఫ్యాట్స్, పెన్సిల్, నోట్ బుక్స్, స్కేల్, చాక్‌మార్కులు, ఎలేజర్లు 80 మంది10వ తరగతి విద్యార్థులకు మోతే హైస్కూల్, కస్తూరిబా హైస్కూల్‌లోని విద్యార్థిని,విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోతే గ్రామానికి చెందిన ఎడమ చంద్రారెడ్డి సమ సమాజ స్థాపన కోసం ఎంతో కృషి చేశారన్నారు. ప్రజలందరికీ విద్యా, వైద్యం, ఉపాధి దొరికినప్పుడే దేశం అభివృద్ధి అవుతుందని, అందరూ చదువుకుంటే ఆర్థిక అసమానతలు అంతరించి నూతన సమాజం నిర్మాణం అవుతుందని34 ఏండ్ల కిందటే ఎడమ చంద్రారెడ్డి చెప్పారని తెలిపారు.ఆయన ఆశయాన్ని నెరవేర్చు ఎందుకు ఎన్నారై సురకంటి ఉదయ్ ముందుకు రావడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో కస్తూర్బాస్కూల్ ఎస్ఓ ధనలక్ష్మి, జిల్లా పరిషత్ ఉపాధ్యాయులు శోభారాణి, ఎడమ చంద్రారెడ్డి స్మారక ఫౌండేషన్ సభ్యులు గుంటగాని యేసు, దోసపాటి శ్రీనివాస్, జంపాల స్వరాజ్యం, దోసపాటి చిన్న శ్రీను, సుందరి, ఆన్‌రూట్ యాప్ తెలంగాణ ఇన్‌చార్జి బి. నాగలక్ష్మి, ఆన్ రూట్ యాప్ ఆంధ్రప్రదేశ్ ఇన్‌చార్జి ఎస్. భవాని తదితరులు పాల్గొన్నారు.

జిల్లాలో నెల రోజులపాటు 30(ఎ) పోలీసు యాక్ట్ అమలు

- ఎస్పీ చందనా దీప్తి

నవతెలంగాణ-నల్గొండటౌన్

జిల్లాలో శాంతి భద్రతలను దృష్టిలో వుంచుకొని నెల రోజుల పాటు జిల్లా వ్యాప్తంగా , 30(ఎ) పోలీసు యాక్ట్-1861 అమలులో ఉంటుందని జిల్లా యస్.పి చందనా దీప్తి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. కావున పోలీసు అధికారుల ముందస్తు అనుమతి లేనిది జిల్లా ప్రజలు, ప్రజా ప్రతినిధులు ధర్నాలు, రాస్తారోకోలు, నిరసనలు, ర్యాలీలు, పబ్లిక్ మీటింగ్ లు, సభలు, సమావేశాలు నిర్వహించరాదని, శాంతి భద్రతలకు భంగం కలిగే విధంగా, ప్రజా ధనానికి నష్టం కల్గించే, చట్ట వ్యతిరేక కార్యకలాపాలు చేపట్టకూడదన్నారు. జిల్లా ప్రజలు, ప్రజా ప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు ఇట్టి విషయంలో పోలీసు వారికి సహకరించవలసిందిగా సూచించారు. అనుమతి లేకుండా పై చర్యలకు పాల్పడితే సంబంధిత వ్యక్తులపై చట్టరిత్య కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

మునుగోడు నియోజకవర్గ అధ్యక్షునిగా సామ్రాట్ కిరణ్

నవతెలంగాణ-చండూర్

బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఆదేశాల మేరకు బీఎస్పీ పార్టీ నల్లగొండ జిల్లా అధ్యక్షులు ఏకుల రాజరావు ఓ ప్రకటన ద్వారా మండలంలోని గుండ్రపల్లి గ్రామానికి చెందిన సామ్రాట్ కిరణ్ బహుజన్ సమాజ్ పార్టీ మునుగోడు నియోజకవర్గ అధ్యక్షులుగా నూతనంగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా సామ్రాట్ కిరణ్‌కి, రాష్ట్ర జిల్లా నాయకులు కార్యకర్తలు అభిమానులు హార్దిక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన మునుగోడు నియోజకవర్గ అధ్యక్షులు సామ్రాట్ కిరణ్ మాట్లాడుతూ నా ఎన్నికకు సహకరించిన పార్టీ అధ్యక్షులు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌కి కృతజ్ఞతలు తెలిపారు. బహుజన రాజ్యం వచ్చేవరకు మడమ తిప్పను మాట తప్పను, బహుజనుల అభివృద్ధి కొరకు నిరంతరం పనిచేస్తానని తెలిపారు.

దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి

నవతెలంగాణ-భూదాన్‌పోచంపల్లి



ఫిబ్రవరి 16న దేశవ్యాప్త కార్మికు లసమ్మె గ్రామీణ భారత్ బంద్‌ను జయప్రదం చేయాలని సీఐటీయూ మండల కన్వీనర్ మంచాల మధు పిలుపునిచ్చారు. సోమ వారం సమ్మె నోటీసులను ఎంపీడీవో కార్యాలయంలో ఎంఈఓ కార్యాలయంలో సమ్మె నోటీసి అందజేసి మాట్లాడారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రజా కార్మిక రైతు వ్యతిరేక విధానాలను అమలు చేస్తూ సామాన్య ప్రజల కార్మిక కర్షక హక్కులపై దాడి చేస్తుందన్నారు. కార్మికుల హక్కులను కాలరాస్తున్న కేంద్ర ప్రభుత్వాన్ని నిరసిస్తూ జరిగే సమ్మెలో కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని సమ్మెను విజయవంతం చేయాలని వారు కోరారు. వీరితో పాటు కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు పగిళ్ల లింగారెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు ప్రసాదం విష్ణు, కార్మికులు బాలయ్య, సత్తయ్య, చాంద్ పాషా, లింగస్వామి, బాబు, శంకరయ్య, ఉపేందర్, లక్ష్మి, వెంకటమ్మ, జయమ్మ, స్వప్న, మంకలి శారద, పద్మమ్మ, అమృత ఉన్నారు.

పురుగుల మందు డబ్బాతో కలెక్టరేట్‌కు వచ్చిన మహిళా

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్



భూ సమస్యను పరిష్కరించడంతో మండలరెవెన్యూ అధికా రులు నిర్లక్ష్యం చేస్తు న్నారని కలెక్టరే ట్‌లో ఓ మహిళా ఆత్మ హత్యానికి పాల్పడింది. కలెక్టరేట్ గేటుముందు చివ్వెం లకు చెందిన మహిళ నాతాల పూలమ్మ వద్ద పరుగుల మందు డబ్బాను గుర్తించ డంతో ప్రమాదం తప్పింది. సోమవారం సూర్యాపేట కలెక్టరేట్‌లో జరిగిన ఈ ఘటన వివరాలు ఇలా ఉన్నాయి. చివ్వెంలకు సుంకిరెడ్డి సుశీలమ్మకు గ్రామ సర్వే నెంబర్ 17,19,21 సర్వే నెంబర్లలో 3 ఎకరాల భూమి ఉండగా దాదాపు 50 ఏండ్లుగా వారి కుటుంబం సాగులో ఉన్నది. ఆమె పేరున 2012లో భూమి రిజిస్ట్రేషన్ కాగా నేటికి పట్టాదారు పాస్‌పుస్తకం మాత్రం అందలేదు. కొద్ది నెలలుగా ఆమె కూతురు అయిన నాతాల పూలమ్మ తన తల్లి పేరుగా భూమిని పట్టా చేచాలని కోరుతుంది.గతంలో ఆ విషయంపై జిల్లా కలెక్టరేట్‌లో ఫిర్యాదు చేయగా భూమిని పరిశీలించి పట్టా చేయాలని అదనపు కలెక్టర్ ఆదేశించినట్టు బాధితురాలు తెలుపుతుంది.అయినా మండల అధికారులు స్పందించడం లేదని అందుకే ఆత్మహత్య చేసుకునేందుకు పురుగుల మంది తెచ్చుకున్నట్లు పూలమ్మ తెలుపుతోంది.దీనిపై అదనపు కలెక్టర్ స్పందించి భూ సమస్య పరిష్కరిస్తామని తెలిపారు.

ప్రభుత్వ భూమిని కాపాడాలని వినతి

నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్

చౌటుప్పల్ పురపాలక కేంద్రం వలిగొండ రోడ్డులోని 113, 114 సర్వే



నెంబర్లలోని భూమిని కాపాడాలని చౌటుప్పల్ మండల వర్కింగ్ జర్నలిస్టులు సోమవారం ఆర్డీవో కేఎంవీ జగన్నాధరావుకు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా మండల విలేకరులు మాట్లాడుతూ చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రం వలిగొండ రోడ్డు లోని 113, 114 సర్వే నెంబర్లలో ఉన్న ప్రభుత్వ భూమిని కొంతమంది భూకబ్జాదారులు అక్రమంగా ఆక్రమించగా ఇట్టి విషయాన్ని పత్రికల ద్వారా వెలుగులోకి తీసుకొచ్చి స్థానిక ఆర్డిఓకి తెలిపామన్నారు. ఆర్డిఓ జగన్నాధరావు భూమిని గతనెల జనవరి 20న సర్వే చేయించి హద్దురాళ్లు నాటి బౌండరీలను ఫిక్స్ చేశారన్నారు. కానీ రెండు రోజులు తిరగకముందే గుర్తుతెలియని వ్యక్తులు హద్దురాలను రాత్రి వేళలో కూల్చివేసారని అన్నారు. ప్రభుత్వ భూమిలో ఎంతో కాలంగా ఎదురు చూస్తున్నా వర్కింగ్ జర్నలిస్టులందరికీ ఇంటి స్థలాలు కేటాయించి ఆదుకోవాలని ఆర్డీవోకి వినతి పత్రం ఇచ్చామన్నారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ మండలం జర్నలిస్టులు తంబరేణి రవీందర్, ఎర్రసాని సతీష్ కుమార్,మంచికంటి రమేష్ గుప్త, కరంటోతు లింగనాయక్, కొండమడుగు శ్రవణ్ కుమార్, తిరుమ లగిరి వెంకటేశ్వర్లు, ఆరుట్ల లింగస్వామి, కూచిమల్ల భగవంతు, ఊదరి శ్రీకాంత్, వరికుప్పల తోనేశ్వర్, బొమ్మ మల్లేష్, పల్లపు కృష్ణ, ఊదరి రాజ్ కుమార్ పాల్గొన్నారు.

విద్యార్థుల తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు విచారణ: సీఐ

నవతెలంగాణ-భువనగిరి

భువనగిరి పట్టణం ఎస్సీ వసతి గృహంలో ఇటీవల ఇద్దరు పదో తరగతి చదువుతున్న కోడి భవ్య, గాదే వైష్ణవి అనే విద్యార్థులు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నారు. ఘటనపై విద్యార్థుల తల్లిదండ్రులు నాగరాజు, కృష్ణ ఇచ్చిన ఫిర్యాదు మేరకు విచారణ చేస్తున్నామని భువనగిరి పట్టణ ఇన్స్పెక్టర్ సురేష్ కుమార్ సోమవారం తెలిపారు. విచారణలో హాస్టల్ వార్డెన్ శైలజ ఆటో డ్రైవర్ ఆంజనేయులు ముగ్గురు వంట మాస్టర్లు ఓ ట్యూషన్ టీచర్ సుజాత, సులోచన, ప్రతిభ భువనేశ్వరిలపై అనుమానం ఉన్నట్లుగా ఫిర్యాదులో పేర్కొన్నారని సిఐ తెలిపారు. ఘటనలో విద్యార్థులు ఉరేసుకోవడానికి ఉపయోగించిన చున్నీలను, విద్యార్థి గృహంలో లభ్యమైన సూసైడ్ నోట్‌తో పాటు డోర్ బోల్ట్ మొత్తం మూడింటిని స్వాధీనం చేసుకుని సీజ్ చేశామన్నారు. అయితే విద్యార్థులలో గాదే వైష్ణవి తండ్రి నాగరాజు జనగామ జిల్లా చిలుకూరు మండలం వెంకటాద్రిపేట్ గ్రామం, కోడి భవ్య తండ్రి కృష్ణ వరంగల్ జిల్లా ఖానాపూర్ మండలం బుధవారిపేట గ్రామస్తులు కాగా మృతదేహాలపై గాయాలు ఉన్నట్లు కొన్ని సోషల్ మీడియాలో వస్తున్న కథనాలు అవాస్తమన్నారు. ఘటనకు పాల్పడిన సమయంలో మెడకు చున్ని గాయాలే తప్ప మరే ఎలాంటి గాయాలు లేవని తెలిపారు. ఘటనపై విచారణ జరుగుతోందని విచారణ అనంతరం పూర్తి వివరాలు వెల్లడిస్తామని ఇన్స్పెక్టర్ సురేష్ కుమార్ తెలిపారు.

అంగడిస్థల ఆక్రమణను అడ్డుకుంటే కేసులా ?

నవతెలంగాణ-సంస్థాన్ నారాయణపురం



స్థానిక ఎంపీపీ భర్త గుప్తా ప్రేమ్‌చందర్ రెడ్డి గ్రామ ప్రజలకు చెందాల్సిన మండల కేంద్రంలోని అంగడి స్థలాన్ని కబ్జా చేస్తుంటే అడ్డుకున్నందుకు తమ పై అక్రమ కేసులు పెట్టి ఇబ్బందులకు గురి చేస్తున్నారని అఖిలపక్ష పార్టీల నాయకులు ఆరోపించారు. వీరిపై గతేడాది కేసునమోదు కాగా సోమవారం చౌటుప్పల్ కోర్టుకు హాజరయ్యారు. అంతకుముందు చౌరస్తాలో నిర్వహించిన అఖిలపక్ష సమావేశంలో వారు మాట్లాడారు. మండల కేంద్రంలోని ప్రస్తుత అంగడి స్థలం, గతంలో ఆర్టీసీ బస్టాండ్ కోసం కేటాయించిన స్థలాన్ని ఎంపీపీ భర్త గుత్త ప్రేమ్‌చందర్ రెడ్డి అక్రమ డాక్యుమెంట్లను సృష్టించి ఈ స్థలాన్ని కాజేసే ప్రయత్నం చేస్తుంటే అఖిలపక్ష రాజకీయ పార్టీల ఆధ్వర్యంలో తాము అడ్డుకున్నట్టు తెలిపారు. అప్పటి ఎస్సై యుగంధర్ ప్రేమ్ చందర్ రెడ్డితో కుమ్మక్కై.. తమలో కొంతమంది సంతకాలు పెట్టక పోయినప్పటికీ ఫోర్జరీ సంతకాలతో తమపై నాలుగు అక్రమ కేసులు బనాయించినట్లు ఆరోపించారు. తమ సంతకాలను ఫోర్జరీ చేసిన ఎస్ఐ యుగంధర్‌పై చర్యలు తీసుకోవాలని, తమపై బనాయించిన అక్రమ కేసులను ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. ఆరోపణలు చేసిన వారిలో మందుగుల బాలక్రిష్ణ, సూరపెల్లి శివాజీ, చిలివేరు అంజయ్య, తెలంగాణ బిక్షం, ఎమ్మార్పీఎస్ నాయకులు వలిగొండ యాదయ్య, ఉప్పరగొని యాదయ్య, ఉప్పరగోని నగేష్, రాచకొండ గిరిబాబు, ఉప్పల నాగరాజు, రేవనపెల్లి గోపాల్, మద్ది సంజీవ, పేరి రమేష్, బద్దుల యాదగిరి ఉన్నారు.

గాంధీ సంస్థల సేవలు అభినందనీయం

- మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు

నవతెలంగాణ-చౌటుప్పల్

గాంధీ సంస్థల సేవలు అభినందనీయమని చౌటుప్పల్ మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు అన్నారు. సోమవారం పట్టణకేంద్రంలోని ట్రినిటీ ఎడ్యుకేషనల్ సొసైటీ ఆవరణలో గాంధీ సంస్థల ప్రతినిధులతో కలిసి ఆయన క్యాలెండర్లు ఆవిష్కరించారు. అనంతరం చైర్మన్ రాజు మాట్లాడుతూ గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ, గాంధీ జ్ఞాన్ ప్రతిష్టాన్ సంస్థల ఆధ్వర్యంలో సుస్థిర విద్య, వైద్యం, వ్యవసాయం, ఉపాధి, చేతివృత్తులు, జీవనోపాధుల కల్పనే లక్ష్యంగా గాంధీ సంస్థల చైర్మన్ డాక్టర్ గున్న రాజేందర్‌రెడ్డి పనిచేస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆ సంస్థల ప్రధానకార్యదర్శి డాక్టర్ యానాల ప్రభాకర్‌రెడ్డి, గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ మండల అధ్యక్షురాలు వెన్‌రెడ్డి సంధ్య, ట్రినిటీ పాఠశాల ప్రిన్సిపాల్ ఉజ్జిని మంజుల, డైరెక్టర్ కేవీబీ.కృష్ణారావు, సుర్వి నర్సింహాగౌడ్, బొబ్బిళ్ల మురళి, సురేందర్, పోలోజు శ్రీలత, జయశ్రీ, తొర్పునూరి భవానీ, ముటుకులోజు నీరజ, వనం మమత, ఝాన్సీరాణి, ప్రసన్నలక్ష్మీ, కీర్తన, రమాదేవి, సంధ్య అరుణకుమారి పాల్గొన్నారు.

ఎస్ఓ పై చర్య తీసుకోవాలని కలెక్టర్ కు వినతి

నవతెలంగాణ-వేములపల్లి

విద్యార్థుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న కస్తూర్బా పాఠశాల ఎస్ ఓ ను సస్పెండ్ చేయాలని ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో సోమవారం కలెక్టర్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యుడు సంపత్ మాట్లాడుతూ కుక్కడం గ్రామంలోని కస్తూర్బా పాఠశాలలో విద్యార్థులను వేధిస్తున్నట్లు తెలిపారు. మెనూ ప్రకారం ఆహారం అందించడం లేదని, నాణ్యత ప్రమాణాలు పాటించడం లేదన్నారు. ప్రశ్నించిన వారిపై నిర్లక్ష్యంగా సమాధానం చెబుతున్నారని తెలిపారు. వెంటనే జిల్లా అధికారులు విచారణ చేపట్టి సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గణేష్, బాబు, కార్తీక్, చంటి, తరుణ్, వరుణ్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ

నల్లగొండ, సూర్యాపేట యాదాద్రిభువనగిరి

మంగళవారం | ఫిబ్రవరి 06, 2024 | www.navatelangana.com

వీరేశంను కలిసిన ట్రస్టు సభ్యులు



నవతెలంగాణ-నకిరేకల్

శ్రీ షిరిడి సాయిబాబా సంస్థాన్ ట్రస్ట్ నూతనంగా ఎన్నికైన కార్యవర్గం ఎమ్మెల్యే వేముల వీరేశం ను సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు అనంతరం శాలువా కప్పి పుష్పగుచ్ఛం అందజేసి సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీరేశం మాట్లాడుతూ ట్రస్ట్ చేపట్టే కార్యక్రమాలలో తన సహకారం ఉంటుందని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ట్రస్ట్ అధ్యక్షులు వనమా వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులు తొనుపునూరి శ్రీనివాసు, గట్టు శ్యామ్ సుందర్, ప్రధాన కార్యదర్శి యాట మధుసూదన్ రెడ్డి, కోశాధికారి ఉప్పల వెంకటరమణ, సహాయ కార్యదర్శులుగా తొనుపునూరి రాంబాబు, వలిశెట్టి స్వప్న, ఆర్గనైజింగ్ సెక్రటరీలు నొముల గోవిందరాజు, వీరవిల్లి రఘునాథ్, బండారు వేణుగోపాల్ కార్యవర్గ సభ్యులు కూరెళ్ళ శ్రీనివాసు, దాచేపల్లి శ్రీనివాసు, పిల్లలమర్రి సునీత, బొబ్బలి నరసింహారెడ్డి, దేవరశెట్టి మధుసూదన్, ట్రస్టు సభ్యులు ఉన్నారు.

ఎస్సీ ఎస్టీ విద్యార్థి సంఘం నియోజవర్గ అధ్యక్షునిగా శంకర్



నవతెలంగాణ-మునుగోడు

మండలంలోని చీకటిమడుగు గ్రామానికి చెందిన ఎర్ర శంకర్‌ను ఎస్సీ ,ఎస్టీ విద్యార్థి సంఘం మునుగోడు నియోజకవర్గం అధ్యక్షునిగా నియమిస్తూ సోమవారం జిల్లా కేంద్రంలోని ఆ సంఘం కార్యాలయంలో ఎస్సీ ఎస్టీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు కట్టెల శివకుమార్ నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా శంకర్ మాట్లాడుతూ విద్యార్థుల హక్కుల సాధన కోసం నియోజవర్గంలోని ప్రతి గ్రామంలోనూ సంఘంను ఏర్పాటు చేస్తానని తెలిపారు . రాబోయే రోజుల్లో విద్యార్థుల సమస్యలపై విద్యార్థి సమస్యలపై పోరాటం చేస్తానని ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయించే విధంగా కృషి చేస్తానని అన్నారు. తమ ఎన్నికకు సహకరించిన రాష్ట్ర , జిల్లా ,నియోజకవర్గ నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఆయన వెంట జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఒంగోలు సునీల్ తదితరులు ఉన్నారు.

ప్రజావాణి ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలి



- కలెక్టర్ ఎస్.వెంకట్రావు

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

ప్రజావాణి ఫిర్యాదుల పరిష్కారం పై జిల్లా అధికారులు ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని కలెక్టర్ ఎస్ వెంకట్రావు కోరారు.ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం అయన సమీకృత జిల్లా అధికారుల కార్యాలయ భవన సముదాయంలోని సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడీ సీహెచ్.ప్రియాంక, అదనపు కలెక్టర్ రెవెన్యూ వెంకటరెడ్డితో కలిసి పాల్గొని ప్రజల వద్ద నుండి కలెక్టర్ ఫిర్యాదులను స్వీకరించారు.ప్రజావాణి ఫిర్యాదులను స్వీకరించిన అనంతరం కలెక్టర్ జిల్లా అధికారులతో మాట్లాడుతూ ప్రజావాణి ఫిర్యాదులు జాప్యం లేకుండా పరిష్కరించాలని, ఎప్పటి ఫిర్యాదులు అప్పుడే పరిష్కరించాలని సూచించారు. ఈరోజు జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో 55 దరఖాస్తులు అందజేశారని, దానిలో తహసీల్దార్ కార్యాలయాలకు 26, ఆర్డీవో కార్యాలయానికి 4, వివిధ శాఖలకు చెందినవి 25 అందజేశారని తెలిపారు. పంచాయతీలలో స్పెషల్ అధికారులు మంచినీటి కొరత రాకుండా తమ చర్యలు తీసుకోవాలని, ప్రభుత్వం నియోజకవర్గానికి 10 కోట్ల రూపాయలు నిధులు మంజూరు చేసిందని ,అత్యవసర పనులకు కోటి రూపాయల వరకు వాడుకోవచ్చన్నారు. మిషన్ భగీరథ అధికారులు గ్రామపంచాయతీ అధికారులు సమన్వయంతో పనిచేసి మంచినీటి ఎద్దడి లేకుండా చూడాలన్నారు.ఎన్ఆర్‌జీఎస్ కింద చేపట్టిన పనులు ఫిబ్రవరి 29వ నాటికి ఎఫ్‌టీఓలు జనరేట్ అయ్యేలా తగు చర్యలు తీసుకోవాలన్నారు.అధికారులు జిల్లా పరిషత్, మండల పరిషత్ సమావేశాలు జరిగినప్పుడు అన్ని శాఖలకు చెందిన అధికారులు తప్పక హాజరుకావాలని, సమావేశాలకు రాని అధికారుల వివరాలను ఎంపీడీవోలు తెలపాలని, రాని వారిపై చర్యలు తీసుకుంటామన్నారు.ప్రజాదర్బార్ కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తు వివరాలను శాఖల వారీగా తెలిపారు. వీటిని వెంటనే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. అనంతరం జీఎం ఇండస్ట్రీస్ తిరుపతయ్య పీఎం విశ్వకర్మ యోజన పథకం గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో డీఆర్‌డీఓ పీడీ కిరణ్‌కుమార్, డీఎఫ్ఓ సతీష్‌కుమార్, సీపీఓ వెంకటేశ్వర్లు, డీడబ్ల్యూ జ్యోతిపద్మ, డీఎస్‌సీడీఓ దయానందరాణి ,కలెక్టరేట్ ఏవో సుదర్శన్ రెడ్డి ,డీటీడీఓ శంకర్, డీఈఓ అశోక్, జిల్లా వ్యవసాయ అధికారి రామారావునాయక్, జిల్లా పంచాయతీ అధికారి యాదయ్య, జిల్లా సర్వేధికారి నాగేందర్, జిల్లా పౌరసరఫరాల అధికారి మోహన్ బాబు, జీఎం ఇండస్ట్రీస్ తిరుపతయ్య, ఉపాధి కల్పన అధికారి ఎస్.మాధవరెడ్డి, జిల్లా పశువైద్యాధికారి డి.శ్రీనివాస్, జిల్లా కోశాధికారి రవికుమార్, అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.



నందికొండలో అక్రమ కట్టడాల పై కొరడా

- గుర్తించిన ఇండ్లు,బేస్మెంట్ ల కూల్చివేత
- ఇదే తరహాలో మరిన్ని అక్రమ కట్టడాలపై చర్యలు
- ప్రభుత్వ భూమిని అక్రమిస్తే చట్టపరమైన చర్యలు

నవతెలంగాణ-నాగార్జునసాగర్

నాగార్జునసాగర్ నందికొండ మున్సిపాలిటీ పరిధిలోని ప్రభుత్వ స్థలంలో అక్రమంగా నిర్మిస్తున్న కట్టడాలను నల్గొండ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మున్సిపల్, రెవెన్యూ, పోలీస్ శాఖ, జిల్లా టాస్క్ ఫోర్స్, ఫైర్ స్టేషన్ అఫిసర్ ల ఆధ్వర్యంలో జె.సి.బి సాయంతో అక్రమ కట్టడాలను కూల్చి వేశారు.సోమవారం తెల్లవారుజామున హిల్ కాలనీ విజయ విహార్ వెనుక భాగంలో ఉన్న ఇండ్లు,బేస్మెంట్లు సుమారు 20 అక్రమంగా నిర్మిస్తున్న ఇండ్లను గుర్తించి వాటిపై చర్యలు తీసుకున్నారు. ఈ సందర్భంగా నందికొండ మున్సిపల్ కమిషనర్ కె.వీరారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ స్టేట్ మున్సిపల్ 2019 యాక్ట్ ప్రకారం నందికొండ పురపాలక సంఘం పరిధిలో అక్రమ కట్టడాలు కూల్చివేయడం జరిగిందని అన్నారు. ఎవరైనా ప్రభుత్వ స్థలాలను అక్రమంగా ఆక్రమించి విక్రయించిన చట్టపరంగా తగు చర్యలు చేపడతామని తెలిపారు.మొదటి విడతగా ఇండ్లు,బేస్మెంట్లు సుమారు 20 అక్రమ కట్టడాలను గుర్తించామన్నారు.త్వరలోనే నందికొండ మున్సిపాలిటీ పరిధిలో ఉన్నఅక్రమ కట్టడాలపై చర్యలు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాగార్జునసాగర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కే.బిసన్న, విజయపురి టౌన్ ఎస్సై సంపత్ గౌడ్, తిరుమలగిరి సాగర్ ఎస్ఐ సురేష్, హాలియా ఎస్సై శోభన్ బాబు, రెవెన్యూ అధికారులు ఆర్ఐ. శ్రీనివాస్ రెడ్డి,మున్సిపల్ సిబ్బంది మరియు పోలీస్ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. ఎలాంటి నోటీసులు ఇవ్వకుండానే ఇండ్ల కూల్చివేశారు. కార్తీక్ యాదవ్, బాధితుడు గత 30 సంవత్సరాలుగా నందికొండలో నివాసం ఉంటున్నామని, మున్సిపల్, రెవెన్యూ అధికారులు ఎలాంటి నోటీసులు ఇవ్వకుండానే నిర్మాణం చేపట్టి గృహప్రవేశం చేద్దామనుకున్న ఇంటిని కూల్చేశారు.కావాలనే అక్కసుతోనే నా ఇంటి నిర్మాణాన్ని కూల్చివేశారని అన్నారు. ప్రశ్నిస్తే స్టేషన్ లో పెట్టారని పేర్కొన్నారు.

ప్రజావాణి సమస్యల పరిష్కారానికి అధిక ప్రాధాన్యత

- యాదాద్రి భువనగిరి జిల్లా అదనపు కలెక్టర్ వీరారెడ్డి



నవతెలంగాణ-భువనగిరి రూరల్

ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే సమస్యలకు అధిక ప్రాధాన్యతనిస్తూ వచ్చిన ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టరు జీ వీరారెడ్డి జిల్లా అధికారులకు సూచించారు. సోమవారం కలెక్టరేటు సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ఆయన ప్రజల నుండి 18 ఫిర్యాదులను స్వీకరించారు. రెవిన్యూ శాఖ 9, మున్సిపాలిటీలు 4, మెప్మా 2, విద్యాశాఖ, పొల్యూషన్, ఉపాధి కల్పన శాఖలు ఒక్కొక్కటి చొప్పున ఉన్నాయి. ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి పద్మజారాణి, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి నాగిరెడ్డి, కలెక్టరేట్ ఎ.ఓ. జగన్మోహన్ ప్రసాద్, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

నూతన వధూవరులకు ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే



నవతెలంగాణ-యాదగిరిగుట్టరూరల్

ఆలేరు పట్టణంలోని ఇమ్మిడి నర్సింహ్మ రెడ్డి గార్డెన్ సోమవారం, యాదగిరిగుట్ట మండలం మైనారిటీ సెల్ నాయకులు ఎస్ డి సలీం కుమారుడి రిసెప్షన్‌కు ఆలేరు మాజీ ఎమ్మెల్యే, మాజీ ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి హజరై, నూతన వధువరూలను ఆశీర్వాదం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సుధగాని ఫౌండేషన్ చైర్మన్ సుధగాని హరీశంకర్ గౌడ్, కొండెం అశోక్ రెడ్డి, బి ఆర్ ఎస్ పార్టీ ఆలేరు నియోజకవర్గం యూత్ ప్రధాన కార్యదర్శి గార్లపాటి మహేందర్ రెడ్డి, నరహరి, ఆలేరు మున్సిపల్ చైర్మన్ శంకరయ్య, కాచారం గ్రామశాఖ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భవన నిర్మాణ కార్మికులు పాల్గొనాలి



- చిన్నపాక లక్ష్మీనారాయణ

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

కేంద్ర వెల్ఫేర్ బోర్డు 1996 చట్టం రక్షణ కోసం చట్టాన్ని కాపాడుకోవడం కోసం ఫిబ్రవరి 16న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భవన నిర్మాణ రంగంలో పనిచేస్తున్న అన్ని రకాల కార్మికులు అందరూ పాల్గొని జయప్రదం చేయాలని తెలంగాణ బిల్డింగ్ అండ్ అదర్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ సీఐటీయూజిల్లా ప్రధాన కార్యదర్శి చినపాక లక్ష్మీనారాయణ పిలుపునిచ్చారు. సోమవారం నల్గొండ జిల్లా కేంద్రంలోని జిల్లా అసిస్టెంట్ లేబర్ కమిషనర్ కు సమ్మె నోటీసు ఇచ్చారు. ఈ సందర్భంగా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ భవన నిర్మాణంలో వాడే ఇసుక, ఇటుక, సిమెంటు, స్టీలు, పెయింట్ తదితర ముడి సరుకుల ధరలను నియంత్రించాలన్నారు. 1998 సెస్సు చట్టం ప్రకారం సెస్సునిధులను సమర్థవంతంగా వసూలు చేసి, వాటిని కొత్త సంక్షేమ పథకాల కోసం నిర్మాణరంగ కార్మికులకు ఖర్చు చేయాలన్నారు. అసెంబ్లీలో ప్రకటించిన లక్ష మోటార్ సైకిళ్లను కార్మికులకు వెంటనే ఇవ్వాలన్నారు. పెండింగ్ లో ఉన్న నష్టపరిహారాలకు తక్షణమే నిధులను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కార్మిక శాఖలో బ్రోకర్ల వ్యవస్థను నిర్మూలించాలన్నారు. అర్హులైన కార్మికులకే నష్టపరిహారాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రమాద మరణానికి 10 లక్షల రూపాయలు పెంచాలన్నారు, సహజ మరణానికి ఐదు లక్షలకు పెంచాలని, ప్రసూతి, పెళ్లి కానుకకు లక్ష రూపాయలకు పెంచాలన్నారు. వెల్ఫేర్ బోర్డు నుండి అక్రమంగా దారి మళ్లించిన 1005 కోట్లరూపాయలను, బీసీ బందుకు కేటాయించిన 250 కోట్లను తిరిగి బోర్డులో జమ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్మిక శాఖలో ఖాళీగా ఉన్న ఏ ఎల్ వో, ఎస్ సి ఎల్, డి సి ఎల్ జూనియర్, సీనియర్ అసిస్టెంట్ల పోస్టులను వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి దండంపల్లి సత్తయ్య, బీసీ డబ్ల్యూయు జిల్లా ఉపాధ్యక్షులు అద్దంకి నర్సింహ్మ, పోలే సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



అసభ్య పదజాలంతో దూషించడం సరికాదు

- జెడ్పీ చైర్మెన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి

నవతెలంగాణ-భువనగిరి

తెలంగాణను సాధించి పెట్టిన కేసిఆర్‌ను సీఎం రేవంత్ రెడ్డి అసభ్య పదజాలంతో దూషించడం సరైనది కాదని, సీఎం తీరు మార్చుకోవాలని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు కంచర్ల రామకృష్ణారెడ్డి జిల్లా పరిషత్ చైర్మెన్ ఎలిమినేటి సందీప్ రెడ్డిలు డిమాండ్ చేశారు. సోమవారం రాష్ట్ర మంత్రి రేవంత్ రెడ్డి కేసిఆర్‌పై చేసిన దూషణలను ఖండిస్తూ భువనగిరిలో ఆయన దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. భేషరతుగా రేవంత్ రెడ్డి కేసిఆర్ కు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పట్టణ మరియు మండల అధ్యక్షులు ఏవి కిరణ్ కుమార్, జనగాం పాండు, బిఆర్ఎస్ పట్టణ , మండల ప్రధాన కార్యదర్శి లు రచ్చ శ్రీనివాస్ రెడ్డి, నీల ఓం ప్రకాష్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు కౌన్సిలర్లు ఎంపీటీసీలు పాల్గొన్నారు.

BEFORE THE HON'BLE DEPURTY REGISSTRAR OF CHITS/ARBITRATOR NALGONDA DISTRICT AT NALGONDA

FILE No. A.A/CF/No. 46 of 2023

BETWEEN:
M/S. Akshara Chit Funds Pvt Ltd., Miryalaguda Branch, Represented by its ZonalLegal Officer, Pala Kiran Kunar, S/o Raghu, Age about 30 years,, R/o. Khammam Town and District.
.............**DISPUTANT**

AND

1) Mohammed Ayoob Khan, S/o. Shareef, Age: 44 years, Occ: Integration, TSSPDCl Narekal, Empl. Id:1072723, R/o. H.No. 14-398, Seetharampuram, Near Geetamandir, Miryalaguda Mandal, Nalgonda District.508207
2) Mahammed Saphy Khan, S/o. Ghani, Age: 38 years, Occ: Sr. Asst. Sub-ERO, Haliya, TSSPdCL, Miryalaguda, Empl. Id: 1074107, R/o. H.No. 14-297, Seetharam puram, Miryalguda Mandal, Nalongda District. 508207
3) Mohmad Rizvan Khan, S/o. Yousuf Ali, Age: 43 years, Occ: Sr. Asst. Sub ERO, Haliya, TSSPDCL Miryalaguda, Empl. Id: 1072721, R/o. H.No. 14-432, Geetamandir, Miryalaguda Mandal, Nalgonda District. 508207
....Defendants/Opponents/ Respondants.

MEMO FILED ON BEHALF OF PLAINTIFF

The above named plaintiff submits as follows:-
That plaintiff here in filed the above suit for recovery of money against the defendants. The Hon'ble Court ordered substitute service of summons to the defendant No. 1 to 3 in Daily News paper and the plaintiff unable to published the same. The Plaintiff requesting the Hon'ble Court to grant permision for publication.
Hence the memo.

Nalgonda,
ZONAL LEGAL OFFICER

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR NALGONDA DISTRICT AT NALGONDA

FILE No. A.A/CF/No.52 of 2023

BETWEEN:
M/S. Akshara Chit Funds Pvt Ltd., Bhongir Branch, Represented by its Zonal Legal Officer, Pala Kiran Kumar, S/o Raghu, Age about 30 years,, R/o. Khammam Town and District. .....**DISPUTANT**

AND

1) Alle Bala Lingam, S/o. Sathaiah, Age: 64 years, Occ: Business, R/o. H.No. 1-1-66/385, Urban Colony, Bhongir Town, Yadardri Bhongir District. 508116
2) Sidhgani Sudhakar, S/o. Sathaiah, Age: 49 years. Occ: Business,. R/o. H.No. 1-1-66/436, Urban Colony, Bhongir Town, Yadardri Bhongir District. 508116
3) Srioram Sahadev, S/o. Narayana, Age: 56 Years, Occ: Busniess, R/o. H.No. 3-2-130/1, AMR Nagar, Bhongir Town, Yadradri Bhongir District. 508116
....Defendants/Opponents/ Respondants.

MEMO FILED ON BEHALF OF PLAINTIFF

The above named plaintiff submits as follows:-
That plaintiff here in filed the above suit for recovery of money against the defendants. The Hon'ble Court ordered substitute service of summons to the defendant No. 1 to 3 in Daily News paper and the plaintiff unable to published the same. The Plaintiff requesting the Hon'ble Court to grant permision for publication.
Hence the memo.

Nalgonda,
ZONAL LEGAL OFFICER

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR NALGONDA DISTRICT AT NALGONDA

FILE No. A.A/CF/No. 53 of 2023

BETWEEN:
M/S. Akshara Chit Funds Pvt Ltd., Bhongir Branch, Represented by its Zonal Legal Officer, Pala Kiran Kunar, S/o Raghu, Age about 30 years,, R/o. Khammam Town and District.
.............**DISPUTANT**

AND

1) Gugulothu Ravi, S/o. Bichya, Age: 31 years, Occ: Police Constable-2944, Bhongir Police Station, Empl. Id: 1952957, R/o. H.No. 3-93, Balyathanda, Maripeda, Veeraram, Warangal District.
2) Siripuram Vedavathi, D/o. Mallaiah, Age: 33years, Occ: Police Constable-2970, Bhongir Police StationEmpl. Id: 1953000, R/o. H.No. 5-34, Gundala Mandal, Nalgonda District.
3) Kanna Lingaiah, S/o. Shivaiah, Age: 31, years, Occ: Police Constable-3952, Bhongir Police Station, Empl. Id: 1961564, R/o. H.No. 1-129, Repaka, Mothkur Mandal, Yadadri Bhongir District.
4) Mohammad Imran Khan, S/o. Moin Khan, Age: 26 years, Occ: Police Constable-3952, Bhongir Police Station, R/o. H.No. 1-1-66/176, Ubran Colony, Bhongir Mandal, Yadadri Bhongir District.
....Defendants/Opponents/ Respondants.

MEMO FILED ON BEHALF OF PLAINTIFF

The above named plaintiff submits as follows:-
That plaintiff here in filed the above suit for recovery of money against the defendants. The Hon'ble Court ordered substitute service of summons to the defendant No. 1 to 4 in Daily News paper and the plaintiff unable to published the same. The Plaintiff requesting the Hon'ble Court to grant permision for publication.
Hence the memo.

Nalgonda,
ZONAL LEGAL OFFICER

IN THE COURT OF THE HON'BLE BHONGIR PRLJUNIOR CIVIL JUDGE, CHOUTUPPAL YADADRL AT: CHOUTUPPAL O.S.NO.5. OF 2024

BETWEEN:
Smt.Pochamoni Andalu & others ...Plaintiffs
And
1.The Tahsildar, Choutuppal Mandal, Yadadri-Bhongir District
2.All Concerned ...Defendants
To
ALL CONCERNED
Take notice that the Plaintiffs filed the above suit for Declaration declaring the Plaintiffs are the Legal Heirs of **Late Pochamoni Mallesh, S/o.Chennaiah**, who died **on 14-10-2023** and also consequently to declare the Plaintiffs herein are the absolute Owners and Possessors of the SUIT SCHEDULE PROPERTY being the Legal Heirs and Successors of **Late Pochamoni Mallesh, S/o.Chennaiah** and the suit is stands posted **to 08/02/2024.** If any person or persons having any Objections or Claims they may appear before the above Court **on 8/02/2024 at 10.30 a.m.** either in person or through an Advocate, failing which the matter will be decided basing on the documents available on record.

SCHEDULE OF PROPERTY

All that the House.No.3-532/5B, constructed on.Plot.No.68, in Sy.No.309/A. constructed with Brick Walls with RCC Roof Built-up area 792 Sq.feets Ground Floor, total area (including built-up area and open place) 144.Sq.yards or equivalent to 120.40 Sq.mtrs. Block No.III. R.G. Statue to Thangadpally Shivar. Residential Zone, situated at Choutuppal Village, Choutuppal Mandal, now Yadadri-Bhongir District (Erstwhile Nalgonda District) and bounded by:
NORTH: Plot of Neighbours
SOUTH: Plot No.69
EAST: Plot of Buvamma
WEST: 25' wide Road
(BY ORDER OF COURT)

U.NAGA SUDHA
ADVOCATES,
Hayathnagar, R.R.Dist
Counsel for the Plaintiffs
Cell: 6309559442

దాక్యుమెంట్ పోయినది

మిడిసినమెట్ల సైదులు తండ్రి: లక్ష్మయ్య, వయస్సు:43 సంఃలు,నివాసం:ఇం.నెం.31-100,రాంనగర్ (బంధం) మిర్యాలగూడ మండలం,నల్లగొండ జిల్లాకు చెందిన డాక్యుమెంట్ నెం.4317/2013 గలది ఇంటి నుండి మిర్యాలగూడకు వస్తుండగా పోయినది. దొరికినవారు సెల్:9010197533 కు తెలియజేయగలరు.

BEFORE THE HON'BLE DEPURTY REGISSTRAR OF CHITS/ARBITRATOR NALGONDA DISTRICT AT NALGONDA

FILE No. A.A/CF/No. 44 of 2023

BETWEEN:
M/S. Akshara Chit Funds Pvt Ltd., Miryalaguda Branch, Represented by its Zonal Legal Officer, Pala Kiran Kunar, S/o Raghu, Age about 30 years,, R/o. Khammam Town and District. ....**DISPUTANT**

AND

1) Gotte Ramaiah, S/o. Saidaiah, Age: 51 years, Occ: Proprieter, (Jyothi Ladies Emporiem, Thripuraram), R/o. H.No. 3-82, Near Main Road, Thripuraram Mandal, Nalgonda District. 508207
2) Kanduri Jithendar, S/o. Narsimhulu, Age: 48 years, Occ: Junior Assistant, NSC Division, Miryalaguda, R/o. H.No. 4-224, Sagar Road, Thripuraram, Nalgonda District. 508207
3) Katakam Naga Bhushana Charyulu, S/o. Venkata Chary, Age: 46 years, Occ: SGT, ZPHS Thungapahad, Emp Id: 1939808, R/o. H.No. 3-2, Thripuraram, Nalgonda District. 508207
4) Amgothu Thavu Naik, S/o. Lachi Ram, Age: 48 years, Occ: Community Health Officer, PHC Thripuraram, R/o. H.No. 18-889-1, Ashok Nagar, Miryalaguda Mandal, Nalgonda District. 508207
5) Gotte Venkateswarlu, S/o. Saidulu, Age: 38 years, Occ: Proprieter (Venkata Sai Medicals), Miryalaguda, R/o. H.No. 1-42, Regulagadda, Nidamanoor, Nalgonda District. 5082071st Floor, Upstair, Bank Of baroda, Suryapet Road, Kodad, suryapet District. 508206
....Defendants/Opponents/ Respondants.

MEMO FILED ON BEHALF OF PLAINTIFF

The above named plaintiff submits as follows:-
That plaintiff here in filed the above suit for recovery of money against the defendants. The Hon'ble Court ordered substitute service of summons to the defendant No. 1 to 5 in Daily News paper and the plaintiff unable to published the same. The Plaintiff requesting the Hon'ble Court to grant permision for publication.
Hence the memo.

Nalgonda,
ZONAL LEGAL OFFICER

BEFORE THE HON'BLE DEPURTY REGISSTRAR OF CHITS/ARBITRATOR NALGONDA DISTRICT AT NALGONDA

FILE No. A.A/CF/No. 45 of 2023

BETWEEN:
M/S. Akshara Chit Funds Pvt Ltd., Miryalaguda Branch, Represented by its Zonal Legal Officer, Pala Kiran Kunar, S/o Raghu, Age about 30 years,, R/o. Khammam Town and District. ....**DISPUTANT**

AND

1) Gotte Ramaiah, S/o. Saidaiah, Age: 51 years, Occ: Proprieter, (Jyothi Ladies Emporiem, Thripuraram), R/o. H.No. 3-82, Near Main Road, Thripuraram Mandal, Nalgonda District.
2) Gotte Venkateswarlu, S/o. Saidulu, Age: 38 years, Occ: Proprieter (Venkata Sai Medicals, Miryalaguda), R/o. H.No. 1-42, Regulagadda, Nidamanoor, Nalgonda District.
3) Katakam Naga Bhushana Charyulu, S/o. Venkata Chary, Age: 46 years, Occ: SGT, ZPHS Thungapahad, Emp Id: 1939808, R/o. H.No. 3-2, Thripuraram, Nalgonda District.
4) Kanduri Jithendar, S/o. Narsimhulu, Age: 48 years, Occ: Junior Assistant, NSC Division, Miryalaguda, R/o. H.No. 4-224, Sagar Road, Thripuraram, Nalgonda District.
5) Jala Saidulu, S/o. Shriramulu, Age: 38 years, Occ: Proprieter, (Sai Fashions, Miryalaguda), R/o. H.No. 1-83, Regulagadda, Nidamanoor, Nalgonda District.
6) Amgothu Thavu Naik, S/o. Lachi Ram, Age: 48 years, Occ: Community Health Officer, PHC Thripuraram, R/o. H.No. 18-889-1, Ashok Nagar, Miryalaguda Mandal, Nalgonda District.
....Defendants/Opponents/ Respondants.

MEMO FILED ON BEHALF OF PLAINTIFF

The above named plaintiff submits as follows:-
That plaintiff here in filed the above suit for recovery of money against the defendants. The Hon'ble Court ordered substitute service of summons to the defendant No. 1 to 6 in Daily News paper and the plaintiff unable to published the same. The Plaintiff requesting the Hon'ble Court to grant permision for publication.
Hence the memo.

Nalgonda,
ZONAL LEGAL OFFICER

BEFORE THE HON'BLE DEPURTY REGISSTRAR OF CHITS/ARBITRATOR NALGONDA DISTRICT AT NALGONDA

FILE No. A.A/CF/No. 48 of 2023

BETWEEN:
M/S. Akshara Chit Funds Pvt Ltd., Miryalaguda Branch, Represented by its Zonal Legal Officer, Pala Kiran Kunar, S/o Raghu, Age about 30 years,, R/o. Khammam Town and District. ....**DISPUTANT**

AND

1) Prathani Srinivas, S/o. Narasimhulu, Age: 45 years, Occ: Prop. Sri Laxmi Venkateshwara Agencies, Miryalguda, R/o. H.No. 1-30, Medaram, Nereducherla, Suryapet District. 508201
2) Pradhanapu Srinivasa Rao, S/o. Kistaiah, Age: 48 years, Occ: FM GR-IV, Telangana State Power Generation Corporation Limmited, Nagarjuna sagar. Emp Id: 01071446, R/o. H.No. F-70, TSGENCO, Pylon Colony, Nagarjunasagar, Peddavoora, Nalgonda District. 508203
3) Sirikonda Anil Kumar, S/o. Ramulu, Age: 45 Years, Occ: SGT., MPPS., Penchikaldinne, Emp Id: 193933, R/o. H.No. 1-124, Penchikaldinne, Nereducherla, Suryapet District. 508218
4) Rachuri Venkateshwarlu, S/o. Bujangam, Age: 56 years, Occ: Panchayat Secretary, Thripuraram, Emp Id: 1933036, R/o. H.No. 18-198/1, Shanthi Nagar, Miryalguda Mandal, Nalgonda District. 508207
5) Kattekola Venkateshwarlu, S/o. Pedasaidulu, Age: 41 years, Occ: Branch Manager, Akshara Chit Funds Pvt., Miryalguda Branch, R/o. H.No. 18-1634, 1st Floor, Miryalguda Function Hall, Hanumanpet, Sagar Road, Miryalguda Mandal, Nalgonda District. 508207
6) Sammeta Saidulu, S/o. Lingaiah, Age: 30years, Occ: Acounts Officer, Akshara Chit Funds Pvt., Miryalguda Branch, R/o. H.No. 18-1634, 1st Floor, Miryalguda Function Hall, Hanumanpet, Sagar Road, Miryalguda Mandal, Nalgonda District. 508207
....Defendants/Opponents/ Respondants.

MEMO FILED ON BEHALF OF PLAINTIFF

The above named plaintiff submits as follows:-
That plaintiff here in filed the above suit for recovery of money against the defendants. The Hon'ble Court ordered substitute service of summons to the defendant No. 1 to 6 in Daily News paper and the plaintiff unable to published the same. The Plaintiff requesting the Hon'ble Court to grant permision for publication.
Hence the memo.

Nalgonda,
ZONAL LEGAL OFFICER

BEFORE THE HON'BLE DEPURTY REGISSTRAR OF CHITS/ ARBITRATOR NALGONDA DISTRICT AT NALGONDA

FILE No. A.A/CF/No. 51 of 2023

BETWEEN:
M/S. Akshara Chit Funds Pvt Ltd., Miryalaguda Branch, Represented by its Zonal Legal Officer, Pala kiran Kunar, S/o Raghu, Age about 30 years,, R/o. Khammam Town and District. ....**DISPUTANT**

AND

1) Gotte Jyothi, W/o. Ramaiah, Age: 43 years, Occ: Business, (Jyothi Ladies Emporiem, Thripuraram), R/o. H.No. 3-82, Near Main Road, Thripuraram Mandal, Nalgonda District. 508207
2) Ramavath Gangya, S/o. Farshya, Age: 47 years, Occ: Jr. Assistant, ZPHS Neelaigudem, R/o. H.No. 5-75, Water Tank Thanda, Nandipahad, Miryalaguda Mandal, Nalgonda District. 508207
3) Kethavath Saida, S/o. Ramla, Age: 46 years, Occ: SA, ZPHS Kolanupaka, Aliar (M), Emp Id: 1927239, R/o. H.No. 28-1039, Vidya Nagar, Near Water Tank, Miryalaguda Mandal, Nalgonda District. 508207
4) Basireddy Narsireddy, S/o. Narayana Reddy, Age: 35 years, Occ: Agent (Margadharshi Chit Funds Pvt. Ltd.,) Miryalaguda, R/o. H.No.2-6, Nethapuram, Regula gadda, Nidamanoor Mandal, Nalgonda District. 508207
5) Gotte Giri, S/o. Saidulu, Age: 43 years, Occ: Proprieter, Chanakya Diagnostic Center & Medical Hall) Miryalaguda, R/o. H.No. 1-42, Nethapuram, Regulagadda, Nida manoor Mandal, Nalgonda District. 508207
6) Katakam Nagabhushana Chary, S/o. Venkata Chary, Age: 46 years, Occ: SGT, ZPHS Thungapahad, Emp Id: 1939808, R/o. H.No. 3-2, Thripuraram, Miryalaguda Mandal, Nalgonda District. 508207
7) Gotte Ramaiah, S/o. Saidaiah, Age: 51 years, Occ: Proprieter (Jyothi Ladies Emporiem, Thripuraram), R/o. H.No. 3-82, Near Main Road, Thripuraram Mandal, Nalgonda District. 508207
....Defendants/Opponents/ Respondants.

MEMO FILED ON BEHALF OF PLAINTIFF

The above named plaintiff submits as follows:-
That plaintiff here in filed the above suit for recovery of money against the defendants. The Hon'ble Court ordered substitute service of summons to the defendant No. 1 to 7 in Daily News paper and the plaintiff unable to published the same. The Plaintiff requesting the Hon'ble Court to grant permision for publication.
Hence the memo.

Nalgonda,
ZONAL LEGAL OFFICER

BEFORE THE HON'BLE DEPURTY REGISSTRAR OF CHITS/ARBITRATOR NALGONDA DISTRICT AT NALGONDA

FILE No. A.A/CF/No. 49 of 2023

BETWEEN:
M/S. Akshara Chit Funds Pvt Ltd., Miryalaguda Branch, Represented by its Zonal Legal Officer, Pala kiran Kunar, S/o Raghu, Age about 30 years,, R/o. Khammam Town and District. ....**DISPUTANT**

AND

1) Etteboina Janaki Ramulu, S/o. Bramaiah, Age: 35 years, Occ: Correspondent, Sandeepani Gurukul High School, Miryalaguda, R/o. H.No. 6-7, Bandamdeedi gudem, Takkellapadu, Miryalaguda Mandal, Nalgonda District. 508207
2) Nandipati Jaardhan, S/o. Saidaiah, Age: 53 years, Occ: SA(Social), MPUPS Gudur, Emp Id: 1939817, R/o. H.No. 2-175, Gandhi Nagar Colony, Miryalaguda Mandal, Nalgonda District 508207.
3) Jellipalli Veeraiah, S/o. Saidulu, Age: 41 years, Occt: SGT, MPUPS Tripuraram, Emp Id: 1939612, R/o. H.No. 7-373, Bhagya Nagar Colony, Ramachandragudem, Miryalaguda Mandal, Nalgonda District. 508207
4) Amireddy Srinivas Reddy, S/o. Laxmikanth Reddy, Age: 45 years, Occ: SGT Bettugudem, Palakeedu, Emp Id: 1939244, R/o. H.No. 18-632, Santhosh Nagar, Miryalaguda Mandal, Nalgonda District. 508207
5) Meda Venkat Reddy, S/o. Ram Reddy, Age: 42 years, R/o. H.No. 7-1109, Bangarigadda, Miryalaguda Mandal, Nalgonda District. 508207
6) Kodati Nagaraju, S/o. Satyanarayana, Age: 45years, Occ:Private Job, R/o. H.No. 11-11-175/1-1, 1st Floor, Bypass Road, Sriramnagar 2nd lane, Rehmath Nagr, Khammam Urban, Khammam District. 507002
....Defendants/Opponents/ Respondants.

MEMO FILED ON BEHALF OF PLAINTIFF

The above named plaintiff submits as follows:-
That plaintiff here in filed the above suit for recovery of money against the defendants. The Hon'ble Court ordered substitute service of summons to the defendant No. 1 to 6 in Daily News paper and the plaintiff unable to published the same. The Plaintiff requesting the Hon'ble Court to grant permision for publication.
Hence the memo.

Nalgonda,
ZONAL LEGAL OFFICER

BEFORE THE HON'BLE DEPURTY REGISSTRAR OF CHITS/ARBITRATOR NALGONDA DISTRICT AT NALGONDA

FILE No. A.A/CF/No. 50 of 2023

BETWEEN:
M/S. Akshara Chit Funds Pvt Ltd., Miryalaguda Branch, Represented by its Zonal Legal Officer, Pala kiran Kunar, S/o Raghu, Age about 30 years,, R/o. Khammam Town and District. ....**DISPUTANT**

AND

1) Donthagani Matapally, S/o. Shivaiah, Age: 39years, Occ: Lecturer, Syyed Jamal Memorial College, Kodad, R/o. H.No. 6-21, Sarvaram, Garidepally, Suryapet, Suryapet District.
2) Pagadala Surender, S/o. Narayana, Age: 40 year, Occ: Record Asst., TSWRS., Jr. College, Mottampally, Empl. Id: 6231103, R/o. H.No. 1-109, velijarla, Farooknagar District.
3) Dheeravath Narsimha, S/o. Pedda Samya, Age: 50 years, Occ: SA, MPUPS Mulkalakalva, Empl. Id: 1932394, R/o. H.No. 1-91-536, APHB Colony, near, Srinagar Colony, Miryalguda, Nalgonda District.
4) Donthagani Naresh Goud, S/o. Venkateswarlu, Age: 28years, Occ: Agriculturer Extention Office, Huzurnagar, Empl. Id: 3000103, R/o. H.No. 17-195/A, Huzurnagar, Surypeta District.
5) Donthagani Srinu, S/o. Veeraiah, Age: 41years, Occ: Lecturer, Syed Jamal B.Ed Memoial Jr. College, Kodad, R/o. H.No. 3-55, Sarvaram, Garidpally, Suryapet District.
....Defendants/Opponents/ Respondants.

MEMO FILED ON BEHALF OF PLAINTIFF

The above named plaintiff submits as follows:-
That plaintiff here in filed the above suit for recovery of money against the defendants. The Hon'ble Court ordered substitute service of summons to the defendant No. 1 to 5 in Daily News paper and the plaintiff unable to published the same. The Plaintiff requesting the Hon'ble Court to grant permision for publication.
Hence the memo.

Nalgonda,
ZONAL LEGAL OFFICER

BEFORE THE HON'BLE DEPURTY REGISSTRAR OF CHITS/ARBITRATOR NALGONDA DISTRICT AT NALGONDA

FILE No. A.A/CF/No. 54 of 2023

BETWEEN:
M/S. Akshara Chit Funds Pvt Ltd., Bhongir Branch, Represented by its Zonal Legal Officer, Pala Kiran Kunar, S/o Raghu, Age about 30 years,, R/o. Khammam Town and District. ....**DISPUTANT**

AND

1) Naseema Sulthana, W/o. Moulana, Age: 55 Years, Occ: Business, Sona Ladies Toilor Training Center, Bhongir, R/o. H.No. 1-4-133, Pragathi Nagar, Bhongir, Yadadri Bhongir District.
2) Sayyad Naseeruddin, S/o. Basheeruddin, Age: 50years, Occ: Office Subordinate, ZPHS., Raghunathapuram, Empl. Id: 1954890, R/o. H.No. 14-52, Subhash Nagar, Alair, Yadhadri Bhongir District.
3) Nakka Mamathavani, W/o. Shankar, D/o. Narsaiah, Age: 55years, Occ: Post Women, Postal Department, Bhongir, R/o. H.No. 6-6-689, Ambadkar Nagar, Karimnagar, Karimnagar District.
4) Janjarala Sunil, S/o. Mallaiah, Age: 29 Years, Occ: Office Subordinant, District Fisheries Office, Nalgonda, R/o, H No.3-9-142, Dhobi Wada, Bhongir, Yadradri Bhongir District.
5) Mohammed Abdul Qayyum, S/o. Abdul Majeed, Age: 40 Years, Occ: Driver, Revenue Department, Emp Code: 1955094, R/o. H.No. 5-127, Ram Nagar Colony, Bhongir, Yadhadri Bhongir District.
6) Sayed Mujjeb Ahmed, S/o. mopulana, Age: 30 Years, Occ: Bidpayble Officer, Akshara Chit Funds Pvt. Ltd., Bhongir, R/o. H.No. 1-4-133, Pragathi Nagar, Bhongir Mandal, Yadadri Bhongir District.
....Defendants/Opponents/ Respondants.

MEMO FILED ON BEHALF OF PLAINTIFF

The above named plaintiff submits as follows:-
That plaintiff here in filed the above suit for recovery of money against the defendants. The Hon'ble Court ordered substitute service of summons to the defendant No. 1 to 6 in Daily News paper and the plaintiff unable to published the same. The Plaintiff requesting the Hon'ble Court to grant permision for publication.
Hence the memo.

Nalgonda,
ZONAL LEGAL OFFICER

విద్యార్థులకు అండగా ఉంటా

● రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

నవతెలంగాణ-నల్లగొండటౌన్

కోమటిరెడ్డి ప్రతీక్ రెడ్డి మెమోరియల్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుతున్న విద్యార్థులకు ఏ అవసరం ఉన్నా ఆదుకుని వారికి అండగా ఉంటానని రాష్ట్ర రోడ్లుభవనాలు, సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు.సోమవారం కళాశాలలో చదువుతున్న విద్యార్థులకు ఫౌండేషన్ నుండి ఎన్‌సీసీ యూనిఫాం,పరేడ్ ట్రైనింగ్ యూనిఫాం, కంప్యూటర్ టేబుల్, కుర్చీలు, వెపన్స్‌ను రూ.2.50లక్షల వ్యయంతో కూడిన మెటీరియల్‌ను మంత్రి కలెక్టర్ దాసరిహరిచందనతో కలిసి అందజేశారు.ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ



విద్యార్థులు మాత్రం మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించి అటు కళాశాలకు అధ్యాపకులకు,తల్లిదండ్రులకు మంచిపేరు తేవాలన్నారు.ఉన్నత లక్ష్యం ఏర్పరచుకొని భవిష్యత్‌లో ముందుకు సాగాలని తెలిపారు.అడగ్గానే కళాశాల ఎన్‌సీసీ యూనిట్‌కు విలువైన మెటీరియల్‌ను అందించినందుకు ఎన్‌సీసీ ఆఫీసర్ జిల్లా నర్సింహ, క్యాడెట్స్ బాలుర జూనియర్ కళాశాల తరఫున మంత్రికి, ప్రతీక్‌రెడ్డి ఫౌండేషన్ సీఈఓ గోనారెడ్డికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో డీఐఈఓ దస్రునాయక్, ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ నరేంద్రకుమార్,అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పోస్ట్ మెట్రిక్ ఉపకార వేతనాల దరఖాస్తు పొడగింపు

నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్

2023-24 విద్యా సంవత్సరానికి గాను జిల్లాలోని వివిధ ప్రైవేటు , ప్రభుత్వ కళాశాలల్లో వివిధ కోర్సులల్లో విద్యనభ్యసిస్తున్న అర్హులైన ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈబీసీ విద్యార్థులకు పోస్ట్‌మెట్రిక్ ఉపకార వేతనాలకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకొనుటకు గడువును మార్చి 31వరకు పొడగించినట్లు జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి కె.దయానందరాణి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్హత గల అభ్యర్థులు https://telanganaepass.cgg.gov.in నందు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

ఎన్‌ఎస్‌యూఐ మాచిరెడ్డిపల్లి గ్రామ అధ్యక్షునిగా శ్రీనివాస్‌గౌడ్

నాగారం: మండలపరిధిలోని మాచిరెడ్డిపల్లిలో ఎన్‌ఎస్‌యూఐ గ్రామ అధ్యక్షునిగా నాతి శ్రీనివాస్‌గౌడ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.సోమవారం ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు కందుకూరి అంబేద్కర్, జిల్లా జనరల్ సెక్రెటరీ మాదా మహేష్‌గౌడ్, మండల అధ్యక్షుడు మోదాలవిజయ్ ఎన్నికలు నిర్వహించారు. ప్రధాన కార్యదర్శిగా ఈదులవిజయ్, కోశాధికారిగా రాచకొండ పరుశరాములు, కోఆర్డినేటర్‌గా వడ్డే గణేష్, సోషల్ మీడియా కన్వీనర్‌గా నాతి కర్నాకర్ ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా నూతన గ్రామఅధ్యక్షుడు మాట్లాడుతూ తనకు పదవి వచ్చేందుకు సహకరించిన వారందరికీ ప్రత్యేక ధన్యవాదాలు.ఈ కార్యక్రమంలో రాము, శ్రీశైలం, సాయి, లక్ష్మణ్ ,మహేందర్ పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ ఓటరు 78 శాతం నమోదు

నవతెలంగాణ-పెన్‌పహాడ్

గత ఎన్నికలతో పోలిస్తే సోమవారం సాయంత్రానికి కేవలం 78 శాతం మాత్రమే ఎమ్మెల్సీ ఓటరు నమోదైనట్లు తహసీల్దార్ మందడి మహేందర్‌రెడ్డి తెలిపారు.మండలకేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో ఆయన విలేకర్లతో మాట్లాడారు.గత ఎన్నికల సమయంలో మండలవ్యాప్తంగా 1997 ఓటరు నమోదైందని, కానీ సోమవారం సాయంత్రానికి కేవలం 1570 ఓట్లు మాత్రమే నమోదయ్యాయన్నారు. గ్రాడ్యుయేట్లంతా ఈనెల 6వ తేదీ లోపు ఫారం 18 ద్వారా ఓటు కోసం దరఖాస్తు చేసుకోవాలన్నారు.దరఖాస్తులను పరి శీలించి ఈ నెల 24న ముసాయిదా ఓటరు జాబితా ప్రకటిస్తారని, ఫిబ్రవరి 14 వరకు అభ్యంతరాలు స్వీకరించి ఏప్రిల్ 4న తుది ఓటరుజాబితా విడుదల చేస్తారని తెలిపారు.

కోదండ రామాలయంలో పునర్‌ప్రతిష్ఠా కార్యక్రమాలు

నవతెలంగాణ-కోదాడరూరల్

ఏడు దశాబ్దాల క్రితం పట్టణంలో నిర్మితమైన కోదండ రామచంద్ర స్వామి ఆలయం కొంత శిథిలావస్థకు చేరుకున్నందున దేవతా విగ్రహాల పునర్‌ప్రతిష్ఠ సంకల్పంతో 2019లో శంకుస్థాపన చేసి నిర్మాణము పూర్తికావడంతో మార్చి 20న ప్రతిష్ఠ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు ఆలయ ధర్మకర్తలు నాగుబండి రంగా తెలిపారు. సోమవారం పట్టణంలోని ఎస్ఆర్ కంఫర్ట్ లో ప్రతిష్ఠా కార్యక్రమాల పోస్టర్ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రతిష్ఠా మహోత్సవాల నిర్వాహకులు బ్రహ్మశ్రీ బుర్ర వాసుదేవాచార్యులు కార్యక్రమ వివరాలను తెలిపారు. మార్చి 16వ తేదీ నుండి 20వ తేదీ వరకు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో ప్రతిష్ఠ మహోత్సవ నిర్వాహక కమిటీ సభ్యులు గరిడేపల్లి లక్ష్మణరావు, పైడిమర్రి నారాయణరావు, పందిరిసత్యనారాయణ,ఇరుకుల్ల చెన్నకేశవరావు, వెంపటి మధుసూదన్, కొత్తూరు శ్రీనివాసరావు,నరసింహారావు,దేవరశెట్టి బ్రహ్మం, పాల్గొన్నారు.

పప్పుకుక్కర్ పేలి చిన్నారులకు గాయాలు

నవతెలంగాణ-కోదాడరూరల్

పప్పు కుక్కర్ పేలి చిన్నారులకు గాయాలైన సంఘటన అనంతగిరి మండలం శాంతినగర్ అంగన్వాడీకేంద్రంలో సోమవారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం..అంగన్‌వాడీ సిబ్బంది పప్పు వండుతుండగా కుక్కర్ హఠాత్తుగా పేలింది ఈ ఘటనలో చిన్నారులు నీలం అభినవ్,కరిసే తన్విలకు తీవ్ర గాయాలయ్యాయి.గాయపడిన చిన్నారులను కోదాడ వైద్యశాలకు తరలించారు. ప్రథమ చికిత్స చేసిన వైద్యులు మెరుగైన చికిత్సకు సూర్యాపేట వైద్యశాలకు తరలించారు. విషయం తెలుసుకున్న అనంతగిరి తహసీల్దార్ రవికుమార్ సంఘటనకు వెళ్లి పరిశీలించి క్షతగాత్రులను మెరుగైన చికిత్స చేయాలన్నారు.

16న సార్వత్రికసమ్మెను జయప్రదం చేయాలి



సూర్యాపేటలో..

నవతెలంగాణ-పెన్‌పహాడ్

.మండలకేంద్రంలో మండల విద్యాధికారి ఎన్.రవికి సీఐటీయూ జిల్లా కమిటీసభ్యులు రణపంగకృష్ణ మధ్యాహ్న భోజన కార్మికులతో కలిసి సోమవారం సమ్మె నోటీసు అందజేశారు. ఈ కార్యక్రమంలో మధ్యాహ్న భోజన కార్మికులు సరస్వతి, శ్రావణి, మానస, అమ్మాని, ధనలక్ష్మి, కోటయ్య, సాయమ్మ, తదితరులు పాల్గొన్నారు.

హుజూర్‌నగర్‌టౌన్: స్థానిక ఐసీడీఎస్ కార్యాలయంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు శీలం



హుజూర్‌నగర్‌లో...

శ్రీను, వ్యవసాయకార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు పోసనబోయిన హుస్సేన్ సమ్మె నోటీస్ అందజేశారు.ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు రన్‌మియా, అంగనవాడీ టీచర్స్ మఠంపల్లి మండల గౌరవ అధ్యక్షురాలు జి.లింగమ్మ ,అధ్యక్షురాలు ఆర్. నీలాబాయ్, కార్యదర్శి సంతోష్ కుమారి , నాగమణి, ఎం.రాజ్యలక్ష్మి పాల్గొన్నారు.

సూర్యాపేట: ఈనెల16న జరిగే పారిశ్రామిక గ్రామీణ బంద్‌ను జయప్రదం చేయాలని ఆల్ హమాలీ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు.స్థానిక హమాలీ కార్మికుల సంఘం వద్ద సీఐటీయూ ఆధ్వర్యంలో సమ్మె గోడ పత్రికను విడుదల చేసిన తర్వాత ఆయన సంతకాల సేకరణ చేపట్టిన అనంతరం మాట్లాడారు. గతంలో ఎన్నడూ లేని విధంగా అసంఘటిత కార్మికులు తీవ్రమైన ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు.ఎగుమతి దిగుమతి చేస్తున్న హమాలీ కార్మికుల వల్ల ప్రభుత్వంతో పాటూ వ్యాపారులు కూడ కోట్లాది రూపాయల లాభాలు పొందుతున్న కేంద్ర ప్రభుత్వం హమాలీలకు సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయక పోవడం అన్యాయమన్నారు.ఈ కార్యక్రమంలో ముఠా మేస్త్రి భూపాల్, సైదులు, వెంకన్న, నాగరాజు, శ్రీను ,లింగయ్య పాల్గొన్నారు.

కోదాడరూరల్: ఫిబ్రవరి 16వ తేదీన దేశవ్యాప్తంగా జరిగే కార్మికుల సమ్మె గ్రామీణ భారత్ బందులో మధ్యాహ్న భోజన కార్మికులు పాల్గొనాలని సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు ముత్యాలు కార్మికులకు పిలుపునిచ్చారు.పట్టణంలో వివిధ ప్రభుత్వ పాఠశాలలో హెచ్‌ఎంలకు మెమోరాండం అందించి మాట్లాడారు.అనంతరం సంతకాల సేకరణ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షురాలు గురజాల తిరుపతమ్మ, సైదమ్మ, భవాని, కుసుమ, సావిత్రమ్మ, నాగమ్మ పాల్గొన్నారు.

వికలాంగుల హక్కుల సాధనకు ముందుకు రావాలి

నవతెలంగాణ-తుంగతుర్తి

వికలాంగుల హక్కుల ఆత్మగౌరవం,రాజ్యాధికార సాధనే లక్ష్యంగా,ముందుకు సాగుతున్న భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి బలోపేతానికి సంఘం నాయకులు ప్రతిఒక్కరూ కృషి చేయాలని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ అన్నారు.సోమవారం మండలపరిధిలోని అన్నారం గ్రామంలో నిర్వహించిన మండల నూతన కమిటీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.అధ్యక్షులుగా గుండాల కొమరయ్య,వర్కింగ్ ప్రెసిడెంట్ గా వడ్లకొండ మధురాంరెడ్డిని ఏకగ్రీవంగా నియమించి మాట్లాడారు. వికలాంగుల సమస్యలు పరిష్కారం కావాలంటే చట్టసభల్లో రిజర్వేషన్లు కల్పించాలని కోరారు.ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా గౌరవ సలహాదారు బ్రహ్మచారి ,గోపి, రఫీ తదితరులు పాల్గొన్నారు.



ప్రారంభానికి నోచని ఎస్సీ కమ్యూనిటీ హాల్

నవతెలంగాణ-పెన్‌పహాడ్

మండలపరిధిలోని అనంతారం గ్రామంలో నిర్మించిన ఎస్సీ కమ్యూనిటీ హాల్‌ను 2017వ సంవత్సరం జూన్‌లో పనులు ప్రారంభించారు.అప్పుడు ప్రారంభించిన పనులను అనేకసార్లు ప్రజా ప్రతినిధుల, అధికారుల చుట్టూ తిరిగి మొట్టిపెట్టుకోగా గతేడాది పూర్తయ్యాయి.కానీ ఇప్పుడున్న పరిస్థితుల్లో దేవుడు వరమిచ్చినా పూజారి ఇవ్వని తీరుగా అయిపోయిందని నిర్మాణం పూర్తి అయినా నేటికీ ప్రారంభం కాలేదు. దాంతో ఎస్సీ కాలనీలో చిన్న చిన్న ఫంక్షన్‌లకు, సమావేశాలకు అనేక ఇబ్బందులు పడుతున్నారు.స్థానిక అధికారులు, ప్రజాప్రతినిధులు చొరవ తీసుకుని ఎస్సీ కమిటీహాల్‌ను ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అనంతారం గ్రామ ప్రజలు కోరుకుంటున్నారు.

ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-ఆత్మకూరుఎస్

మండల పరిధిలోని ఏపూర్ గ్రామంలో 1996 -97వ సంవత్సరంలో పదవ తరగతి వరకు కలిసి చదువుకున్న తోటి మిత్రుడు రావులలింగయ్య ఇటీవల బ్రెయిన్ స్ట్రోక్‌తో మరణించారు.విషయం తెలిసిన 10వ తరగతి మిత్రులంతా కలిసి రూ.42వేలు, అరక్వింటా బియ్యాన్ని సోమవారం లింగయ్య కుటుంబసభ్యులకు అందజేశారు.మృతుని చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో ముల్కలపల్లి విజయనిర్మల, రావుల సంజీవ, ఫక్రుద్దీన్, పరికపెల్లి రమేష్, గడ్డం నర్సిరెడ్డి, వాన్కడోత్ లింగానాయక్, సిరికొండ సురేష్, రమణాచారి, పెండెం కృష్ణ, అండెం సోమలింగం, ఇబ్రహీం, మైల మోహన్, చంద్రమోహన్, చిత్తలూరి మల్లయ్య, వర్ధ ఉప్పలయ్య, రాజా మహ్మద్ పాల్గొన్నారు.


గుప్పుమంటున్న గుడుంబా..!

నవతెలంగాణ-చివ్వెంల

గుడుంబా రహిత తెలంగాణ కోసం రాష్ట్ర ప్రభుత్వం ఎన్ని చర్యలు చేపట్టినా వాటిని అరికట్టడంలో ఎక్కడో ఓ దగ్గర విఫలమవుతూనే ఉన్నాయి. నాటుసారా తాగి ఎన్నో కుటుంబాలు రోడ్డు పాలు కావడంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దాని నిషేధంపై గట్టి చర్యలు చేపట్టింది. కానీ దాన్ని వ్యాపారం గా చేసుకుని బతుకుతున్న కొందరు రహస్యంగా సారా తయారు చేస్తూ గ్రామాలకు తరలిస్తున్నట్టు సమాచారం.

యథేచ్ఛగా సారా అమ్మకాలు

మండలపరిధిలోని వివిధ గ్రామాల్లో, తండాలలో యథేచ్ఛగా నాటుసారా అమ్మకాలు నిర్వహిస్తున్న ఎక్సైజ్ అధికారులు చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారని,ఈ తతంగమంతా తెలిసిన ఎక్సైజ్ అధికారులు మామూళ్లకు అలవాటు పడి చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు.మద్యానికి అలవాటు పడ్డ గ్రామాలలోని రోజు వారి కూలీలు తక్కువధరకు సారా లభిస్తుండడంతో వాటిని సేవించి అనారోగ్యం పాలవుతున్నట్లు సమాచారం.



సారా తయారీ ఎక్కడ??

మండలంలోని వివిధ గ్రామాలలో, తండాలలో విచ్చలవిడిగా సారా లభించడంతో అసలు ఇది ఎక్కడ తయారు చేస్తున్నారనే అనుమానం ప్రజలలో మొదలైంది. మండలపరిధిలో పదుల సంఖ్యలో గిరిజన తండాలు ఉండడంతో సారా తయారీ అక్కడే జరుగుతుందా లేక రూటు మార్చి గుడుంబా వ్యాపారులు మరెక్కడైనా తయారు చేసి గ్రామాలలో అడ్డాలనుఏర్పాటు చేసుకొని సప్లయ్ చేస్తున్నారా అనే అనుమానం ప్రజల్లో బలంగా వినిపిస్తోంది. సారా తయారీ అంటే ఎక్సైజ్ అధికారులు గిరిజనతండాలపై మాత్రమే దాడులు నిర్వహిస్తారనే ఆరోపణలు ఉన్నాయి.మద్యానికి బానిసైన వారు బెల్టుషాపుల లో కొనుగోలు చేయడం కోకొల్లలు చూశాం.అయితే ఇదే సమయంలో మద్యానికి అలవాటు పడ్డ కూలీలు అంత ఖర్చు పెట్టి మద్యం తాగలేక ప్రత్యామ్నాయం వైపు ఆలోచనచేసినట్టు సమాచారం. దీన్ని ఆసరాగా చేసుకున్న పలువురు గుడుంబా వ్యాపారులు తిరిగి నాటుసారాను తయారు చేస్తున్నట్లు పలువురు ఆరోపిస్తున్నారు..గ్రామాలలో నాటుసారాకు అలవాటు పడ్డ కూలీల బలహీనతను ఇంకా కూడా గుడుంబా వ్యాపారులు సొమ్ము చేసుకుంటున్నట్లు తెలుస్తుంది.నాటు సారాను నియంత్రించడంలో ఎక్సైజ్ అధికారులు విఫలమయ్యారని స్థానికులు ఆరోపిస్తున్నారు. స్థానిక మహిళలు సారా తమ కుటుంబంలోకి ప్రవేశించి ఎప్పుడు చిచ్చుపెడుతుందోని భయాందోళనకు గురవుతున్నారు. ఇకనైనా ఎక్సైజ్ అధికారులు గట్టి నిఘా పెంచి అక్రమసారా వ్యాపారం చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని పలువురు మహిళలు కోరుకుంటున్నారు.ఈవిషయమై 'నవతెలంగాణ' ఎక్సైజ్ సీఐని ఫోన్‌లో సంప్రదించగా ఫోన్ స్విచ్ఛాఫ్ అని వస్తుంది.

అక్రమ అరెస్టులను ఖండించండి

నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్

ఖమ్మంలో సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్ (ప్రజాపంథా) నాయకులపై, ఖమ్మం సీపీ సునిల్‌దత్ పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేసి,భేషరత్‌గా విడుదల చేయాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి శివకుమార్ డిమాండ్ చేశారు.సోమవారం జిల్లాకేంద్రంలోని తెలంగాణా చౌరస్తా అంబేద్కర్ విగ్రహం ముందు ఆ పార్టీ ఆధ్వర్యంలో ఖమ్మంసీపీ దిష్టిబొమ్మను దహనం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖమ్మంలో జరుగుతున్న సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ జాతీయ మహాసభల సందర్భంగా వాల్‌రైటింగ్, ప్రచారం చేస్తున్న పార్టీ రాష్ట్ర నాయకులు ఆవుల అశోక్,సీ వై. పుల్లయ్య తదితర ఏడుగుర్ని ఖమ్మంసీపీ అక్రమంగా అరెస్టు చేయడంతో పాటు వారిపై రౌడీషీట్ ఓపెన్ చేసి జైలుకు పంపించడాన్ని ఖండిస్తున్నట్టు తెలిపారు.ప్రజల కోసం పనిచేస్తున్న నాయకులను రౌడీలుగా ముద్ర వేయడం హేయమైన చర్య అన్నారు.ఖమ్మం సీపీ ఆర్ఎస్ఎస్, బీజేపీ పక్షపాతిగా వ్యవహరిస్తుండడం సరికాదన్నారు.మంత్రులు తుమ్మల నాగేశ్వరావు, భట్టి విక్రమార్క, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి కలుగ చేసుకొని సీపీని సస్పెండ్ చేయించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా నాయకులు కారింగుల వెంకన్న, పీడబ్ల్యూ జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి రేణుక్క, జిల్లా కమిటీ సభ్యులు పేర్ల నాగయ్య, అరుణోదయ జిల్లా కన్వీనర్ గొడ్డలి నర్సయ్య, ఐఎఫ్‌టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా రాంజీ,పీఓడబ్ల్యూ జిల్లా అధ్యక్షులు మారసాని చంద్రకళ, ఉపాధ్యక్షులు సూరంరేణుక, కోశాధికారి మోటకట్ల జయమ్మ,సూర్యాపేట డివిజన్ నాయకులు వీరబోయిన రమేష్, సయ్యద్, బన్నీ, జీవన్, శ్రీకాంత్ జయసుధ పాల్గొన్నారు.

ఫ్యామిలీ రెస్టారెంట్ ను ప్రారంభించిన ఎమ్మెల్సీ కోటిరెడ్డి

నవతెలంగాణ -పెద్దవూర

నల్లగొండ జిల్లా నాగార్జునసాగర్ నియోజకవర్గంపెద్దవూర మండలం,పులిచర్ల గ్రామంలో సోమవారంనూతన శ్రీనిధి ఫ్యామిలీ రెస్టారెంట్ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా హాజరైప్రారంభించారు.అనంతరం ఎమ్మెల్సీ ఎంసి కోటిరెడ్డి ని రెస్టారెంట్ నిర్వాహకులు శాలువాతో ఘనంగా సన్మానం చేశారు.ఈ కార్యక్రమంలో తిరుమలగిరి సాగర్ మండలం ఎంపీపీ భగవాన్ నాయక్, మాజీ సర్పంచులు నడ్డి లింగయ్య యాదవ్,శంకర్ నాయక్, నరేష్ నాయక్, జిల్లా నాయకులు రామావత్ రవికుమార్ నాయక్, మాజీ ఎంపీటీసీ లక్ష్మణ్,ఎల్లారెడ్డి, రెస్టారెంట్ నిర్వాహకులు పురుషోత్తం,చిరంజీవి, సుధాకర్ రెడ్డి ఎల్లయ్య గౌడ్,చంద్ర మౌళి నాయక్,ధన్ పాల్ రెడ్డి,గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

టూటౌన్ సర్కిల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా కొండల్ రెడ్డి

నవతెలంగాణ- నల్గొండ టౌన్



నల్లగొండ టూ టౌన్ సర్కిల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా కొండల్ రెడ్డి సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఇంతకుముందు పనిచేసిన నాగ దుర్గ ప్రసాద్ ఐజి ఆఫీస్, హైదరాబాద్ కు బదిలీపై వెళ్లారు. బాధ్యతలు చేపట్టిన కొండల్ రెడ్డి గతంలో ఇదే ఉమ్మడి నల్లగొండజిల్లాలో వివిధ పోలీస్ స్టేషన్ లలో ఎస్ఐ, సిఐ గా పనిచేశారు. ప్రస్తుతం నల్లగొండ మహిళ పోలీస్ స్టేషన్ నుండి బదిలీపై టూ టౌన్ సీఐ పదవి బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నల్లగొండ మండల 2 టౌన్ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణే ధ్యేయంగా పని చేస్తానని, మండల, టౌన్ ప్రజలు,నాయకులు, పత్రిక విలేఖరులు సహకరించాలని కోరారు.



అంగన్వాడీ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని వినతి

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

అంగన్వాడి ఉద్యోగులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి కి తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో సోమవారం వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా యూనియన్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కే విజయలక్ష్మి మాట్లాడుతూ రాష్ట్రంలో గత ప్రభుత్వం ఇచ్చిన హామీలు, కాంగ్రెస్ మేనిఫెస్టోలో అంగన్వాడీ ఉద్యోగులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరారు. కనీస వేతనం 26వేల రూపాయలు నిర్ణయించి అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు.

మంత్రి హామీ...

అంగన్వాడీ ఉద్యోగుల సమస్యల పట్ల ప్రభుత్వానికి అవగాహన ఉన్నదని వారికి వేతనాలు పెంచడం ఇతర సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తామని రోడ్డు భవనాల శాఖ మాత్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నలగొండ ప్రాజెక్టు అధ్యక్షురాలు పి. సరిత, ప్రధాన కార్యదర్శి కే.సముద్రమ్మ, కోశాధికారి ఎం. ప్రమీల స్వప్న, సరిత, రేణుక, జ్యోతి, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ

నవతెలంగాణ-నకిరేకల్

పిఆర్పి ఫౌండేషన్ ఆధ్వర్యంలో పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు ఉచితంగా అందజేసిన స్టడీ మెటీరియల్ ను సోమవారం స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలి

నవతెలంగాణ -నల్గొండ కలెక్టరేట్



ఈ నెల 16న నిర్వహించనున్న దేశవ్యాప్త కార్మికుల సమ్మె, గ్రామీణ భారత్ బంద్ ను జయప్రదం చేయాలని సీఐటీయూ మండల కన్వీనర్ భీమగాని గణేష్ పిలుపునిచ్చారు. సోమవారం తిప్పర్తి మండల కేంద్రంలో తెలంగాణ గ్రామ పంచాయతి ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ ఎంపీడీవో కార్యాలయం లో మధ్యాహ్న భోజన కార్మికులు ఎంఈఓ కార్యాలయంలో ఆశా వర్కర్లు పి హెచ్‌ఎస్సిలో, హమాలీ కార్మికులు ఫర్టిలైజర్ షాప్ లలో సమ్మె నోటీసు ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ అవలంబిస్తున్న కార్పొరేట్, మతతత్వ విధానాలను ధిక్కరిస్తూ ప్రతిఘటనకు పూను కోవాలనికార్మికులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కంచర్ల జానయ్య, పాలడుగు చంద్రయ్య, టీ. పార్వతమ్మ, పూలమ్మ, రుతమ్మ, సైదమ్మ, నరాల వెంకన్న, పరమేష్, కాసాని సైదులు, నరసింహ, ధనమ్మ, రాజేశ్వరి, సునీత, పుష్ప, రేణుక, వసంత, కనకదుర్గ, యల్లమ్మ, తదితరులు పాల్గొన్నారు.

వికలాంగుల సమస్యల పరిష్కారానికి కృషి

- **రాబోయే కాలంలో మెడికల్ కళాశాల, యూనివర్సిటీలో ఉద్యోగ అవకాశాలు**
- **మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి**

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

వికలాంగులసమస్యల పరిష్కారానికి తన వంతుగా కృషి చేస్తానని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో చర్చించి అన్ని విధాలుగా ఆదుకునేందుకు చర్యలు తీసుకుంటామని రోడ్లు, భవనాలు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవం సందర్భంగా మహిళా,శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో స్థానిక మేకల అభినవ స్టేడియంలో నిర్వహించిన వికలాంగుల జిల్లా స్థాయి క్రీడా పోటీలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. సకలాంగులతో సమానంగా వికలాంగులకు కూడా నల్గొండలో ప్రారంభించనున్నస్కిల్ డెవలప్మెంట్ సెంటర్‌లో అవసరమైన వృత్తులలో శిక్షణ ఇస్తామన్నారు. రానున్న రోజుల్లో వికలాంగులకు మెడికల్ కళాశాల, మహాత్మా గాంధీ యూనివర్సిటీలో ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని దివ్యాంగులు ఆధైర్య పడకుండా ముందుకు సాగాలని సూచించారు. కలిసికట్టుగా ఉంటే ఏదైనా సాధించవచ్చని ఆ దిశగా దివ్యాంగులు ధైర్యంతో ముందుకు సాగాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రూ.6 వేల పెన్షన్ ఇవ్వడంతో పాటు ప్రభుత్వ ఫలాలు అందించే విధంగా రుణ సదుపాయాలను కల్పిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ హరిచందన దాసరి, అడిషనల్ కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్, ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి, ఐసిడిఎస్ పిడి కృష్ణవేణి, డిఎస్ వైఓ మక్బూల్ అహ్మద్, ఆర్డీవో రవి, తహసిల్దార్ శ్రీనివాస్, వివిధ



శాఖల అధికారులు ఉన్నారు.

విద్యార్థులు ఉన్నతంగా రాణించాలి.
ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల సందర్శించిన మంత్రి

ప్రభుత్వ కళాశాలలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులు అన్ని సౌకర్యాలను సద్వినియోగం చేసుకొని ఉన్నతంగా రాణించాలని రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని ఉమెన్స్ కళాశాల కోమటిరెడ్డి ప్రతి కళాశాల లో ఆయన పర్యటించి విద్యార్థులకు డ్యూయల్ డేస్క్ బెంచీలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ కళాశాలలో సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని వెంటనే చర్చించి అన్ని సౌకర్యాలు కల్పిస్తామన్నారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యంతో ప్రణాళిక బద్ధంగా విద్యను భరించాలని ప్రభుత్వం తరపున పూర్తి సహాయ సహకారాలు ఉంటాయన్నారు.

'మాయమాటలతో ప్రజలను మోసం చేస్తున్న కాంగ్రెస్'

నవతెలంగాణ-చింతపల్లి

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు మాయామాటలు చెబుతూ మోసం చేస్తోందని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిబోడ సునీల్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీలలో ఏది సక్రమంగా లేదన్నారు. గెలిచిన వారం రోజుల లోపే రెండు లక్షల రుణమాఫీ చేస్తానని, రైతుబంధు ఇస్తానని మాయ మాటలు చెప్పి ప్రజలను మోసం చేసిందన్నారు. ఇది ఇలా కొనసాగితే ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు శ్రీశైలం ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు వింజమూరు కృష్ణ మాదిగ,యాదయ్య, అలంపల్లి వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

గ్రాడ్యుయేట్ ఓటరు నమోదు చేసుకోవాలి

కౌన్సిలర్ శిరీష మోహన్ నాయక్

నవతెలంగాణ-నాగార్జునసాగర్

అర్హులైన ప్రతిఒక్కరు ఓటరుగా నమోదు చేసుకోవాలని నందికొండ మున్సిపాలిటీ కౌన్సిలర్ శిరీష మోహన్ నాయక్ అన్నారు.అనంతరం విలేకరులకు విడుదల చేసిన ప్రెస్ నోట్ లో మాట్లాడుతూ త్వరలో జరగనున్న నల్లగొండ-వరంగల్-ఖమ్మం ఎమ్మెల్సీ ఎన్నికలో అర్హులైన గ్రాడ్యుయేట్ పట్టాదారులందరూ తమ ఓటును ఆన్లైన్లో నమోదు చేసుకోవడానికి మంగళవారం చివరి తేది కావున ప్రతి ఒక్కరూ ఆన్లైన్లో ఓటును నమోదు చేసుకోవాల్సిందిగా విజ్ఞప్తి చేశారు అలాగే ఓటు పొందినవారు తమ అమూల్యమైన ఓటును మనకు అన్ని రకాలుగా ఉపయోగపడే అర్హత గల వ్యక్తికి ఓటు వేయవలసిందిగా కోరారు.

ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యదర్శికి ఘన సన్మానం

నవతెలంగాణ-చింతపల్లి

ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి పోతేపాక సాంబయ్య ను సోమవారం నల్గొండ జిల్లాబీజేపీ పార్టీ కార్యాలయంలో బిజెపి జిల్లా అధ్యక్షులు నాగం వర్షిత్ రెడ్డి, ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు గోలి ప్రభాకర్, దళిత మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు గాదరి జంగయ్య, గ్యార గోపాల్, నరసింహ, తదితరులు భువనగిరి అసెంబ్లీ ప్రభాదిగా నియామకం అయిన సందర్భంగా ఘనంగా సన్మానించారు.

యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ ఉపాధ్యక్షునిగా శ్రీకాంత్

నవతెలంగాణ -పెద్దవూర

యూత్ కాంగ్రెస్ నాగార్జున సాగర్ నియోజకవర్గంఉపాధ్యక్షునిగా పెద్దవూర మండలం నాయనవానికుంట గ్రామానికి చెందిన మేకల శ్రీకాంత్ ను సోమవారం ఏకగ్రీవంగా ఎంపిక చేశారు.మాజీ సీఎల్పీ నేత కుందూరు జానారెడ్డి శ్రీకాంత్ కి నియామక పత్రం అందజేశారు. అదేవిధంగా జిల్లా కార్యదర్శిగా హనుమంత్ రెడ్డి, నియోజకవర్గ కార్యదర్శిగా లాలు నాయక్,ఎంపిక చేశారు.ఈ సందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని అన్నారు.నియమకానికి సహకరించిన కుందూరు జానారెడ్డి కి, శాసనసభ్యులు కుందూరు జైవీర్ కి,మాజీ జిల్లా పరిషత్ వైస్ చైర్మెన్ కర్నాటి లింగారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు చంద్రశేఖర్ రెడ్డి,ఆయన కృతజ్ఞతలుతెలిపారు.ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు గౌని రాజ రమేష్ యాదవ్, నియోజకవర్గ అధ్యక్షులు పగడాల నాగరాజు యాదవ్, నాయకులు తుమ్మలపల్లి రంగారెడ్డి,పాండు నాయక్, సుధాకర్ రెడ్డి, ముని నాయక్, గిరిబాబు, శశి పాల్ రెడ్డి, బిక్షం, తిరుమల యాదవ్,వరుణ్, నాయక్ పాల్గొన్నారు.

రాష్ట్ర గర్ల్స్ కన్వెన్షన్‌ను జయప్రదం చేయండి

నవతెలంగాణ-చిట్యాలటౌన్

ఫిబ్రవరి 10, 11న నల్లగొండ పట్టణ కేంద్రంలో జరిగే రాష్ట్ర గర్ల్స్ కన్వెన్షన్ జయప్రదం చేయాలని ఎస్ఎఫ్ఐ నకిరేకల్ డివిజన్ కార్యదర్శి ముస్కు రవీందర్ అన్నారు. చిట్యాల పట్టణ కేంద్రంలో సోమవారం సరస్వతి జూనియర్ కళాశాలలో రాష్ట్ర గర్ల్స్ కన్వెన్షన్ కరపత్రాలు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యార్థులపై జరిగే దాడులను అరికట్టేందుకు విద్యార్థినులు, మహిళలు ఎంతో కష్టపడుతున్న మహిళలకు రక్షణ లేకుండా పోయిందని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బలమైన చట్టాలు చేయడంలో విఫలం అయ్యాయని అన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల యూనివర్సిటీల నుండి సుమారు 300 మంది విద్యార్థినులు ఈ కన్వెన్షన్ కు హాజరవుతున్నట్లు ఆయన తెలిపారు. ఈ మహాసభకు ముఖ్య అతిథిగా అఖిల భారత గర్ల్స్ కన్వీనర్ దీప్తి దార్ హాజరవుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీజ, సౌమ్య, ఫాతిమా, శ్రీవల్లి ,స్వాతి, శివాని, రాధిక తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఎఫ్ఐ రాష్ట్ర గర్ల్స్ కన్వెన్షన్‌ను జయప్రదం చేయాలి

నవతెలంగాణ-పెద్దఅడిశర్లపల్లి

ఈ నెల 10,11వతేదీల్లో నల్లగొండ జిల్లాలో జరిగే ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర గర్ల్స్ కన్వెన్షన్‌ను జయప్రదం చేయాలని దేవరకొండ డివిజన్ కార్యదర్శి బుడిగ వెంకటేష్ అన్నారు. సోమవారం మండలంలో ఎస్ఎఫ్ఐ మండల కమిటీ ఆధ్వర్యంలో కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వతంత్ర భారతావనిలో మహిళలకు,బాలికలకు రక్షణ కల్పించడంలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం అవుతున్నాయని అవేదన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు దున్న రవి,ఎర్ర చందు,ఆడెపు అనిల్ తదితరులు పాల్గొన్నారు.

ఈద్గా మినార్ నిర్మాణానికి మంత్రి కోమటిరెడ్డి ఆర్థిక సహాయం

నవతెలంగాణ-చిట్యాలటౌన్

మండలంలోని గుండ్రంపల్లి గ్రామంలో సోమవారం ఈద్గా మినార్ నిర్మాణానికి రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి 50 వేల రూపాయల ఆర్థిక సహాయం మజీద్ నిర్మాణ కమిటీ అధ్యక్షులు ఎండి జహంగీర్ కు అందజేశారు. ఈ సందర్భంగా మజీద్ ప్రహరీ గోడ నిర్మాణానికి 15 లక్షల రూపాయలు ఇవ్వాలని వినతి పత్రం అందజేశారు. మజీద్ నిర్మాణ కమిటీ సభ్యులు మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డికి శాలువా ,పూలమాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో గుండ్రంపల్లి ఎంపీటీసీ దుబ్బ పద్మ కుమారస్వామి, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు నమ్ముల విజయ్ కుమార్, సింగిల్ విండో డైరెక్టర్ దోర్నాల రామచంద్రం, ఎండి జబ్బార్, షేక్ ఫకీర్, గాలిబ్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ



విద్యార్థులకు ఉచిత వైద్య శిబిరం

నవతెలంగాణ-చౌటుప్పల్

మున్సిపల్ కేంద్రంలోని కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయం, మున్సిపల్ పరిధిలోని లింగారెడ్డిగూడెం గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థులకు సోమవారం దివీస్ లాబోరేటరీస్ లిమిటెడ్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉచిత వైద్యశిబిరాన్ని కేజీబీవీ పాఠశాల స్పెషల్ ఆఫీసర్ కె.భవానీ ప్రారంభించారు. డాక్టర్ జయంత్‌కుమార్ 310 మంది విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన విద్యార్థులకు మందులు పంపిణీచేశారు. రెండు లక్షల 60వేల రూపాయల విలువైన స్కూల్ బ్యాగులు, పాదరక్షలను విద్యార్థులకు పంపిణీచేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, దివీస్ సీఎస్ఆర్ ఇన్‌ఛార్జీ వల్లూరి వెంకటరాజు, ఎస్.సాయికృష్ణ పాల్గొన్నారు.

సేవాలాల్ జయంతిని సెలవు దినంగా ప్రకటించాలి

నవతెలంగాణ-సంస్థాన్ నారాయణపురం

లంబాడీల ఆరాధ్య దైవంగా కొలువబడుతున్న సద్గురు సేవాలాల్ మహారాజ్ జయంతి (ఫిబ్రవరి15)ని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సెలవుదినంగా ప్రకటించాలని లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నేనావత్ జలంధర్ నాయక్ సోమవారం ఒక ప్రకటనలో కోరారు. ఈ విషయమై గత ప్రభుత్వంపై ఎన్నో ఉద్యమాలు, ప్రగతి భవన్ ముట్టడికి ప్రయత్నించగా అక్రమంగా అరెస్టు చేశారన్నారు. నూతన ప్రభుత్వం అయినా సెలవుదినంగా ప్రకటించి అధికారికంగా జరపాలి కోరారు.

కళ్యాణి గొర్రెల పెంపకం దారుల సహకార సంఘం సర్వసభ్య సమావేశం

నవతెలంగాణ-భువనగిరి రూరల్

మండలంలోని భువనగిరి గ్రామం చందుపట్ల కళ్యాణి గొర్రెల పెంపకం దారుల సహకార సంఘం అధ్యక్షులు చిన్నం బాలేశ్వర్ అధ్యక్షతన సర్వసభ్య సమావేశం ఏర్పాటు చెయగా, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా భువనగిరి మండలం వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ పండిత్ రెడ్డి హాజరై మాట్లాడారు. నూతన సభ్యులు చేరి గొర్రెల పెంపకంలో ప్రభుత్వం నుండి వచ్చే ప్రోత్సాహకాలను సమర్థవంతగా ఉపయోగించుకొని గొర్రెల కాపరులు ఎంతో అభివృద్ధి చెందాలని వినియోగించుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు సిద్దులు, డైరెక్టర్లు వెంకటేష్ , రాములు, మాజీ అధ్యక్షులు తిరుమలయ్య, పెద్ద కురుమ బాలనరసింహ, శల్వోజి నరసయ్య , కురుమ సంఘం అధ్యక్షులు సుబ్బూరు జహంగీర్, కార్యదర్శి చిన్నం దనయ్య, వెటర్నరీ డాక్టర్ నరసింహ యాదవ్, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

కురుమల ఐక్యతతోనే రాజ్యాధికారం సాధ్యం

నవతెలంగాణ-రాజాపేట

కురుమలు ఐక్యత ద్వారానే రాజ్యాధికారం సాధ్యమవుతుందని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర నాయకులు జూకంటి ప్రవీణ్ కుమార్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆదివారం రాజపేట కురుమ సంఘం మండల విస్తృత స్థాయి సమావేశానికి అతిథిగా హాజరై ఆయన మాట్లాడారు. అనంతరం కురుమ సంఘం బలోపేతానికి గ్రామీణ స్థాయి నుండి నూతన కమిటీలు ఏర్పాటు చేయడం కోసం మండల స్థాయిలో 18 మందితో అడాహక్ కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది. కమిటీ కన్వీనర్ గా వస్పరి సుధాకర్, కో కన్వీనర్ గా గౌర బక్కయ్య, గౌరవ సలహాదారుగా మీస బాల మల్లయ్య, సభ్యులుగా సత్యనారాయణ, పోసుగొండ రాములు, రేగు సిద్దులు, ఎల్లయ్యపుప్పాల నరసయ్య, బైర పాండు, జూకంటి వీరయ్య, బాల్ ద శ్రీకాంత్, నకీర్త కనకరాజు, రాసూరి నర్సయ్య, తదితరులను నియమించగా ఈ సమావేశంలో మండల పరిధిలోని వివిధ గ్రామాల కురుమ సంఘం నాయకులు, పెద్ద కురుమలు, యువకులు పాల్గొన్నారు.

మాజీ సర్పంచ్‌కు ఘన సన్మానం

నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్

పంతంగి మాజీ సర్పంచ్ బాతరాజు సత్యంను సోమవారం ఎమ్మార్పీఎస్ చౌటుప్పల్ మండల కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బోయ లింగస్వామి మాదిగ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు బొడ్డు శ్రవణ్ కుమార్ చౌటుప్పల్ మున్సిపాలిటీ అధ్యక్షులు బోదుల లింగస్వామి ఎమ్మార్పీఎస్ నాయకుడు బర్రె సుధాకర్ పాల్గొన్నారు.

ప్రమాద బీమాను సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-బొమ్మలరామారం

గిగా ఫౌండేషన్ ఆధ్వర్యంలో శ్రీ లక్ష్మీనరసింహ స్వామి ప్రమాద బీమా కార్యక్రమాన్ని సోమవారం బొమ్మలరామారం మండలం హాజీపూర్ గ్రామంలో గిగా ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో ప్రారంభించారు. అనంతరం ఎంపీటీసీ రాజేందర్ మాట్లాడుతూ 150 రూపాయలతో చిన్నచిన్న వస్తువులకు, ప్రాణానికి ఆపదలో ఉన్నప్పుడు ఈ ప్రమాద బీమా ఉపయోగపడుతుందని అలాగే ప్రతి వ్యక్తికి అవసరమని గ్రామంలో ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఇంత గొప్ప కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న మాజీ ఎంపీ బీజేపీ సీనియర్ నాయకులు బూర నర్సయ్య ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

రైతులకు అవగాహనా సదస్సు

నవతెలంగాణ-వలిగొండరూరల్

మండల పరిధిలోని దోనురు ప్రతాప్ రెడ్డి గార్డెన్‌లో అధమా ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ వారి అధ్వర్యంలో రైతులకు అవగాహన సదస్సు సోమవారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అదమ కంపెనీ నేషనల్ సేల్స్ హెడ్ పాపునాయుడు హాజరై మాట్లాడారు. వరిలో ప్రధాన మొగిపురుగు, అగ్గితెగులు సమస్యలను వివరించి, సస్యరక్షణకు బోరెగాన్ 50 ఎస్పీ, బ్లాజిల్ క్లాస్టోడియ మందులను వాడాలని సూచించారు. అనంతరం రంగ ప్రవీణ్, తవుటం నరహరిలు పాపు నాయుడిని ఘనంగ సన్మానించారు. ఈ కార్యక్రమంలో జనరల్ మేనేజర్ సతీష్ కుమార్,సేల్స్ అసిస్టెంట్ జనరల్ మేనేజర్ నర్సింహ రెడ్డి, ఏజీఎం మార్కెటింగ్ శివప్రకాష్, నా తల్లగూడెం సర్పంచ్ ఉలిపే మల్లేశం, నాగారం సర్పంచ్ తీగల కిష్టయ్య, డిస్టిబ్యూటర్లు రంగా చంద్రశేఖర్, డీలర్స్ నరేంద్ర కమిషన్, రఘురామ, ఇస్మాయిల్, శ్రీనివాస ట్రేడర్ పాల్గొన్నారు.



మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం

నవతెలంగాణ-వలిగొండరూరల్

మండలంలోని సుంకిశాలకు చెందిన నాళ్ళ అండమ్మ ఆదివారం రాత్రి అనారోగ్యంతో మృతి చెందడంతో బిజెపి మాజీ జిల్లా అధ్యక్షులు పి.వి శ్యామ్ సుందర్ రావు ఏర్పాటుచేసిన 10 వేల రూపాయల ఆర్థిక సాయాన్ని స్థానిక నాయకులు వారి కుటుంబానికి సోమవారం అందజేశారు. అదే గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ పైళ్ల సంధ్యారాణి ఉపేందర్ రెడ్డి వారి కుటుంబానికి 5 వేల రూపాయల ఆర్థిక సాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో మంగ జగన్, మచ్చగిరి, దోగిపర్తి సంతోష్, అనిల్ కుమార్, సాయిరెడ్డి, మురళి, మోహన్ రెడ్డి, బాలయ్య, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి చేయూత

నవతెలంగాణ-రాజపేట

మండలంలోని బొందుగుల గ్రామానికి చెందిన కాలూరి సత్తయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. మృతుని కుటుంబానికి బీర్ల ఫౌండేషన్, ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య సహకారంతో 50 కిలోల బియ్యం అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మర్ల సిద్ధి ఎల్లయ్య, బాల్ద శ్రీకాంత్, ఎర్ర నాగులు, బాలయ్య ,స్వామి, సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

శివస్వాములకు అన్నదాన కార్యక్రమం

నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్

చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలో వలిగొండ రోడ్డులో నూతన శివాలయంలో దీక్ష చేపట్టిన శివ స్వాములకు సోమవారం బీఎన్ రెడ్డి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బియన్.రెడ్డి మాట్లాడుతూ శివ స్వాములకు అన్నదానం చేయుటము తమ పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గురు స్వాములు బండి స్వామి,దోటి రమేష్, వెంకటరమణ, వీరమల్ల దాసు, కారింగు రాములు గౌడ్, బొంగు శీను, స్వామి, దొనకొండ రాజు, జింక వెంకటేశం, శ్రీమన్నారాయణ, సాయి, సదానందం, నరసింహ, దోర్నాల గజేందర్, విగ్నేష్, మధు అర్చకులు సంతోష్ కుమార్ సేవకురాలు లక్ష్మమ్మ మాత శివ స్వాములు పాల్గొన్నారు.

నేడు హుండీ లెక్కింపు

నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్

చౌటుప్పల్ మండలం దండుమల్కాపురం గ్రామంలోని శ్రీ ఆందోల్ మైసమ్మ దేవాలయం మంగళవారం ఉదయం 10:00 గంటలకు దేవాలయం ఆవరణలో హుండీ లెక్కింపు ఉంటుందని ఆలయ ఎగ్జిక్యూటివ్ అధికారి ఎస్.మోహన్ బాబు సోమవారం తెలిపారు. హుండీలు విప్పి లెక్కింపు కార్యక్రమానికి మండలంలోని వివిధ కార్యాలయాలకు పర్యవేక్షణ అధికారులకు సమాచారం పంపించడం జరిగిందని, సకాలంలో పర్యవేక్షణ అధికారులు హాజరు కాగలరని ఈవో ఎస్.మోహన్ బాబు తెలిపారు.

వాల్టా చట్టం అతిక్రమణపై ఆర్డీవోకు వినతి

నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్

వాల్టా చట్టాన్ని అతిక్రమించిన యజమానిపై మరియు ఫిర్యాదు చేసినా పట్టించుకోని తహసిల్దార్‌పై చర్యలు తీసుకోవాలని సోమవారం చౌటుప్పల్ ఆర్డీవో కే.ఎంవి జగన్నాథ రావుకు వినతి పత్రం ఇచ్చారు. చౌటుప్పల్ మండలం పెద్ద కొండూరు గ్రామంలోని గూడూరు కృష్ణారెడ్డి శివారెడ్డి వారసత్వ భూమిలో సర్వేనెంబర్ 218, 1994 సంవత్సంలో బోర్ వేసి వ్యవసాయం చేసుకుంటున్నాను. అదే గ్రామానికి చెందిన వాకిటి రాజశేఖర్ రెడ్డి లక్ష్మారెడ్డి అనే రైతు తన బోరుబావి పక్కనే 23 మీటర్ల దూరంలో బోరు వేశారు. వ్యవసాయ క్షేత్రంలో బోరు వేయాలంటే వాల్టా చట్టం ప్రకారం బోరుకు బోరు మధ్యలో 250 మీటర్ల దూరంలో బోరువేయాలని నిబంధన ఉన్నది. చట్టాన్ని అతిక్రమించి బోరు వేశారని యజమానిపై ఫిర్యాదు చేసినా పట్టించుకోని తాహాసిల్దార్ పై చర్యలు తీసుకోవాలని ఆర్డీవోకి వినతి ఇచ్చినట్టు తెలలిపారు.



మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

నవతెలంగాణ-ఆలేరుటౌను

మండల పరిధిలోని మంతపురి గ్రామంలోని కాంగ్రెస్ కార్యకర్త గ్యరశంకర్ మరణించిన సందర్భంగా వారి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ సభ్యులు ఆర్థిక సాయంగా రూ.11వేలు, 50కిలోల బియ్యం, 15కిలోల నూనె అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షుడు నోముల చందు,పేరపు స్వామి, దంతూరి స్వామి, పేరపు సిద్దులు, కోరుటూరిచందు,రాములు,పసుల సంతోష్ రెడ్డి,పల్లె ప్రవీణ్, శ్రీదర్, అయిలి సంతోష్,మరగని మధు,దసి స్వమి, కోరుటూరి కరుణాకర్, సతీష్,పల్లె మధు, ఎలురి ప్రవీణ్, శేఖర్,చరణ్,విశాల్, తదితరులు పాల్గొన్నారు.



యూత్ కాంగ్రెస్ కార్యదర్శిగా మధుసూదన్ రెడ్డి

నవతెలంగాణ-బొమ్మలరామరం

ఆలేరు నియోజకవర్గ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య సోమవారం బొమ్మలరామారం మండలం యూత్ కాంగ్రెస్ కార్యదర్శిగా బొగురంపేట మధుసూదన్ రెడ్డిని నియమించారు అనంతరం నియామక పత్రం అందజేశారు.ఈ సందర్భంగా యూత్ కాంగ్రెస్ కార్యదర్శి మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ దేశంలో అధికారం వచ్చి వరకు కాంగ్రెస్ కృషి చేస్తుందన్నారు.తనకు సహకరించిన నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బొబ్బిలి నర్సిరెడ్డి, దేశెట్టి చంద్రశేఖర్,మండల యూత్ అధ్యక్షులు రామిడి శ్రవణ్ ప్రసాద్ రెడ్డి,నేలుట్ల వెంకటేశ్, కస్తుల నాగరాజు, మాడుగుల కుమార్, మహేష్, వెంకన్న తదితరు నాయకులు పాల్గొన్నారు.

ప్రజావాణి దరఖాస్తులను సత్వరం పరిష్కరించాలి

జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ప్రజల నుండి స్వీకరించిన ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి అధికారులను ఆదేశించారు.సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమం లో జిల్లా కలెక్టర్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ తో కలిసి ఫిర్యాదులు స్వీకరించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ తో పాటు అదనపు కలెక్టర్ కు అర్జీలు సమర్పించారు. కాగా, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

విద్యార్థినుల ఆత్మహత్యలపై విచారణ చేపట్టాలి

నవతెలంగాణ-ఆలేరుటౌన్

జిల్లాలోని భువనగిరి ఎస్సీ హాస్టల్లో కోడి భవ్య, వైష్ణవి అనే పదవ తరగతి చదువుకుంటున్న ఇద్దరు విద్యార్థునుల ఆత్మహత్యలపై వెంటనే విచారణ చేపట్టాలని తెలంగాణ రైతు-కూలీ సంఘం భువనగిరి జిల్లా కార్యదర్శి సిద్దిరాజు, పివైఎల్ రాష్ట్ర నాయకులు యాదగిరి ఆలేరు పట్టణంలో సోమవారం డిమాండ్ చేశారు. తక్షణమే హాస్టల్ వార్డెన్ శైలజారెడ్డితో పాటు ఉన్న ఇతర సిబ్బంది మొత్తాన్ని సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. భవిష్యత్తులో ఇలాంటి అఘాయిత్యాలకు గురికాకుండ వారికి తగిన ఆత్మస్థైర్యాన్ని కల్పించడానికి నిపుణులు, మేదావుల సలహాలను అమలుచేయాలని ఈసందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ముందు తమ ప్రతిపాదనను ఉంచారు. భలవంతపు చావులకు గురైన కోడి భవ్య, వైష్ణవి ఇద్దరు విద్యార్థునుల కుటుంబాలకు తగిన ఎక్స్ గ్రేషియా ప్రకటించి, ప్రభుత్వం చేపట్టే సంక్షేమ పథకాలు అందేలా ప్రభుత్వం అన్నివిధాలా ఆదుకోవాలని నేడు పంపిన సంయుక్త ప్రకటనలో వెల్లడించారు.

విద్యార్థుల హాస్టల్ సందర్శించిన జెడ్పీచైర్మెన్

నవతెలంగాణ-భువనగిరి

భువనగిరి పట్టణంలోని ఎస్సీ హాస్టల్లో జడ్పీ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి సోమవారం సందర్శించారు. మృతి చెందిన విద్యార్థుల యొక్క వివరాలు కారణాలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు మనోధైర్యంతో ఉండాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా వారు మీడియాతో మాట్లాడుతూ ఉరి వేసుకున్న గదిలో పలు అనుమానాలు తాగిస్తుందన్నారు జ్యుడీషియల్ ఎంక్వయిరీ చేయాలన్నారు పోస్టుమార్టం క్షుణ్ణంగా పరిశీలించి విచారణ జరపాలన్నారు బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు ఎస్సీ కార్పొరేషన్ వారు కూడా వెంటనే వార్డెన్ సస్పెండ్ చేయాలన్నారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కంచర్ల రామకృష్ణారెడ్డి , మున్సిపల్ మాజీ చైర్మన్ ఏనబోయిన ఆంజనేయులు, భువనగిరి బీఆర్ఎస్ పార్టీ అధ్యక్ష కార్యదర్శులు ఏపీ కిరణ్ కుమార్ రచ్చ శ్రీనివాస్ కౌన్సిలర్లు పాల్గొన్నారు.

'సెయింట్ ఎలిజిబెత్ 'విద్యార్థుల ప్రతిభ

నవతెలంగాణ-భువనగిరి

జిల్లా అథ్లెటిక్ సబ్ జూనియర్ సెలక్షన్లలో సెయింట్ ఎలిజిబెత్ విద్యార్థులు ప్రతిభను చాటారు. 400, 300, 100, 50 మీటర్ల రన్నింగ్, లాంగ్ జంప్, షార్ట్పుట్ లాంటి వివిధ విభాగాల్లో పాల్గొన్న విద్యార్థులు ఎం కైలాష్, పి మాన్విక, వి కృతిక, పి మని చరణ్, బి అలీషా గ్రేస్, ఏ అనిరుద్, హర్షిత్ లు పాల్గొని జిల్లా స్థాయిలో గెలుపొందారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ లాల, వైస్ ప్రిన్సిపాల్ పవిత్రా రాణి మాట్లాడుతూ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ప్రశంసించారు. వ్యాయామ ఉపాధ్యాయులు యాదగిరిని అభినందించారు

పీఆర్టీయూ మండల కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-చిట్యాలటౌన్

మండల కేంద్రంలో సోమవారం నిర్వహించిన పీఆర్టీయూ సమావేశంలో మండల నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల శాఖ అధ్యక్షులుగా రాపోలు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా షేక్ లతీఫ్, జిల్లా అసోసియేట్ అధ్యక్షులుగా ఎండి ఇమామ్ కరీం లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో పిఆర్టియు జిల్లా గౌరవాధ్యక్షులు కందిమల్ల కృష్ణారెడ్డి, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు గుంటి మల్లికార్జున్, బండ మధుసూదన్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు చిలుముల బాల్ రెడ్డి , ప్రధాన కార్యదర్శి కోడదల శంకర్, జిల్లా అసోసియేట్ అధ్యక్షులు ఆది మల్ల మని రాజు, సిహెచ్ కళింగాచారి తదితరులు పాల్గొన్నారు.

సీఐను సన్మానించిన వికలాంగుల సంఘం నాయకులు

నవతెలంగాణ-చింతపల్లి



నూతన సీఐగా పదవి బాధ్యతలు స్వీకరించిన సీఐ ధనంజయ్య గౌడ్‌ను వికలాంగుల సంఘం నియోజకవర్గ నాయకులు సోమవారం ఘనంగా సన్మానించారు. సన్మానించిన వారిలో వికలాంగుల హక్కుల పోరాట సమితి అధికార ప్రతినిధి గుద్దేటి సైదులు, రాష్ట్ర నాయకులు శ్రీరామదాసు వెంకటాచారి, వికలాంగుల జిల్లా అధ్యక్షులు జెల్లా నరసింహ గౌడ్, కల్లుగీత సమన్వయ సంఘం సంఘం జిల్లా నాయకులు గౌని శ్రీరాములు గౌడ్ ,తదితరులు ఉన్నారు.

10,11తేదీల్లో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర గర్ల్స్ కన్వెన్షన్‌ను జయప్రదం చేయండి

నవతెలంగాణ-దేవరకొండ



ఫిబ్రవరి 11వ తేదీన నల్గొండ జిల్లాలో జరిగే ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర గర్ల్స్ కన్వెన్షన్ తరగతులను జయప్రదం చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యురాలు నేనావత్ ఉమా పిలుపునిచ్చారు. ఎస్ఎఫ్ఐ దేవరకొండ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం పట్టణంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ లో తెలంగాణ రాష్ట్ర గర్ల్స్ కన్వేక్షన్ శిక్షణ తరగతుల కరపత్రాలు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో తెలంగాణ రాష్ట్రం లో విద్యార్థీనీలపై జరిగే దాడులను అరికట్టేందుకు అన్ని రంగాల్లోనూ విద్యార్థులు మహిళలు ఎంతో కష్టపడుతున్న మహిళలకు రక్షణ లేకుండా పోయిందన్నారు .ఎన్ని నిర్భయ చట్టాలు వచ్చిన అధికార పార్టీలకు చుట్టాలుగా మారుతున్నాయి తప్ప విద్యార్థులు మహిళలకు రక్షణ కల్పించలేకపోతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ దేవరకొండ డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు రామావత్ లక్ష్మణ్, బుడిగవెంకటేష్, గర్ల్స్ నాయకురాలు సరస్వతి, అనిత, అఖిల, దివ్య, మంజుల, సుప్రియ, శ్రావణి, అనూష, నందిని, హసీనా, శారదా సానియా, అనుష, నిర్మల, రాజేశ్వరి నికిత, ప్రవళిక, అశ్విని తదితరులు పాల్గొన్నారు.

కల్లుగీత వృత్తిలో ప్రమాద నివారణకు చర్యలు



నవతెలంగాణ-యాదగిరిగుట్ట

కల్లు గీత వృత్తిలో ప్రమాద నివారణకు రాష్ట ప్రభుత్వం చర్యలు ప్రారంభించింది. అందులో భాగంగా సోమవారం బీసీ సంక్షేమ శాఖ మాత్యులు పొన్నం ప్రభాకర్, బీసీ సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ, టాడి కార్పొరేషన్ చైర్మన్ శ్రీ.బుర్రా వెంకటేశం ఆదేశానుసారం యాదగిరిగుట్టలో సేఫ్టీ రోప్ ప్రాక్టికల్ చేయించారు. 2022 అక్టోబర్ 21వ తేదీన కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర మహాసభల సందర్భంగా యాదగిరిగుట్టలో సేఫ్టీ మోకు డెమో ఇప్పించారు. పలు సూచనలతో కొత్తగా రూపుదిద్దుకొని దానితోపాటు మరో నాలుగు ఏజెన్సీలు తయారు చేసిన సేఫ్టీ రోప్‌లతో గీత కార్మికులు చెట్లను ఎక్కి చూశారు. కార్పొరేషన్ ఎండి ఉదయ ప్రకాష్ ,ఎక్సైజ్ అసిస్టెంట్ కమిషనర్ చంద్రయ్యల సమక్షంలో చేపట్టిన కార్యక్రమంలో స్కీం సెక్షన్ ఆఫీసర్ పాముకుంట్ల రవీందర్ గౌడ్, కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లు మరియు పలుసార్లు స్వయంగా ఉండి డెమో ఇప్పించిన కెజికెఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బొలగాని జయరాములు ,సోషల్ మీడియా కన్వీనర్ సురుగు రాజేష్, రాష్ట్ర కమిటీ సభ్యులు నేమిలే మహేందర్ గౌడ్,అధ్యక్షులు లక్ష్మణ్,కార్యదర్శి సత్యనారాయణ, ఉపాధ్యక్షులు గోపాల్, గుండ్లపల్లి కల్లు గీత సొసైటీ అధ్యక్షుడు గందమల్ల ఉపేందర్ గౌడ్, హరిబాబు, కృష్ణ, మైసయ్య, రమేష్, రాము, రమేష్, మచ్చ నర్సింహా, సీసా కృష్ణ, తీగల నర్సింహా, సత్యనారాయణ, వెంకటయ్య, మహేశ్వరి, సురేష్, కృష్ణ పాల్గొన్నారు.

సర్పంచ్ దండ మనోహర్ రెడ్డికి ఆత్మీయ సన్మాన సభ

నవతెలంగాణ-పెద్దవూర



ఐదేళ్లుగా గ్రామస్థాయిలో ప్రజలకు సేవలు అందించిన పర్వేదుల సర్పంచ్ దండ మనోహర్ రెడ్డి ని, ఉపసర్పంచ్ రమావత్ బుజ్జిబాబు, వార్డు సభ్యులను సోమవారం మాజీ ఎంఎంపీపీ శంకర్ నాయక్, జిల్లా కాంగ్రెస్ నాయకులు ఇంద్రగంటి వెంకటయ్య, కో -ఆప్షన్ సభ్యులు ఎస్ కే బషీర్, షాలువకప్పి పూల బుకేలు అందించి ఘన సన్మానం చేశారు.ఈసందర్భంగావారు మాట్లాడుతూ సర్పంచ్ ఐదు సంవత్సరాలుగా ప్రజల సహకారంతో, అన్ని వర్గాల సమన్వయంతోకలుపుకొని గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేశారన్నారు. అనంతరం కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. పంచాయతీ కార్యదర్శి సాధిక్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయబడిన ఆత్మీయ సన్మాన సభలో ఆర్ఐ దండ శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు జూల కంటి రంగారెడ్డి,యూత్ కాంగ్రెస్ నాయకులు మునిలాల్, పిఏసి ఎస్ డైరెక్టర్ పాల్తీ శ్రీను,పాల్తీ శంకర్, పాఠశాల ఉపాధ్యాయులు సురేష్ రెడ్డి,నాగయ్య, గ్రామస్తులు పాల్గొన్నారు.

డీఐఈఓను సస్పెండ్ చేయాలి

నవతెలంగాణ-కొండమల్లేపల్లి



నిబంధనలకు విరుద్ధంగా విద్యా వ్యవస్థను పట్టించుకోనటువంటి జిల్లా డీఐఈఓ సస్పెండ్ చేసి చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు రమావత్ లక్ష్మణ్ నాయక్ అన్నారు. సోమవారం ఎస్ఎఫ్ఐ మండల కమిటీ సమావేశంలో వారన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలో ఉన్నటువంటి ప్రభుత్వ ఇంటర్ కళాశాలను పట్టించుకోవడంలేదని అవి మూతపడే విధంగా ప్రైవేట్ కళాశాలతో కుమ్మక్కై కళాశాలలో సైన్స్ పరికరాలు ల్యాబ్లు లేకున్నా ముడుపులు తీసుకుని ప్రాక్టికల్స్ కు పర్మిషన్స్ ఇస్తున్నారని అన్నారు. ఎలాంటి సౌకర్యాలు లేకున్నా అద్దె ఇంటి భవనాలలో నిబంధనలకు విరుద్ధంగా కళాశాలలకు అనుమతులు ఇస్తున్నారని ప్రైవేట్ కళాశాల యజమాన్యం ఒక్కో విద్యార్థి నుంచి ప్రాక్టికల్ పేరుతో 1500 నుంచి 2000 రూపాయలను వసూలు చేస్తున్నారని ఇదంతా తెలిసినా కూడా ఏమీ తెలియనట్లు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారన్నారు వెంటనే ఉన్నత అధికారులు జిల్లా డిఐ ఈ ఓ ను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పద్మావతి, బేబీ, అనూష ,రోజా, అభిరామ్, ఆంజనేయులు, గణేష్, రాము, నాయకులు పాల్గొన్నారు.

ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఎస్సైకి సన్మానం

నవతెలంగాణ-మర్రిగూడ



ఉత్తమ ఎస్ఐ గా అవార్డు అందుకున్న మర్రిగూడ ఎస్సై కే రంగారెడ్డిని సోమవారం ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో శాలువాతో ఘనంగా సన్మానించి, శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు తిరుమలేష్ మాదిగ,గ్యార శ్రీనివాస్ మాదిగ మాట్లాడుతూ ఎస్సై రంగారెడ్డి మరిన్ని ఉన్నత పదవులు చేపట్టి ప్రజలకు సేవ చేయాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు ముదిగొండ రమేష్,నడిమింటి జంగయ్య, దామెర సాయికుమార్ జిల్లా నగేష్,జిల్లా సురేష్,మహేష్ తదితరులు,పాల్గొన్నారు.